ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 147 పేజీలు : 10+4 వెల : 6.50


తెలంగాణలో కింగ్ మేకర్ అవుతాం: అసదుద్దీన్ 2లో

భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్ర చేరుకున్న సిఎం కెసిఆర్ 3లో

# కాంగ్రెస్‌లోకి 'ఘర్‌వాపసీ'

## పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించిన పొంగులేటి, జూపల్లి



సోమవారం న్యూఢిల్లీలో ఖర్గే, రాహుల్‌తో భేటీ అయిన పిసిసి చీఫ్ రేవంత్, పొంగులేటి

**35 మంది నేతలతో కలిసి ఢిల్లీలో రాహుల్, ఖర్గేలతో భేటీ**

**జూలై 2న ఖమ్మంలో పొంగులేటి సభకు రాహుల్ హాజరు**

**మహబూబ్‌నగర్‌లో జూపల్లి బహిరంగ సభకు ప్రియాంక**

**ఖర్గే, రాహుల్‌తో భేటీ అయిన రేవంత్, జానారెడ్డి, మరికొందరు అగ్రనేతలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్,జూన్26:** బిఆర్ఎస్ నుంచి బయటికొచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైన తరుణంలో... ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలకుచెందిన దాదాపు 35 మంది నేతలు.. ఆపార్టీ అధిష్ఠానంతో భేటీ అయ్యారు. ఢిల్లీలో సోమవారంనాడు ఎఐసిసి కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,అగ్రనేత రాహుల్‌గాంధీతో... పార్టీ సీనియర్ నేత కేసి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జానారెడ్డి,ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటి వెంకట్‌రెడ్డి, ఇతర నేతలతో కలిసి భేటీ అయ్యారు. గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలు... తిరిగి సొంత గూటికిచేరుతుండటంఆనందంగా ఉందని రాహుల్ చెప్పారని కాంగ్రెస్ నాయకులు ≫2



సోమవారం మంత్రి కెటిఆర్ సమక్షంలో లులు సంస్థ ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

# రూ. 3,500 కోట్ల 'లులూ' పెట్టుబడి

## హైదరాబాద్‌లో త్వరలోనే ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం

## మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** తెలంగాణలో రూ.3,500 కోట్ల పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్, ఎక్స్‌పోర్ట్ అండ్ రిటైల్ రంగంలో తమ కార్యాకలాపాలను ప్రారంభించేందుకు అంతర్జాతీయ సంస్థ లులూ ముందుకు వచ్చింది. మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దావోస్ పర్యటనలో భాగంగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈమేరకు సోమవారం ఐటిసి కాకతీయ హోటల్‌లో ≫2

## తెలంగాణకు కేంద్రం నుంచి

# రూ. 2102 కోట్ల సాయం

## 16 రాష్ట్రాలకు ఆర్థిక శాఖ కేటాయింపులు

**న్యూఢిల్లీ,జూన్ 26:** దేశంలోనిపదహారు రాష్ట్రాలకు కేంద్రం మూలదన పెట్టుబడులకింద 56,415 కోట్లరూపాయలనిధుల విడుదలచేసున్నది. కేంద్ర ఆర్థిక శాఖ ఇందుకు ఆమోదం తెలిపింది. బడ్జెట్‌లోప్రతిపాదించిన ప్రత్యేక సాయం పథకం కింద ఈనిధులను కేటాయించింది. వీటిలోభాగంగా తెలంగాణకు 2102కోట్లరూపాయలు కేటాయించగా మరో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఈ జాబితాలో చోటు లభించలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మూలధనపెట్టుబడులకింద రాష్ట్రాలకు ప్రత్యేకసాయం పథకం కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రతిపాదించి అమలుచేస్తోంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు 1.3 లక్షల కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే యాభై ఏళ్లకు గాను వడ్డీలేని రుణంగా ఈమొత్తం రాష్ట్రాలకు అందుతుంది. ఇందులో ≫2

## ఉన్నత విద్యామండలి

# చైర్మన్‌గా లింబాద్రి

## వైస్ చైర్మన్‌గా మహమూద్

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ఉస్మానియా యూనివర్సిటికి చెందిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి నియమితు లయ్యారు. ≫2



ప్రొ. లింబాద్రి



# నడ్డా! ఇది కెసిఆర్ అడ్డా

## బిజెపి అధ్యక్షుడిపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్26:** తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ బిజెపి నేతలు ఇక్కడి అభివృద్ధిపై విషం చిమ్మే మాటలే చెబుతున్నారని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. పదే పదే అవే పచ్చి అబద్దాలు వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. గుజరాత్ గులాంలైన ఇక్కడి నేతలు రాసిచ్చిన పాత స్క్రిప్టునే ఎన్నిసార్లు చదువుతారని ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా చేసిన వ్యాఖ్యలపై ప్రశాంత్‌రెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు.

'నడ్డా....ఇది సిఎం కేసిఆర్ అడ్డా. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు' అని తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రం ఇచ్చిన గణాంకాలు నయా పైసాతో సహా వివరించినప్పటికీ కుక్కతోక వంకర అన్నట్లు పదేపదే అవే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందనడానికి సిగ్గుండాలన్నారు. రెండు పడకగదుల ఇళ్లకోసం మేం రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. వీటికి కేంద్రం ≫2







సోమవారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో ఖర్గే, రాహుల్‌తో భేటీ అయిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

# నడ్డా! ఇది కెసిఆర్ అడ్డా

≫ కొసిరి కొసిరి ఇచ్చింది కేవలం రూ.1200 కోట్లే నని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పట్టణ ప్రాంతాలలో నిర్మిస్తున్న 1,59,372 ఇండ్లకు,ఒక్కో ఇంటికి రూ. 1.5 లక్షల చొప్పున రూ. 2,390 కోట్లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పినప్పటికీ... 1,201 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. అంటే ఇండ్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన డబ్బులో ఇది కేవలం 10శాతం మాత్రమేనని తేల్చి చెప్పారు. హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్క ఇంటిని రూ.8,65,000 వ్యయంతో నిర్మిస్తుండగా పిఎంఎవై ద్వారా రూ.1.50లక్షల ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు సగం నిధులు మాత్రమే విడుదల చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తెలంగాణ డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకాన్ని ప్రశంసిస్తూ... ప్రధానమంత్రి అవార్డు,హాడ్కో ఎక్సలెన్స్ 2018,హాడ్కో ఎక్స్ లెన్స్ 2019,నిర్మాణంలో నూతన టెక్నాలజీ ఉపయోగించినందుకు ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణకు 2020 సంవత్సరానికిగాను కేంద్ర గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ ఎక్సలెన్స్ అవార్డు... ఇలా పలు అవార్డులు,పురస్కారాలు అందజేశారని గుర్తు చేశారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం మోడీ ప్రభుత్వం కాగితాల మీద రూ.1.21 లక్షల కోట్లు మంజూరుచేసి తొమ్మిదేండ్లలో ఖర్చు చేసింది మాత్రం రూ.19 వేల కోట్లేనని విమర్శించారు.అవి కూడా రాష్ట్ర ప్రజల నుంచి టోల్‌టాక్స్,సెస్‌ల ద్వారా ముక్కుపిండి వసూలు చేసిన పైసలేనని స్పష్టం చేశారు. కాగితాల మీద మంజూరి లెక్కలు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి నేతలు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.'కెసిఆర్ ప్రభుత్వంచేపడుతున్న పథకాలకు, అభివృద్ధి పనులకు కేంద్రంలోని బిజెపి సర్కార్ పైసలిచ్చుకున్నా.... అవార్డులు ఇస్తుంది తెలుసా? కెసిఆర్ రైతుబంధును కాపీకొట్టిపెట్టిన కేంద్ర కిసాన్ సమ్మాన్‌నిధిలో రైతులకు షరతులు విధిం చడం సిగ్గు చేటు' అని వ్యాఖ్యానించారు. ధరణిని రద్దు చేసి మళ్లీ వీఆర్వో వ్యవస్థ తెచ్చి రైతులను గోస పెడదామనే ఆలోచన బిజెపిది అని పేర్కొన్నారు.

# చైర్మన్‌గా లింబాద్రి

≫ ఆయన ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగుతారని పేర్కొంటూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి 2018లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్-1గా నియమితులయ్యారు. మూడు సంవత్సరాల పదవికాలం ముగిసిన తరువాత అంటిల్ ఫర్‌దర్ ఆర్డర్స్‌లో వైస్‌చైర్మన్‌గా కొనసాగుతున్నారు. అయితే రెండేళ్ల క్రితం చైర్మన్‌గా వ్యవహారించిన ప్రొఫెసర్ టి పాపిరెడ్డిని తొలగించి ఇన్‌ఛార్జ్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని 2021 జులై 27న నియమించారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా మూడేళ్లపాటుకొనసాగుతారని పేర్కొంటూ జీవో ఎంఎస్ నంబర్ 42ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పదవీ విరమణ పొందిన బోటనీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్‌కె మహమూద్‌ను నియమిస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీవో ఎంఎస్ నంబర్ 43ను జారీ చేశారు.

# కాంగ్రెస్‌లోకి 'ఘర్‌వాపసీ'

≫ తెలిపారు. 'ఘర్ వాపసీ' కార్యక్రమం జరుగుతోందని వ్యాఖ్యానించిన రాహుల్... రానున్న ఎన్నికల్లో తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇందుకు పార్టీ నేతలంతా సమిష్టిగా పోరాడాలని రాహుల్ దిశానిర్దేశం చేసినట్లు నేతలు పేర్కొన్నారు. పార్టీలో చేరిక సందర్భంగా నిర్వహించే సభకు రావాలని ఈ సందర్భంగా రాహుల్, ఖర్గేను ఇద్దరు నాయకులు తెలిపారు. 'ఘర్ వాపసీ' కార్యక్రమం జరుగుతోందని వ్యాఖ్యానించిన రాహుల్... రానున్న ఎన్నికల్లో తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇందుకు పార్టీ నేతలంతా సమిష్టిగా పోరాడాలని రాహుల్ దిశానిర్దేశం చేసినట్లు నేతలు పేర్కొన్నారు. పార్టీలో చేరిక సందర్భంగా నిర్వహించే సభకు రావాలని ఈ సందర్భంగా రాహుల్, ఖర్గేను ఇద్దరు నేతలు ఆహ్వానించారు. పదవులు,వ్యాపారం కంటే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలే ముఖ్యమని భావించి... అధికారంలో లేకున్నా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర,కర్ణాటకలో విజయంతో... తెలంగాణలో హస్తం పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగిందని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపి పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్న పరిణామాలను బేరీజు వేసుకున్నట్లు వివరించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని ప్రజలు కెసిఆర్‌ను గెలిపించినా... ప్రజల ఆకాంక్షలను ఆయన నెరవేర్చలేదని విమర్శించారు. జూలై 2న ఖమ్మం వేదికగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు కనివినీ ఎరుగని రీతిలో ఈ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నేతలకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఏపీలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చారని, మాయమాటలు చెప్పి ఉంటే 2014లోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదని, మాయమాటలతో కెసిఆర్ రెండోసారి కూడా అధికారంలోకి వచ్చారన్నారు. ఆరు నెలల విశ్లేషణ తర్వాత కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈసారి కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వకపోతే దేవుడు కూడా క్షమించడని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. ఆంధ్రలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా... ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ వెంట నడవాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వందల మంది ప్రాణత్యాగం చేశారని, నాడు పదవులు వదిలి ఉద్యమంలో పాల్గొన్నామని తెలిపారు. తెలంగాణ వచ్చాక మా అంచనాలన్నీ తప్పాయని, కెసిఆర్ పాలనంతా బోగస్ మాటలు అని, పథకాలతో సాగుతోందన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పథకాలతో జిమ్మిక్కులు చేస్తున్నారని, ప్రశ్నించే గొంతుకే ఉండొద్దని కెసిఆర్ భావిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ తీరు అంబేడ్కర్‌ను అవమా నించేలా ఉందని, దేశంలో ఎన్నడూ లేనంతగా ప్రచారానికి డబ్బు ఖర్చు పెడుతున్నారని, కెసిఆర్ నియం తృత్వ ధోరణి పరాకాష్టకు చేరిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి మూడోసారి పరిపాలించే నైతిక హక్కు కోల్పోయిందని దుయ్యబట్టారు. సోనియా రుణం తీర్చుకునేందుకు తెలంగాణ ప్రజలకు అవకాశం వచ్చిందని, ఇది అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. మహబూబ్‌నగర్‌లో బహిరంగసభ ఏర్పాటు చేసి కాంగ్రెస్‌లో చేరుతానని ఆయన వెల్లడించారు. వచ్చే నెల 14 లేదా 16 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే సభలో కాంగ్రెస్‌లో చేరబోతున్నానని, పార్టీ అధినాయకుల వీలు ప్రకారం తేదీలు ఖరారు చేయనున్నట్లు జూపల్లి తెలిపారు.

## మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు వచ్చినా
# రాజకీయాల నుంచి తప్పుకుంటా
### కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే సవాల్ విసిరారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని, ఒక్క సీటు వచ్చినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఛాలెంజ్ చేశారు. మహారాష్ట్రలో కెసిఆర్ టూర్‌తో ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సోమవారం ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండు ప్రత్యేక బస్సులు, 600 కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు కెసిఆర్ బయల్దేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాణిక్‌రావు ఠాక్రే స్పందిస్తూ... బిజెపికి బిఆర్ఎస్ బి టీమ్‌గా మారిందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో దోచుకున్న సొమ్మును మహారాష్ట్రలో కెసిఆర్ ఖర్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు కెసిఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



భారీ వర్షాలకు అసోంలోని నల్బరీ ప్రాంతంలో పొంగిపొర్లుతున్న నదులు

# రూ. 3,500 కోట్ల 'లులూ' పెట్టుబడి

≫ మంత్రి కెటిఆర్ సమక్షంలో రాబోయే రోజుల్లో తాము చేపట్టనున్న కార్యకలాపాలను వెల్లడించారు. కార్యక్రమంలో లులూ చైర్మన్ యూసఫ్ అలీ పాల్గొన్నారు. భవిష్యత్తులో లులూ సంస్థ నగరంలో చేపట్టనున్న కార్యకలాపాలను ఆయన వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని త్వరలోనే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు యూసఫ్ అలీ తెలిపారు. ఇప్పటికే రూ.300 కోట్ల పెట్టుబడితో లులూ షాపింగ్ మాల్‌ను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్నామని... ఆ పనులు దాదాపు పూర్తయినట్లు వివరించారు. ఆగస్టు లేదా సెప్టెంబర్ మొదటి వారం నాటికి హైదరాబాద్ నగరంలో లులూ మాల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు... మాంసం, మత్స్య ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రపంచ స్థాయి సంస్థ లులూ హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చినందుకు ఆనందంగా ఉందని మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఈ 5 రకాల విప్లవాలతో తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానగా మారిందని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. 9 ఏళ్ల అభివృద్ధితో అగ్రపథంలో కొనసాగుతున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థల పెట్టుబడులతో తెలంగాణ పర్యాటకంగా వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని మంత్రి స్పష్టం చేశారు.

# పార్టీకి అనుకూలంగా పనిచేసే వలంటీర్లు ఎన్నికల ప్రక్రియలోనా? జయప్రకాశ్ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్26:** ఓ పార్టీకి అనుకూలంగా పనిచేసే వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకోవడం సరికాదని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. ఓటు ప్రాముఖ్యత తెలియజెప్పడం,దొంగ ఓట్లను అడ్డుకోవడంలో భాగంగా 'ఓట్ ఇండియా-సేవ్ డెమోక్రసీ' పేరుతో లోక్‌సత్తా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతోందని ఆయన తెలిపారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకోవడం సరికాదని, తక్కువ జీతాలతో ఒక పార్టీ తాత్కాలికంగా నియమించి,వాళ్లను ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించుకుంటే పక్షపాతాలకు దారి తీస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. కానీ, ప్రభుత్వ యంత్రాంగంగా కాదన్న భయం, సందేహం కలుగుతాయి. వీటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

మన దేశంలో సంప్రదాయం ఏంటంటే... ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల ప్రక్రియలో వాడుకుంటున్నామని, అంతే తప్ప మిగతా యంత్రాంగాన్ని ఉపయోగించడం లేదని, ఆ సంప్రదాయానికే కట్టుబడి, ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటే, ఈ అపోహలకు ఆస్కారం తగ్గుతుందని ఆయన వివరించారు.

# జూలై 4న రాష్ట్రానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** జూలై 4న రాష్ట్రానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్నారు. ఆమె పర్యటన సందర్భంగా వివిధ శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. డిజిపి అంజనీకుమార్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు హాజరైన ఈ సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జూలై 4న సాయంత్రం అల్లూరి సీతారామరాజు 125వ జన్మదిన ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు.

# 80% ప్రాంతానికి విస్తరించిన రుతుపవనాలు!

**న్యూఢిల్లీ,జూన్ 26:** నైరుతిరుతుపవనాలు దేశంలోకి రావడంతో దేశవ్యాప్తంగా ఈ ఏడాది 80శాతం ప్రాంతాలకు రుతుపవనాలు చేరాయని భారత వాతావరణశాఖ ప్రకటించింది. నైరుతిరుతుపవనాలు దేశంలోనికి శరవేగంగా వ్యాపిస్తున్నట్లు వాతావరణశాఖ శాస్త్రవేత్త డా.నరేష్‌కుమార్ తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం కూడా ఇందుకు తోడయింది. 62 ఏళ్ల తర్వాత రుతుపవనాలు అటు ఢిల్లీ, ఇటు ముంబయికి ఒకేసారి వచ్చాయి. వాస్తవానికి ముంబయికి జూన్ 11, ఢిల్లీకి జూన్ 27వ తేదీ రుతుపవనాలు వస్తాయి. ఈ ఏడాది రెండుమెట్రోనగరాలకు ఒకేసారి వచ్చాయి.

అయితే ఇదేమీ వాతావరణ మార్పులతో లింకుపెట్టలేమని,30నుంచి 40 ఏళ్లడేటా విశ్లేషిస్తే ఈఅంశాలు బయటపడ్డాయని నరేష్‌కుమార్ చెప్పారు. కొత్త విధానంలో రుతుపవనాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు చేరుకున్నాయని చెప్పారు. రుతుపవనాలు సహజంగా ముందు అల్పపీడన ప్రభావంతో మొదలవుతాయి. భారీ ఎత్తున పవనాలు రాకతో అల్పపీడన జోన్‌లో రుతుపవనాలు అంటే వర్షాలకు దారితీస్తుందని ఆయన అన్నారు.

# కెసిఆర్ హఠావో... తెలంగాణ బచావో
## రాహుల్‌గాంధీ ఆసక్తికర ఫేస్‌బుక్ పోస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు భేటీ అనంతరం ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా కేంద్రక రాజకీయాలు తెలంగాణను స్వీప్ చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఐక్యంగా ఉన్న కాంగ్రెస్‌ను ఎవరు ఆపలేరని అన్నారు. ఈమేరకు ఆయన ఫేస్‌బుక్‌లో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీలో రాహుల్ మాట్లాడుతూ నేతలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అనందంగా ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఘర్‌వాపసీ కార్యక్రమం జరుగుతోందన్నారు. కెసిఆర్ హఠావో... తెలంగాణ బచావో నినాదంతో ముందుకు సాగాలని తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ సూచించారు. తెలంగాణ నేతలతో రాహుల్ భేటీ సందర్భంగా ఫోటో సెషన్ ఏర్పాటు చేశారు. నేతలంతా గ్రూప్ ఫోటో దిగిన అనంతరం రాహుల్‌తో కలిసి పొంగులేటి మరోసారి ఏఐసిసి కార్యాలయంలోకి వెళ్లారు. వీరితో పాటు అరికెల నర్సారెడ్డి, గుర్నాథ్‌రెడ్డి తదితరలు ఉన్నారు. కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలను కలిసిన సందర్భంగా ఖమ్మం,మహబూబ్‌నగర్,నిజామాబాద్‌కు చెందిన 35 నేతల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో జూపల్లి కృష్ణారావు పేరు 1వ సంఖ్యలో ఉండగా, 15వ సంఖ్యలో పొంగులేటి పేరు ఉంది.

# తెలంగాణలో కింగ్ మేకర్ అవుతాం
## వచ్చే ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో పోటీ చేస్తాం
## ముస్లింలకు కూడా ముస్లిం బంధు ఇవ్వాలి
### నిజామాబాద్‌లో అసదుద్దీన్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్26:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం కింగ్ మేకర్ పాత్ర పోషిస్తుందని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తాము కూడా ప్రత్యామ్నాయం తామేనని చెప్పారు. నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్లిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఫిర్యాదుతో మజ్లీస్ నేతలు కొందరు అరెస్టయిన సంగతి తెలిసిందే. సోమవారంనాడు జిల్లా జైలులో వారితో అసదుద్దీన్ ములాఖత్ అయ్యారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఐఎం దేశవ్యాప్తంగా పోటీ చేస్తుందని ప్రకటించారు. 'తెలంగాణలో మా బ్యాటింగ్ మేమే చేస్తాం. మా స్కోర్ మేమే సాధిస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో పోటీ చేస్తామని పేర్కొన్నారు. ఎక్కడెక్కడ పోటీ చేస్తామనేది ఎన్నికల ముందు జాబితాను ప్రకటిస్తామన్నారు.

బోధన్‌లో పోటీ చేస్తాం, బిఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అరెస్టయిన ఎంఐఎం నేతలు ఎమ్మెల్సీ కవిత, షకీల్ గెలుపు కోసం పనిచేశారని చెప్పారు. తెలంగాణలో ముస్లింలకు కూడా ముస్లిం బంధు ఇవ్వాలని ఓవైసీ డిమాండ్ చేశారు. ముస్లింలలో పేద ప్రజలు ఎక్కువగానే ఉన్నారని, గతంలో సిఎం కెసిఆర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లామని,కానీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు.

# రూ. 2102 కోట్ల సాయం

≫ భాగంగా 56415 కోట్లరూపాయలు విడుదలచేసేందుకు ఆర్థికశాఖ సమ్మతించింది. ఈ నిధులు విద్య,వైద్యం, నీటిపాదరుల, మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్లనిర్మాణంకోసం వినియోగిస్తారు. ఈ పథకం కింద ప్రస్తుతానికి నిధులున్న రాష్ట్రాల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా ఉనానయి. ఇక నిధుల కేటాయింపు అంశంపరంగాచూస్తే బీహార్‌కు అత్యధికంగా 9640 కోట్లు కేంద్రంమంజూరుచేసింది.

## వారం - వర్జ్యం

**27-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
నవమి రా.10-22; హస్త ఉ.11-04
వర్జ్యం రా.07-29 ల 09-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న ముఖ్య విషయం తెలుస్తుంది.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారులకు బాగుంటుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఓర్పుతో వ్యవహరించండి.

**మీనం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:26/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 835326
2nd Prize Rs.7000/- 47449
3rd Prize Rs.3500/-
23047 24420 35106 43202 60384
64585 65659 66359 88448 89578
4th Prize Rs.200/-
0055 0629 2217 2404 3350 3874 4828
5514 6427 9202
5th Prize Rs.100/-
1700 3903 4608 5976 6352 6754 7697
7916 8702 9410
6th Prize Rs.50/-
0362 1364 2279 4144 5589 7360 8496
0387 1591 2284 4313 5599 7382 8564
0437 1610 2534 4478 5716 7383 8940
0781 1627 2623 4527 5783 7569 9107
0786 1632 2929 4551 5893 7596 9136
0901 1736 3147 4668 5956 7636 9200
0912 1795 3450 4669 6086 7689 9434
0938 1822 3606 4683 6164 7859 9520
1030 1889 3766 4830 6294 7893 9785
1042 1934 3864 4867 6444 7971 9788
1086 1998 3975 4868 6534 8047
1165 2115 3985 5033 6866 8180
1274 2147 4019 5251 7019 8311
1339 2169 4087 5341 7207 8420
1356 2230 4137 5358 7303 8437

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 272195
2nd Prize Rs.7000/- 94844
3rd Prize Rs.3500/-
01414 06595 07256 24119 38497
39823 43864 57646 57906 65316
4th Prize Rs.200/-
0573 2959 3763 3765 5281 7718 8435
8812 9332 9837
5th Prize Rs.100/-
1966 5744 6233 6530 7598 7615 7920
8827 9722 9838
6th Prize Rs.50/-
0064 1246 3478 5649 6466 7802 9270
0224 1316 3513 5661 6485 8023 9633
0241 1844 3659 5695 6658 8110 9652
0376 1919 3787 5722 6742 8167 9798
0457 2145 3850 5776 6756 8243 9890
0516 2298 3908 5897 6811 8279 9895
0526 2331 4454 5983 7124 8501 9911
0544 2391 4473 6073 7196 8547 9928
0675 2794 4685 6098 7565 8629 9950
0938 3072 4970 6138 7592 8694 9979
0967 3187 5308 6214 7643 8838
1009 3262 5408 6239 7684 8906
1057 3265 5412 6296 7711 9068
1078 3317 5462 6327 7759 9105
1126 3411 5473 6384 7797 9173

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:26/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 723951
2nd Prize Rs.7000/- 31038
3rd Prize Rs.3500/-
01909 10417 18349 28302 35272
59537 84284 87108 88506 90817
4th Prize Rs.200/-
0138 0323 2177 2943 3176 5344 6670
6744 9442 9534
5th Prize Rs.100/-
0343 4917 5512 6558 7507 8074 9186
9191 9774 9802
6th Prize Rs.50/-
0082 1351 3185 4345 5828 7171 9076
0083 1535 3199 4476 5835 7226 9181
0239 1611 3201 4660 5940 7231 9242
0334 1734 3299 4818 6035 7358 9392
0337 1768 3363 4909 6058 7450 9490
0646 1850 3564 5105 6211 7550 9507
0681 1867 3604 5136 6259 7647 9658
0861 1895 3729 5209 6346 7890 9684
0908 1976 3819 5238 6373 7967 9700
0961 1991 3829 5257 6398 8205 9725
1009 2112 3851 5274 6482 8225
1033 2167 3994 5324 6512 8431
1062 2393 4243 5523 6658 8562
1248 2440 4275 5626 6845 8601
1336 2624 4306 5718 6973 8714

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 382687
2nd Prize Rs.7000/- 81687
3rd Prize Rs.3500/-
09811 13085 24043 43091 46918
53294 53700 56137 56713 94039
4th Prize Rs.200/-
1169 1433 1879 2112 3523 4525 6221
6841 6913 9382
5th Prize Rs.100/-
0226 1042 1437 4629 4860 4906 5125
7651 7715 8408
6th Prize Rs.50/-
0024 1405 2806 3570 4886 6529 8683
0088 1415 2850 3596 4987 7086 8742
0209 1452 2903 3649 5089 7329 9132
0237 1681 2940 3685 5182 7428 9441
0533 1811 3084 3741 5253 7608 9656
0657 1959 3120 3785 5280 7747 9762
0683 2130 3136 3826 5853 7855 9866
0864 2346 3160 3924 5973 7898 9892
0914 2370 3169 3949 6010 8187 9913
1010 2440 3217 4036 6036 8297 9955
1013 2471 3282 4438 6037 8300
1191 2537 3329 4632 6043 8435
1247 2583 3342 4695 6345 8495
1363 2586 3404 4801 6363 8520
1395 2595 3423 4820 6397 8601

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:26/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 567403
2nd Prize Rs.7000/- 97844
3rd Prize Rs.3500/-
09126 13185 40828 49132 49792
76145 87585 89244 91049 97317
4th Prize Rs.200/-
2417 2581 3139 3358 3699 5197 6615
6734 8771 9598
5th Prize Rs.100/-
1038 4045 5555 6036 6085 6142 6657
6725 7235 8062
6th Prize Rs.50/-
0680 1631 2540 4779 5783 7675 9398
0766 1655 2580 4868 5936 7715 9420
0807 1659 2685 4914 6005 7726 9452
0850 1733 2850 4934 6070 7899 9464
0908 1962 2951 5243 6106 7931 9592
0967 1963 3067 5254 6164 8028 9617
1022 1966 3168 5315 6330 8169 9643
1143 1969 3203 5319 6447 8175 9785
1318 2082 3408 5342 6603 8393 9908
1376 2270 3478 5572 6994 8406 9971
1379 2419 3504 5612 7055 8464
1506 2426 3713 5620 7340 8579
1519 2459 3923 5636 7414 9070
1524 2481 4498 5713 7609 9340
1548 2533 4742 5745 7658 9361

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 256754
2nd Prize Rs.7000/- 02774
3rd Prize Rs.3500/-
16848 27828 48812 49964 64642
72298 72998 79022 82117 94161
4th Prize Rs.200/-
2296 2442 2460 3936 4269 4807 4908
5831 7390 8379
5th Prize Rs.100/-
0038 1745 2631 3135 3273 6634 7968
8268 8391 8723
6th Prize Rs.50/-
0021 1490 2991 4489 6777 7755 9386
0025 1631 2993 4796 6978 7869 9417
0190 1637 3213 4888 7017 8360 9458
0322 1687 3240 5029 7025 8502 9482
0365 1840 3327 5185 7070 8503 9504
0396 1865 3438 5241 7082 8635 9576
0504 1872 3485 5311 7101 8688 9650
0637 1947 3511 5356 7168 8714 9700
0728 2402 3670 5386 7264 8741 9708
0788 2411 3844 5770 7369 8820 9861
1093 2430 3907 6076 7403 8843
1196 2466 3968 6285 7436 9006
1232 2753 4212 6546 7620 9285
1243 2841 4279 6563 7639 9325
1245 2862 4450 6723 7754 9329

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:26/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 372950
2nd Prize Rs.7000/- 94481
3rd Prize Rs.3500/-
03868 07042 31338 31983 56622
59502 71066 77643 87792 98257
4th Prize Rs.200/-
0813 2034 2284 2576 3331 5103 5681
6971 7069 8374
5th Prize Rs.100/-
1516 1620 1771 2216 2828 3757 5211
7260 7708 7851
6th Prize Rs.50/-
0022 1511 3067 5017 6652 7859 9390
0080 1712 3080 5168 6910 7877 9401
0168 1843 3277 5373 7114 7937 9421
0360 1971 3376 5432 7115 8079 9509
0367 1999 3457 5509 7212 8101 9652
0595 2107 3740 5813 7226 8329 9679
0601 2114 3790 6130 7301 8518 9730
0673 2406 3848 6170 7378 8558 9744
0925 2528 4226 6278 7472 8582 9904
0952 2584 4267 6291 7523 8662 9989
1172 2732 4288 6305 7557 9058
1185 2911 4351 6394 7578 9101
1231 2966 4418 6497 7595 9193
1253 2980 4671 6498 7645 9224
1301 3022 4929 6616 7734 9287

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 198457
2nd Prize Rs.7000/- 69295
3rd Prize Rs.3500/-
09865 26937 42594 66647 72593
76196 76924 81486 88896 94336
4th Prize Rs.200/-
0900 0987 1021 2250 3978 6591 8164
8953 9536 9807
5th Prize Rs.100/-
0552 0917 3109 3471 3668 6396 7585
7846 7885 9767
6th Prize Rs.50/-
0295 1823 2744 4850 6059 7332 8920
0441 1883 2798 4946 6070 7351 8964
0546 1914 2840 5076 6112 7413 9045
0699 1940 2937 5321 6134 7527 9293
0863 1943 2999 5327 6263 7639 9663
0893 1991 3103 5497 6273 7744 9835
1121 2049 3464 5784 6277 7754 9929
1122 2106 3504 5797 6312 7796 9940
1161 2110 3548 5826 6405 7811 9989
1310 2153 3618 5847 6503 7853 9999
1394 2290 4161 5891 6557 8030
1473 2476 4227 5900 6565 8568
1483 2548 4290 5952 6595 8589
1545 2599 4291 5958 6697 8768
1678 2738 4717 5995 7159 8822

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:26/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 445537
2nd Prize Rs.7000/- 26799
3rd Prize Rs.3500/-
06729 25187 27657 35817 53300
58545 60395 62760 85460 89226
4th Prize Rs.200/-
1252 1554 1830 2270 3187 4069 5566
6111 6580 6976
5th Prize Rs.100/-
0898 2320 2388 4263 5882 6969 7443
8072 8958 9263
6th Prize Rs.50/-
0044 1411 3124 4800 6005 8306 9371
0055 1662 3335 4834 6010 8502 9529
0097 1831 3518 4839 6143 8505 9541
0109 1877 3535 5034 6204 8685 9547
0208 1948 3737 5037 6329 8738 9595
0232 2062 3871 5040 7079 8786 9805
0447 2124 3928 5345 7112 8849 9891
0477 2153 3930 5552 7189 8984 9897
0638 2393 3998 5606 7256 8992 9954
0770 2545 4002 5683 7309 9024 9990
0860 2567 4109 5686 7587 9057
0936 2569 4426 5725 7641 9093
1114 2657 4462 5741 7667 9129
1329 2728 4750 5807 7967 9281
1341 2795 4792 5820 8079 9290

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 932686
2nd Prize Rs.7000/- 32288
3rd Prize Rs.3500/-
07303 24692 31067 40582 42258
66340 76488 87828 91757 92357
4th Prize Rs.200/-
0290 0414 2014 2029 4137 5006 5250
5326 5669 6871
5th Prize Rs.100/-
0524 0646 1614 4099 4187 5600 7139
7529 8455 9598
6th Prize Rs.50/-
0120 1428 2365 3693 5403 6825 8461
0216 1482 2450 3740 5422 6934 8821
0333 1616 2510 3798 5685 7215 8877
0502 1683 2670 3826 5745 7448 8930
0621 1687 2736 3924 5749 7584 8981
0743 1728 3113 3994 6104 7961 8993
0800 1758 3188 4076 6198 7980 9383
0807 1837 3196 4294 6311 7997 9389
0863 1930 3233 4503 6375 8012 9628
0893 2139 3323 4583 6464 8086 9976
0914 2166 3421 4686 6530 8145
1155 2230 3473 4882 6549 8194
1222 2251 3584 4960 6574 8270
1386 2332 3614 5263 6575 8312
1409 2346 3662 5321 6704 8336

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:26/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 65103
3rd Prize Rs.3500/-
19308 21425 32180 32946 43204
54559 65800 76642 87793 98907
4th Prize Rs.200/-
0804 1150 2121 2168 3773 4820 5604
7861 8373 9213
5th Prize Rs.100/-
0820 1006 1118 1317 2071 2308 5643
5857 7186 8995
6th Prize Rs.50/-
0086 1272 3475 4440 6302 7523 8758
0119 1718 3517 4476 6432 7570 8767
0178 1775 3525 4674 6476 7617 8821
0187 1827 3533 4686 6508 7622 9078
0228 1867 3538 4691 6660 7727 9243
0238 2081 3867 4873 6798 7919 9433
0396 2214 3899 4962 6895 7937 9458
0412 2513 3928 5207 6907 8043 9534
0516 2597 4036 5296 6956 8214 9813
0595 2795 4163 5740 6960 8248 9911
0796 2807 4176 5844 6983 8262
1020 3222 4295 5904 6995 8343
1036 3288 4381 6005 7025 8552
1168 3334 4382 6016 7095 8717
1172 3461 4412 6041 7335 8741

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 75424
3rd Prize Rs.3500/-
18384 18738 29845 31353 42872
53168 64328 64751 86157 97157
4th Prize Rs.200/-
1681 1811 1815 2336 2485 2677 4643
5589 8810 9542
5th Prize Rs.100/-
0726 0845 1685 2134 2959 4373 4702
6673 7616 9342
6th Prize Rs.50/-
0000 2182 3636 5043 6347 7597 8711
0091 2230 3883 5414 6383 7829 8823
0136 2538 3914 5430 6527 7851 9108
0174 2577 4117 5517 6568 7861 9551
0342 2619 4150 5549 6712 7864 9675
0408 2646 4172 5601 6830 7965 9691
0880 2756 4408 5774 6833 8188 9802
0978 2767 4412 5866 6941 8215 9842
1156 2772 4488 5961 6978 8227 9853
1201 2831 4660 5988 7045 8270 9970
1272 2944 4769 5998 7064 8274
1375 3205 4786 6031 7166 8309
1414 3417 4842 6246 7174 8516
1630 3494 4864 6247 7177 8649
1881 3525 5007 6288 7584 8684

## స్నేహితుడి గొంతుకోసి రక్తం తాగిన ఉన్మాది



**చిక్‌బళ్లాపూర్ (కర్ణాటక), జూన్ 26:** కర్ణాటకలో ఒక వ్యక్తి పట్ట పగలు నడివీధిలో తన స్నేహితుడి గొంతు కోసి రక్తం తాగాడు. చిక్క బళ్లాపూర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయ్ అనే వ్యక్తి తన భార్యపై అనుమానం పెంచు కున్నాడు. తన స్నేహితుడు మారేశ్ ఆమెతో సన్నిహితంగా ఉన్నాడని అనుమానించాడు. ఇదే విషయమై చర్చించేందుకు రావాలంటూ పిలిచాడు. ఇద్దరూ మాట్లాడుకుంటుండగా వారి వాగ్వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో కోపంతో రెచ్చిపోయిన విజయ్ పదునైన ఆయుధంతో మారేశ్ గొంతు కోసేసాడు. తర్వాత కిందపడి ఉనన మారేశ్‌ను ఏదోప్రశ్నిస్తూ ఆతడి మెడనుంచి పెల్లుబికి వస్తున్న రక్తాన్ని కిందకు వంగి తాగేప్రయత్నంచేసాడు. ఈ షాకింగ్‌దృశ్యాల్ని దారినపోయేవారు కెమేరాలో రికార్డుచేసి సోషల్‌మీడియాలోపెట్టడంతో ఈ ఉదంతం వైరల్ అయింది. తర్వాత పోలీసులు విజయ్‌ను అరెస్టుచేసి ఆతడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసారు. ప్రస్తుతంమారేశ్ స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు చేరుకున్న సిఎం కెసిఆర్

## ● ధారాశివ్, సోలాపూర్ జిల్లాల్లో అడుగడుగునా ఘనస్వాగతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** మహోజ్వల భారత్ ఆవిష్కరణే లక్ష్యంగా బిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాచరణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కెసిఆర్ మహారాష్ట్ర పర్యటనను చేపట్టారు. రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో భాగంగా సోమవారం మహారాష్ట్రలోని ధారాశివ్,సోలాపూర్ జిల్లాల్లో సిఎం పర్యటించారు. సిఎం కెసిఆర్ రోడ్డు మార్గంలో పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు హోమ్ మంత్రి మహమూద్ అలీ దట్టి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కెసిఆర్ వెంట రాష్ట్ర మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కూడిన దాదాపు 600 వాహనాల (రెండు ప్రత్యేక బస్సులు)తో కూడిన కాన్వాయ్ బయలుదేరింది. దాదాపు 6 కిలోమీటర్ల మేర సిఎం వెంట కాన్వాయ్ సాగింది. ఈ సందర్భంగా రహదారులు కొత్త శోభను సంతరించుకున్నాయి. ముంబాయి రహదారి మీదుగా ప్రయాణిస్తున్న సిఎం కాన్వాయ్ రహదారి పొడుగునా పూలు చల్లుతూ,గులాబీ కాగితాలు వెదజల్లుతూ,జై తెలంగాణ,జై కెసిఆర్, జైభారత్ నినాదాలతో టిఆర్‌ఎస్ శ్రేణులు,సిఎం కెసిఆర్ అభిమానులు ఘనస్వాగతం పలికారు. దేశ్‌కీ నేత కైసే హో... కెసిఆర్ జైసా హో' అంటూ మహారాష్ట్ర బిఆర్‌ఎస్ నాయకులు ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ధారాశివ్‌కు చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడి స్థానిక నాయకులు,మహిళలు సాంప్రదాయ రీతిలో హారతినిచ్చి,స్వాగతం పలికారు. అనంతరం సిఎం కెసిఆర్... ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత సిఎం కెసిఆర్ సోలాపూర్‌కు బయలుదేరారు. ఆ సమయంలో జోరువాన కురుస్తున్నా లెక్కచేయకుండా సిఎం కాన్వాయ్ ముందుకు సాగింది. సోలాపూర్‌కు చేరుకున్న బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు స్థానిక నాయకులు,శ్రేణులు గొప్పగా స్వాగతం పలికాయి. కెసిఆర్‌పై గులాబీ పూల వర్షం కురిపించాయి. కెసిఆర్‌ను చూసేందుకు ప్రజలు గుమిగూడారు. మొబైల్‌లతో ఫోటోలు తీసుకున్నారు. కెసిఆర్‌తో చేయి కలిపేందుకు ప్రజలు,నాయకులు దూసుకొచ్చారు. సిఎం కెసిఆర్‌ను స్వాగతిస్తూ డప్పు దరువులతో ఆ ప్రాంతమంతా మారు మోగింది. స్థానిక నేతలు భారీ గజమాలలతో కెసిఆర్‌ను సత్కరించారు. 'దేశ్ కి నేత కెసిఆర్' నినాదాలతో హోరెత్తించారు.' అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదాలు మిన్నంటాయి. సోలాపూర్ ప్రజల అపూర్వ స్వాగతం మధ్య సిఎం కెసిఆర్ బాలాజీ సరోవర్ హోటల్‌కు చేరుకొని కాసేపు సేద తీరారు. అనంతరం సిఎం కెసిఆర్ ఆ హోటల్ నుంచి బిఆర్‌ఎస్ నాయకుడు ధర్మన్న ముండయ్య సాదుల్ ఆహ్వానం మేరకు సోలాపూర్ భవనారుషిపేట్‌లోని వారి ఇంటికి వెళ్లి ఆథిత్యాన్ని స్వీకరించారు. ధర్మన్న సాదుల్ ఒక పర్యాయం మేయర్‌గా,రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరఫున సోలాపూర్ నియోజకవర్గ ఎంపీగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ధర్మన్న సాదుల్ తన కుటుంబ సభ్యులను సిఎం కెసిఆర్‌కు పరిచయం చేశారు. కెసిఆర్ ధర్మన్న సాదుల్‌తో సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం సిఎం కెసిఆర్ రాత్రి బస నిమిత్తం సరోవర్ హోట్‌కు తిరిగి చేరుకున్నారు. ధర్మన్న సాదుల్ గృహానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడే స్థిరపడిన తెలంగాణ ప్రజలు దారి పొడవునా తెలుగులో మాట్లాడుకుంటూ స్వాగతం పలుకుతూ,ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం ఆకట్టుకుంది. పద్మశాలీలు ఎక్కువగా స్థిరపడ్డ సోలాపూర్‌లోని ఈ ప్రాంతంలోనే బిఆర్‌ఎస్ నేత ధర్మన్న సాదుల్ నివాసం కూడా ఉంది. ధర్మన్న సాదుల్ తెలంగాణకు చెందిన పేద పద్మశాలి కుటుంబంలో జన్మించారు. కరీంనగర్ జిల్లా కన్నాపూర్ గ్రామ వాస్తవ్యులైన వీరి పూర్వీకులు ఉపాధి కోసం సోలాపూర్‌కు వచ్చి స్థిరపడ్డారు. ధర్మన్న సాదుల్ కాల క్రమంలో ప్రజా నాయకునిగా పలు పదవుల్లో రాణించారు. వారు ఇటీవలే సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి,కొప్పుల ఈశ్వర్,అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎర్రబెల్లి దయాకర్‌రావు,వి.శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్,గంగుల కమలాకర్, బిఆర్‌ఎస్ పార్లమెంటరీ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు,రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వర్‌రావు,ఇతర ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్లతో మోడీ అత్యవసర సమావేశం

**న్యూఢిల్లీ, జూన్ 26:** అమెరికా,ఈజిప్టు దేశాల పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధానిమోడీ సీనియర్ మంత్రులతో సమావేశం అయ్యారు. సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, గృహనిర్మాణశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి, సీనియర్ అధికారులు ప్రధాని కార్యాలయ కార్యదర్శి పికెమిశ్రా తదితరులు హాజరయ్యారు. ఢిల్లీలో విమానం దిగిన వెంటనే పార్టీనేతలతో కూడా మాట్లాడారు. విదేశాంగశాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఃి, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, పార్టీ నాయకులు హర్షవర్ధన్, గౌతమ్‌గంభీర్ తదితరులు విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికారు. వారిని చూసిన వెంటనే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగారు.

మమ్మల్ని చూడగానే దేశం గురించి అడిగారని, పనులు ఎలా జరుగుతున్నాయని ఆరాతీసారని పార్టీనాయకులు తెలిపారు. బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ తొమ్మిదేళ్లపాలనను పురస్కరించుకుని మోడీచేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకవెళ్లేప్రస్తుత కార్యాచచరణ ఎలా ఉందని నడ్డాను ప్రశ్నించారు. ప్రభుత్వం అందించిన సుపరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఈ ప్రభుత్వంపై ప్రజలంతా సంతోషంగ ఆఉన్నారని నడ్డాజీ వెల్లడించారని బిజెపని ఎంపి మనోజ్‌తివారి మీడియాకు తెలిపారు. నడ్డా తెలంగాణపర్యటనపైనా త్వరలోజరిగే కేరళ పర్యటనగురించి ప్రధాని ఆరాతీసారు. చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని నడ్డాకు ఆయన సూచించారు.

### బైడెన్ ట్వీట్ మోడీ రిప్లై ట్వీట్

భారత్ అమెరికా బంధం గతంకంటే అత్యంత కీలకంగా బలంగా ధృఢంగా ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ట్వీట్‌చేసారు. దీనికి మోడీ బదులిస్తూ బైడెన్ మాటలతో ఏకీభవించారు. నేను మీ మాటలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన రెండుదేశాలమధ్య స్నేహం ప్రపంచానికి మేలుచేసే ఒకశక్తిగా ఉంది. ఈ భూమండలాన్ని మరింత సుస్థిరంగా మారుస్తుంది. నా ఇటీవలిపర్యటన మన బంధాన్ని మరింత బలోపేతంచేస్తుందని మోడీ ట్వీట్‌చేసారు.



ఐదురోజులపాటు అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించిన ప్రధానిమోడీ వాణిజ్యం, పెట్టుబడులు రక్షణ శాస్త్ర సాంకేతికరంగాలకు సంబంధించి రెండుదేశాలతో ఒప్పందాలుచేసుకున్నారు వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరిపారు.

## 'రైతు బంధు' తొలిరోజు రూ.642.52 కోట్లు విడుదల

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రైతు బంధు కింద తొలి రోజు 642.52 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలోని 22 లక్షల 55 వేల 081 మంది రైతుల ఖాతాల్లో ఈ సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. ఎకరాల వారీగా ప్రతీ రోజూ రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధును జమ చేస్తామని చెప్పారు. రైతాంగం వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సూచనలు పాటించాలని సూచించారు.

## భూ తగాదాలతో ఇద్దరి మృతి

### ముగ్గురి పరిస్థితి విషమం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు సోమవారం మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇరు కుటుంబాల మధ్య తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఒక వర్గానికి చెందిన వారు చేనులో పనిచేస్తున్నారని తెలుసుకున్న మరో వర్గం వారు చేను దగ్గరికి రావడంతో ఇరు వర్గాలు కత్తులు, గొడ్డల్లతో దాడి చేసుకున్నారు. దీంతో నర్సయ్య, బక్కమ్మ అక్కడికక్కడే చనిపోయారు. ఇరు వర్గాలలకు చెందిన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి భూ తగాదాలు ఈ గొడవలకు కారణమని తెలిపారు. గొడవకు పాల్పడ్డ ఇరు వర్గాలు ఒక్కటే కుటుంబానకి (పాలివాల్లు) చెందిన వారని ఆయన తెలిపారు. జక్కులపల్లి గ్రామంలో ఎలాంటి వాంతి భద్రతల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ సురేష్ తెలియజేశారు. సంఘటన స్థలాన్ని రెబ్బెన సిఐ నరేందర్, రెబ్బెన ఎస్ఐ భూమేష్ సందర్శించారు. కేసు నమోదు చేసుకొని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

## రూ.950 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

### స్వయంగా కస్టమ్స్, డిఆర్ఐ అధికారుల పర్యవేక్షణ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జంట నగరాలలో కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు యేడాది కాలంలో పట్టుకున్న 950 కోట్ల రూపాయల విలువైన పలురకాల మాదక ద్రవ్యాలను నాశనం చేశారు. దుండిగల్‌లోని హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో వీటిని సోమవారం నాశనం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు హైదరాబాద్ పరిధిలో ఏడాదిగా పలుచోట్ల దాడుల సమయంలో పట్టుబడ్డ అనేక రకాల మాదకద్రవ్యాలను ఏకకాలంలో నాశనం చేశారు. ఇందులో 409.39 కిలోల అల్ప్రా జోలం, 2655.94 కిలోల గంజాయి, 142.93 కిలోల ఎపిడ్రిన్, హైడ్రో క్లోరైడ్, 11 కిలోల హెరాయిన్, 74.92 కిలోల కెటమైన్, 2.95 కిలోల మెఫిడ్రోన్, 53.98 కిలోల మెటక్వాలోన్, 5595 కిలోల ఎపిడ్రిన్ తయారీలో వాడే రసాయనాలు వున్నాయి. ఇందులో 18 రకాల మాదకద్రవ్యాలను హైదరాబాద్ జోనల్ డిఆర్ఐ విభాగం అధికారులు పట్టుకున్నారు. మాదక ద్రవ్యాలను నాశనం చేసే సందర్భంగా చేసిన కస్టమ్స్, డిఆర్ఐ అధికా రులు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.

## రూ.12 వేల కోట్ల సేకరణలో ఎన్టీటిపిసి

### బోర్డు డైరెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల రూపాయలను సేకరించాలని నేషల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) కీలక నిర్ణయించింది. నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ (ఎన్‌సీడీలు) విడుదల చేయడం ద్వారా ఈ నిధులను సేకరించనుంది. ఈ మేరకు కార్పొరేషన్ బోర్డు సమావేశం తీర్మానం చేసింది.

ప్రైవేటు ప్లేస్‌మెంట్ ద్వారా రానున్న 12 నెలల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో ఈ నిధులను సేకరించాలని భావిస్తోంది. డొమెస్టిక్ మార్కెట్‌లో ఎన్‌సీడీలను ఇష్యూ చేయడం ద్వారా 12 వేల కోట్ల రూపాయలను సేకరించేందుకు బోర్డ్ సమావేశంలో డైరక్టర్లు ఆమోదం తెలిపినట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. స్పెషల్ రిజల్యూషన్ ఇచ్చినప్పటి నుండి ఏడాది కాలం లోపు అంటే వచ్చే ఏడాది జరగనున్న వార్షిక జనరల్ బాడీ సమావేశం లోపు ఈ నిధులను సేకరించాల్సి ఉంటుందని తెలిపింది.

కాగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన క్వార్టర్‌లో 4,871 కోట్ల రూపాయలు మేర నికర లాభం వచ్చిందని ఎన్టీపీసీ వెల్లడించింది.

## వేతన సవరణ వైరుధ్యాలపై కోల్ అధికారుల సంఘం సమ్మె హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** బొగ్గు సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. వేతన సవరణలోని వైరుధ్ధ్యాలను తొలగించాలని, లేకపోయినట్లయితే సమ్మె చేస్తామని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) అసోసియేషన్ హెచ్చరించింది.

ఈ మేరకు కోల్ ఇండియా చైర్మన్‌కు సోమవారం అసోసియేషన్ ఒక లేఖ రాసింది. దీనిపై వెంటనే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేసింది. లేకుంటే వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసింది. అంతేకాకుండా అవసరమైతే సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కోల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పికె సింగ్ రాథోడ్ హెచ్చరించారు. కాగా బొగ్గు గని కార్మికులు, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణపై కార్మిక సంఘాలతో కుదిరిన అవగాహనా ఒప్పందానికి తాజాగా కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.

ఈ ఒప్పందం ప్రకారం బేసిక్ వేతనాల్లో కనీసం 19 శాతం, అలవెన్స్‌ల్లో 25 శాతం పెరుగుదల ఉంటుంది. అయితే అధికారుల వేతనాలపై మాత్రం ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించ లేదు. దీని వల్ల కార్మికుల జీతాల కన్నా తమకు తక్కువ వచ్చే ప్రమాదం ఉందని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. అందువల్ల పర్సనల్ పే ప్యాకేజీని అమలు చేసి తమ వేతనాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

# రిజర్వేషన్ చార్జీలు తగ్గించిన ఆర్టీసి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్టీసి ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రిజర్వేషన్ చార్జీలను సవరించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వేషన సదుపాయం ఉన్న ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ఈ తగ్గింపు ఉంటుంది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలోమీటర్ల లోపు 20 రూపాయలు, 350 కిలోమీటర్లకు పైబడి 30 రూపాయలుగా సవరించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో రిజర్వేషన్ చార్జీ 30 రూపాయలు చేసింది. ప్రతీ రోజూ సగటున 15 వేల వరకూ రిజర్వేషన్లు చేసుకుంటారని ఈ సందర్భంగా సంస్థ ఎండి సజ్జనర్ చెప్పారు.

ఆర్టీసిలో 15 మంది సూపరింటెండెంట్లకు పదోన్నతులు

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని ఆర్టీసీలో పనిచేస్తున్న 15 మంది సూపరింటెండెంట్లకు అసిస్టెంట్ మేనేజర్లుగా పదోన్నతులు కల్పిస్తూ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో జె భవాని, డి శ్వేత, పి కిరణ్‌కుమార్, జి స్వేత, హెచ్ లక్ష్మి, డి యాంజిల్, జిపి సింగ్‌నాయక్, బి జోగమ్మ, నజీర్ షాహిక్, ఇ నరశింహులు, టి నిర్మల, ఎం అలివేలమ్మ, పిఎస్ దేవి, ఆర్ లక్ష్మి, ఎ శోభారాణి ఉన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌లో పన్ను కట్టని 4,758 వాహనాలపై కేసులు

### ఆదాయ అన్వేషణలో రవాణా శాఖ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ఆదాయ అన్వేషణలో రవాణా శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించింది. కొత్త జీవిత పన్ను, వాహన పన్ను తదితర వాటి ఎగవేత దారులపై కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో పన్ను వసూళ్ల ఆదాయం రెట్టింపు అయింది. ప్రత్యేక డ్రైవ్ కింద రాష్ట్రంలో పన్ను చెల్లించని 4,758 వాహనాలపై కేసులు నమోదు చేసింది.

ఒక్క హైదరాబాద్‌లోనే పన్నులు, జరిమానాలు చెల్లించకుండా పెండింగ్‌లో 16 వేల వాహనాలు ఉన్నట్లు రవాణా శాఖ అధికవర్గాలు వెల్లడించాయి. కాగా తెలంగాణలో వాహనాల పన్ను వసూళ్లలో 61 శాతం పెరిగింది. మార్చి నెలాఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 6,390 కోట్ల రూపాయల మేర రవాణా శాఖకు రెవెన్యూ వచ్చింది. అంతకు ముందు ఏడాది ఇది 3,971.38 కోట్ల రూపాయలుగా ఉంది. వాహనాల సంఖ్య పెరగడంతో పాటు, ఇదే సమయంలో లైఫ్ ట్యాక్స్, క్వార్టర్లీ టాక్స్ తదితర బాటిని భారీగా పెంచడం వల్ల ఆదాయం పెరిగినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా రవాణా వాహనాలపై విధించిన త్రైమాసిక పన్నుల కంటే జీవిత పన్ను ఆదాయం దాదాపు ఐదు రెట్లు ఎక్కువ కావడం విశేషం.

## తెలంగాణ నుండి మరో 20 లక్షల టన్నుల బియ్యం సేకరించండి

### కేంద్రానికి రాష్ట్ర సర్కార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి మరో 20 లక్షల టన్నుల మేర అదనపు బియ్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద సేకరించాలని కేంద్రాన్ని రాష్ట్ర సర్కార్ కోరింది. ఈ మేరకు 2022-23 మార్కెటింగ్ సీజనుకు సంబంధించి యాసంగి బియ్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని విజ్ఞప్తి చేసింది. యాసంగి సీజనులో తెలంగాణలో వరి సాగు 57 లక్షల ఎకరాలు కాగా, ఇది దేశంలోని వరి విస్తీర్ణంలో 50 శాతానికి పైగా ఉందని పేర్కొంది. యాసంగి సీజనులో రాష్ట్ర ప్రభుత్వం 66.11 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిం దని వివరించింది. మరో 6.80 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ రైస్ సేకరణకు ఇటీవల కేంద్రం ఆమోదం తెలిపింది. 2021-22 రబీ (యాసంగి) సీజను, 2022-23 ఖరీఫ్ (వానాకాలం) సీజనుకు సంబంధించిన 13.73 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ రైస్ సేకరణకు కేంద్రం ఇటీవలే అంగీకరించింది.

## పరేషాన్ చేస్తున్న పప్పుల ధరలు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** వినియోగదారులను పప్పుల ధరలు పరేషాన్ చేస్తున్నాయి. వంట నూనెల ధరలు తగ్గుముఖం పట్టినా, పప్పుల రేట్లు మాత్రం సామాన్యులకు అందనంత పైకి ఎగబాకాయి. రిటైల్ మార్కెట్‌లో నాణ్యతను బట్టి కిలో కంది పప్పు 95 రూపాయల నుండి 110 రూపాయల వరకూ విక్రయించగా, ప్రస్తుతం 130 రూపాయల నుండి 150 రూపాయల వరకూ పలుకుతోంది. మసూర్ పప్పు కూడా గత నెలలో కిలో 70 రూపాయల ఉండగా, అది ఇప్పుడు 100 రూపాయలకు పైగా పెరిగింది. ఉడక పప్పు ధర కూడా 130 రూపాయల మార్కును తాకింది.

## ఆర్టీసి బస్సును ఢీకొన్న ప్రైవేటుబస్సు

### 11 మంది దుర్మరణం.. మరికొందరికి గాయాలు

**భువనేశ్వర్, జూన్ 26:** ఒడిశా రాష్ట్రంలో ఘోరరోడ్డుప్రమాదం సంభవించింది. గంజాం జిల్లాలోపెళ్లిబృందంతో వెళుతున్న ఓ బస్సు ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో 11 మంది చనిపోగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. బ్రహ్మపురకు చెందిన ఓ యువతికి నిన్న వివాహం కాగా నవ వధువును ఆమె కుటుంబసభ్యులు అత్తింట్లో దింపారు. నిన్నరాత్రి విందుభోజనాల అనంతరం వారంతా ఓప్రైవేటు బస్సులో సొంతూరు తిరిగివెళు తుండగా దిగపొహండిప్రాంతంలో వీరి బస్సు ప్రమాదానికి గురయింది. అర్ధరాత్రి దాటినతర్వాత బ్రహ్మపుర, తప్తపాణి రోడ్డులో వీరి బస్సు ఎదురుగా వస్తున్న ఒఎస్సార్టీసీ బస్సును ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికిచెందిన ఏడుగురు, వారి బంధువులు మొత్తం 11 మంద ఇచనిపోయారు. ప్రమాదంలో వధువు అక్కచెల్లెళ్లు ఇద్దరూ కూడా చనిపోయారు. మరో ఘటనలో ఎనిమిది మంది గాయపడగా వారిని సమీపంలోని ఎంకెసిజి వైద్యకళాశాల ఆసుపత్రిలోచేర్చారు. వీరిలో ఒకరి ఆరోగ్యం విషమించడంతో ఆతడిని కటక్ ఎస్పీబీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాకలు మూడు లక్షలపరిహారం చెల్లించనున్నట్లు సిఎం ప్రకటించారు. మరోవైపు ప్రత్యే రిలీఫ్ కమిషన్ గాయపడినవారి చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికీ 30వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.



## రెజ్లర్ల నిరసన దీక్షల విరమణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత్ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఐదునెలలపాటునిర్వహించిన ఆందోళనను రెజ్లర్లు విరమించారు. ఇకపై కోర్టులోనే తేల్చుకోవాలనినిర్ణయించారు. ఈమేరకు రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. కోర్టులోయుద్ధం కొనసాగుతుందని అన్నారు. ఈనెల 15న బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీటు దాఖలుచేయడంతో ఆందోళన విరమించాలనినిర్ణయించినట్లు తెలిపారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తాత్కాలిక ప్యానెల్‌క్రీడామంత్రిత్వశాఖ, డబ్ల్యుఎఫ్ఐకి వ్యతిరేకంగా అస్సాం రెజ్లింగ్ అసోసియేషన్‌లు దాఖలుచేసిన పిటిషన్‌ను ఆదివారం విచారించిన గువాహటి హైకోర్టు రెజ్లింగ్ బాడీ ఎన్నికలపై స్టే విధించింద.ఇ రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేయాలంటై మైనర్‌సహా టాప్ ఒలింపిక్ రెజ్లర్లు అయిన వినేశ్‌ఫొగట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పూనియా తదితరులు ఆందోళనకు దిగారు. అయితే ఈ ఆరోపణలను సింగ్ కొట్టిపడేసారు. కాగా రెజ్లర్ల దీక్షకు సంయుక్తకిసాన్‌మోర్చా సంపూర్ణ మద్దతుప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో రెజర్లు చేస్తున్న ధీక్షల్లో పాల్గొనేందుకు వీలులేకుండా అడ్డంకులు కల్పించినప్పటికీ కిసాన్‌నేతలు వచ్చి దీక్షాశిబిరంలో కూర్చున్నారు. సంఘీభావం ప్రకటించారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేసేంతవరకూ తాము రెజ్లర్లకు మద్దతిస్తామని పేర్కొన్నారు.

RELIANCE Asset Reconstruction

**రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
11వ అంతస్థు, ఉత్తరం వైపు,R-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్, హైవే గోరేగావ్ (తూర్పు) ముంబై - 400063

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) నిబంధన 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ మరియు చట్టం క్రింద రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి 31వ మార్చి 2022 తేదీ ఒప్పందం ప్రకారం RARC 071 ట్రస్ట్ యొక్క ట్రస్టీ సామర్థ్యంతో వ్యవహరిస్తూ దిగువ సంతకందారు, రుణగ్రహీత మరియు హామీదారులకు సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపుయిస్తూ 28-ఫిబ్రవరి-2022 తేదీన డిమాండ్ నోటీస్ జారీ చేసినారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున, సదరు చట్టం యొక్క నిబంధన8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొని వివరింపబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారు. మరియు రుణగ్రహీతకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీస్ జారీచేసారు.
రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రత్యేకంగాను, మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవాలైనా ఆ మొత్తానికి అటుపై తదుపరి వడ్డీతో రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జ్‌కిలోబడి ఉండును. ఆస్తులు విడిపించుకోవడానికి లభించు సమయం విషయమై చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| రుణగ్రహీతలు/హామీదారులు | తనఖా ఆస్తుల వివరణ | 1. స్వాధీనతా తేదీ 2. డిమాండ్ నోటీస్ తేదీ 3. రుణబకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|
| రుణగ్రహీత/సహరుణగ్రహీతల పేరు మరియు వారి చిరునామాలు:- శ్రీ గున్రటి రాములు, శ్రీమతి గున్రటి అనురాధ. ఇం.నం. 8-2-684/99/52/A, ఇందిరానగర్, రోడ్ నం-2, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034 నివాసులు. M/s. S.S.R.G.S. ఎడ్యుకేషనల్ సొసైటీ- R/o. 8-2-269/19/222/1 ఇందిరానగర్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్ 500034. రుణ అకౌంట్ నం.: 244138000006. మంజూరైన రుణమొత్తం : 19,42,455/- (పంతొమ్మిది లక్షల, నలభై రెండు వేల, నాలుగువందల మరియు యాభై అయిదు మాత్రమే) | సంగారెడ్డి (మం జిల్లా) ఇంద్రకరన్ (గ్రా) వద్ద వున్న ప్లాన్‌లో చూపబడిన విధంగా సర్వే నం. 129/B4, 129/B మరియు 129/A/4లలో, మొత్తం 800 చ.గజాల ప్రాంతం విస్తీర్ణం ప్లాట్ నం. 777A/1, 774A/1, 774/A2 మరియు 776/A ప్లాట్ ఏరియా మొత్తం అంతా. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.776/A. దక్షిణం : 777a/2. తూర్పు : తేజాస్ ఆస్తి. పడమర : 33' వెడల్పు రోడ్ తనాఖాదారు పేరు : శ్రీ జి.రాములు. | 1. 22.06.2023 2. 28.02.2022 3. రూ. 23,37,956/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల, తొమ్మిది వందల యాభై ఆరు మాత్రమే) 28.02.2022 నాటికి చెల్లించవసిన బకాయి వర్తించే వడ్డీతో సహా 29.02.2022 నుండి పూర్తి తిరిగి చెల్లింపు వరకు భవిష్యత్ వడ్డీతో. |

ప్రదేశం : సంగారెడ్డి, తెలంగాణ
తేదీ : 26.06.2023
సం/- అధీకృత అధికారి
రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

వార్త

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్నిమించిన పేదరికం లేదు.

- హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

# బలపడిన దౌత్యబంధం!

ప్రధాని మోడీ ఈ యేడాదిలో వ్యూహాత్మకంగా నిర్వహించిన రెండుదేశాల పర్యటనల్లో అనుకున్న లక్ష్యాలు సాధించారు. భారత్‌కు అవసరమైన పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు, రక్షణరంగ సహకారం ఇటువంటి వాటితో పాటు ప్రవాసభారతీయులను అత్యధికంగా వేధిస్తున్న వీసా సమస్యలకు కూడా పరిష్కారం దొరికింది. అదే విధంగా తొలిసారి ఈజిప్టు పర్యటించిన ప్రధాని మోడీకి అత్యున్నత పురస్కారం కూడా వరించింది. ఇక్కడ కూడా రక్షణ, వాణిజ్యరంగాలతోపాటు వ్యవసాయం, విద్య, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి బీజం వేసే విధంగా ఒప్పందాలు జరిగాయి. ప్రత్యేకించి దావూదీ బోహ్రాలు పునరుద్ధరిస్తున్న 11వ శతాబ్దంనాటి అల్‌హాకీమ్ మసీదును సందర్శించి మతపెద్దలను కలుసుకోవడం కూడా మోడీకి అటు దౌత్యపరంగాను, రాజకీయంగాను ఎంతో లబ్ధిచేకూరింది. భారత్‌లో మైనార్టీలు అణిచివేతకు గురవుతున్నారన్న విమర్శలకు ఈపర్యటనతో చెక్‌పెట్టినట్లయింది. విదేశీ పర్యటనలో ఏ దేశానికి వెళ్లినా ముందు ద్వైపాక్షిక భేటీ, వాణిజ్యం, రక్షణరంగం, విద్యా రంగాల్లో ఒప్పందాలు జరగడం సహజ పరిణామం. ఈసారి అటు భారత్‌తోపాటు జి7 దేశాలకు వెళ్లిన సందర్భంగా 14 ద్వీపకల్పదేశాలతో జరిగిన సదస్సుకు మోడీ హాజరు కావడం రాక్‌స్టార్‌గా ఆదేశాలు అభివర్ణించడం వంటివి చూస్తే స్వదేశం కంటే విదేశాల్లో ఇపుడు మోడీ ప్రతిష్ట అత్యున్నత శిఖరాలకు చేరినట్లయింది. ఇక అమెరికా పర్యటన పరంగాచూస్తే ప్రధాని మోడీ బిలియన్లకొద్దీ డాలర్ల ఒప్పందాలు చేసుకోగలిగారు. మోడీ కోరిందే తడవుగా పారిశ్రామికవేత్తలు కూడా భారత్‌లో పెట్టుబడులు పెడతామని, పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు ముందుకువచ్చారు. విదేశీకరెన్సీ ఖజానా పెరిగేందుకు పెట్టుబడులు అవసరమే. దేశ ఆర్థికవృద్ధికి పారిశ్రామిక ఉత్పత్తిరంగం కూడా కీలకమే. స్థూల జాతీయోత్పత్తిలో గణనీయంగా వృద్ధిని సాధించాలంటే పెట్టుబడులు, ఉత్పత్తి, సేవలరంగం మరింత వృద్ధిలోకి రావాలి. వీటితోపాటు అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలు పెంచుకోవడం అంటే మాటలు కాదు. ఇప్పటి వరకూ వ్యూహాత్మక మైత్రీబంధమే అంటూ వచ్చిన రెండుదేశాలు ఇపుడు దౌత్యబంధాన్ని మరింత పటిష్టం చేసుకున్నాయి. మోడీ పర్యటనతో బైడెన్‌కు కూడా రాజకీయంగా లబ్ధిచేకూరింది. 33.68 కోట్ల అమెరికా జనాభాలో సుమారు నాలుగుకోట్లమందికిపైగా ఉన్నారు. వివిధ సంఘాలతో వీరంతా పటిష్టంగా ఉన్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో వీరి ఓటుబ్యాంకు కూడా అక్కడి అధ్యక్ష అభ్యర్థులకు కీలకం అవుతుంది. గతంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ హయాంలో హూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ రాజకీయంగా ఎంతో ప్రభావితం చేసింది. ఇపుడు భారత ప్రధాని పర్యటనతో ఇటు బైడెన్ అటు డెమొక్రాట్లకు సైతం ఎంతోమేలు చేస్తుందని రాజకీయ పండితుల అంచనాలు. దీనికితోడు మోడీ తన పర్యటనలో స్వామికార్యం కూడా నెరవేర్చుకోగలిగారు. రక్షణరంగంలోను, ఇతర వాణిజ్యరంగాల్లోను కీలకమైన పెట్టుబడులను రప్పించుకోగలిగారు. భారత్‌లోను అటు అమెరికాలోను దౌత్యకార్యాలయాల సంఖ్యను పెంచేవిధంగా బైడెన్‌ను ఒప్పించారు. ఇరువురి ద్వైపాక్షిక చర్చల్లో రక్షణ,వాణిజ్య రంగాల్లో పరస్పర సహకార అంశాలే ఎక్కువ కనిపించాయి. హెచ్‌వన్‌బి వీసాకోసం అభ్యర్థుల ఎదురుచూపులకు ఇక తెరపడుతోంది. ఈ కేటగిరి వీసాల జారీలో సడలింపులు తెచ్చేందుకు బైడెన్‌సర్కారు ఆమోద ముద్రవేయడంతో మోడీ పర్యటన ప్రధాన అజెండా పూర్తిగా ఫలవంతం అయిందనేచెప్పాలి. మోడీ పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధప్రస్తావన ఎక్కడా రాలేదుకానీ పరోక్ష ప్రస్తావన వచ్చింది. శాంతియుతంగాను, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలనే ధోరణి కనిపించింది. ఉభయ సభలనుద్దేశించి ప్రధానిచేసిన ప్రసంగం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంది. ప్రజాస్వామ్య పునాదులపై ఏర్పడిన రెండు పెద్దదేశాలు ఇపుడు భావితరానికి దిక్సూచిగా మారుతున్నాయని ఆయన ప్రసంగంలో స్పష్టం చేసారు. భారతీయులు ప్రపంచంలో ఎక్కడఉన్నా మెరికల్లాంటి వారని, ఎక్కడఉన్నా రాణిస్తారని పేర్కొన్నారు. అన్నింటికంటే ఆసక్తికరమైన అంశం ఏమిటంటే మోడీ సంతకం చేసిన ప్రసంగ పాఠం కోసం స్పీకర్ కెవిన్‌మెక్కార్తితోసహా సభ్యులు పోటీపడ్డారంటే ప్రధానికి ఉన్న ఆకర్షణ ఆదరణను అద్దంపడుతున్నదనే చెప్పాలి. అలాగే శ్వేతసౌధంలో మీడియా అడిగిన ప్రశ్నలకు వ్యూహాత్మకంగా సమాధానాలిచ్చారు. అమెరికా సెనేటర్లు మోడీపై కొన్ని ప్రశ్నలు సంధించాలని అధ్యక్షుడు బైడెన్‌పై ఒత్తిడిని కూడా తెచ్చారు. మైనార్టీ స్వేచ్ఛపైనే ఏకైక ప్రశ్నవస్తే ఒకే ఒక్క వాక్యంలో అంటే సబ్‌కాసాత్, సబ్‌కావికాస్, సబ్‌కా విశ్వాస్ అనిచెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక భారత ప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకుని జరిపిన అమెరికా పర్యటన ఫలప్రదం కావడంతోపాటు మోడీప్రతిష్టకూడా దశదిశలా ఇనుమడింప చేసింది. రానున్న అధ్యక్ష ఎన్నికల కోసం అయినా, మరే ఇతర వాణిజ్య ప్రయోజనాల కోసం అయినా కానీ భారత ప్రధానులకు గతంలో ఎన్నడూ లభించనంత ప్రాధాన్యత ఈసారి అమెరికాపాలకులు భారత ప్రధానిపై చూపించారు. ఆసియా పసిఫిక్‌ప్రాంత భద్రత ఒకటి కాగా చైనా దూకుడును కట్టడిచేసేందుకు క్వాడ్‌కూటమిలో కీలకంగా భారత్ పనిచేయడం మరోటి. వీటన్నింటికంటే వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికలు కూడా మోడీ పర్యటనతో డెమొక్రాట్లకు మేలుచేస్తాయన్న భావనతోనే మోడీ అమెరికాపర్యటనకు విపరీతప్రాచుర్యం లభించిందని భావించడంలో ఎలాంటి సందేహంలేదు.

మతం మానవుని కోసమే కాని, మానవుడు మతం కోసం కాదు.



అంబేద్కర్

ప్రతి మతం చెబుతుంది తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం అపహాస్యం!

గుంటూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో వైకాపా నియమించుకున్న కిరాయి బృందం ఐపాక్‌లో పాల్గొనడం దుర్మార్గం. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. అలాగే పలు పురపాలక సంఘాల సర్వసభ్య సమావేశాల్లో సభ్యుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పోలీసుల జులుం ప్రదర్శిస్తున్నారు. నందిగామ పురపాలక సంఘంసమావేశంలో అసలు ఛైర్‌పర్సన్‌కే ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా కమిషనర్ నిరంకుశంగా సమావేశం నిర్వహించిన తీరు అసమంజసం, అభ్యంతరకరం. ఈపోకడలు రాష్ట్రంలోఅరాచకపాలనకు అద్దంపడుతున్నాయి. ప్రతిపక్షాలుఈ తప్పుడువిధానాలపై రాజకీయ న్యాయ పోరాటం చేయాలి. రాష్ట్ర గవర్నర్ తగుచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### అభివృద్ధి అంటే ధరలు పెంచడమేనా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకు వచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. పాలకులకు ఆర్థికశాస్త్రం తెలియదా! అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు. ప్రజలు పన్నులు కడుతున్నప్పుడు అడిగే హక్కు ఉంటుంది. కావున ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి అని సామాన్య మానవుడు కోరుకుంటున్నాడు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### పార్టీలు మారే వారిని ప్రోత్సహించవద్దు!

రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి 30స్థానాల్లో గెలిచినా చక్రం తిప్పవచ్చన్న సలహాలు జనసేన అధినేతకు కొంతమంది ఇస్తున్నారు. అయితే ఆ గెలిచిన 30మంది ప్రలోభాలకు లొంగరన్న గ్యారంటీ కూడా లేదు. అలాగే సభలకు వచ్చే వారంతా ఓటు వేయరన్న విషయం జనసేన అధినేత గుర్తించారు. పార్టీ బలోపేతంకావాలన్నా, ప్రజావిశ్వాసం చూరగొనాలన్నా ఫిరాయింపుదారులనుప్రోత్సహించకూడదు. ఇతరపార్టీల్లో అవకాశం లేక అదృష్టాన్ని పరీక్షించుకోవడం వచ్చేవారిని చేరదీస్తే మొదలుకే మోసం వస్తుంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా బలంలేని వాస్తవ పరిస్థితుల్లో సర్దుబాట్లు తప్పనిసరి. దీర్ఘకాల ప్రయోజనాల కోసం ఇప్పుడు త్యాగం చేయక తప్పదు.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### రైతుకు దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటినుంచి పంట చేతికి వచ్చేవరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంట మీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేసి రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### కోర్టు ఆదేశాలకు విలువ లేదు!

రాష్ట్ర హైకోర్టు తమ వద్దకు విచారణకు వచ్చిన పిటిషన్‌లపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు రోజూ ఆదేశాలు జారీ చేయడం చూస్తున్నాం. అయితే ఆ ఆదేశాలను అధికారులు అమలు చేయడం లేదు సరికదా. కోర్టులో తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఉదాహరణకు ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు తొలగింపు, అసలు తొలగించకుండా తొలగించినట్లు తప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా ఇప్పటికీ ఆ రంగులు వేసేకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. అలాగే కోర్టుకు హాజరు కావడంలో కూడామోసపూరితంగా వ్యవహరిస్తున్నారు. విచారణకు రాకుండా ఆరోగ్యం సరిగాలేదని చెప్పి ఇతర కార్యక్రమాలకు హాజరైన వైనం జడ్జిగారే పట్టుకున్న వైనం చూశాం. కోర్టుకు చెవులే కానీ కళ్లు ఉండవన్న నానుడిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరోసారి తమ చర్యల ద్వారా ధృవపరిచారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్యాకింగ్‌లపై ధరలు సక్రమంగా ముద్రించాలి

నేడు కొందరు ఉత్పత్తిదారులు తమ సరుకును మార్కెట్‌లోకి విడుదల చేసేముందు వాటి ప్యాకింగులపై ధరలు, గడువు తేదీలను సక్రమంగా ముద్రించడంలేదు. ముఖ్యమైన ఈ సమాచారాన్ని కొందరు కావాలనే చీమ తలకాయ అంత సూక్ష్మరూపంలో కళ్లకు కనిపించని విధంగా ముద్రిస్తూ తెలియని విషయాలను మాత్రం తాటికాయ సైజులో ముద్రిస్తారు. దీని వలన ఒక్కోసారి కొనుగోలు దారులు సరిగా చూసుకోకుండా, స్థానిక విక్రేతల నుండి పాత స్టాకును తీసుకోవటమో, వాటికి అధిక ధరలు చెల్లించటమో జరుగుతుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉమ్మడి పౌరస్మృతి- భారతీయత భావం

**ఉమ్మడి పౌరస్మృతివల్ల కలిగేప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ,పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్నిమతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది.జాతీయతపట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది.**



ప్రొఫెసర్ (డాక్టర్) ఎన్.వెంకటేశ్వర్లు

యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) ఇప్పుడు దీనిపై వాడివేడి చర్చ జరుగుతోంది. వివాహం,విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత విషయాలలో దేశ పౌరులందరికీ వర్తించే ఒకే చట్టాన్ని యూనిఫామ్ సివిల్ కోడ్ సూచిస్తుంది. ప్రస్తుతం మత ప్రాతిపదికన వివిధ కమ్యూనిటీలకు వేర్వేరు పర్సనల్ లా(వ్యక్తిగత చట్టాలు)అమల్లో ఉన్నాయి. మతం, లింగం, కులం మొదలైన వాటితో సంబంధం లేకుండా పౌరులందరికీ వర్తించే చట్టాలను ప్రవేశపెట్టాలనేది యూనిఫామ్ సివిల్ కోడ్ లక్ష్యం. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియా జూన్ 14న నోటీసు జారీ చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ప్రజలు, గుర్తింపు పొందిన మత సంస్థల అభిప్రాయాలను కమిషన్ ఆహ్వానించింది. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై సంప్రదింపులు జరపాలని 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ చేసిన సూచనల మేరకు ఇప్పుడు ఆ ప్రక్రియను ప్రారంభించాం' అని జస్టిస్ రితురాజ్ అవస్థీ అధ్యక్షత వహిస్తున్న 22వ లా కమిషన్ తెలిపింది. జూన్ 30లోపు ప్రజలు యూనిఫామ్ సివిల్ కోడ్‌కు సంబంధించి తమ అభిప్రాయాలను సమర్పించాలి. లాకమిషన్ వెబ్‌సైట్‌కు లేదా మెంబర్ సెక్రటరీకి ఈమెయిల్ ద్వారా అభిప్రాయాలను సమర్పించవచ్చు. దేశంలోని పౌరులందరినీ సంరక్షించడానికి ఒకే విధమైన సివిల్ కోడ్ ద్వారా దేశం ప్రయత్నిస్తుంది అని భారత రాజ్యాంగం అధ్యాయం-4లోని ఆర్టికల్ 44 చెబుతోంది. దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి 1998,2019 ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును నారాయణ్ లాల్ పంచారియా 2019 నవంబర్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్షాల వ్యతిరేకతతో దానిని విరమించుకున్నారు. కిరోడిలాల్ మీనా ఈ బిల్లును 2020 మార్చిలో మళ్లీ తీసుకొచ్చారు.కానీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదు. దేశంలోని వివిధకుటుంబ చట్టాల్లోని కొన్ని పద్ధతులు మహిళల పట్ల వివక్ష చూపేలా ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని 2018 నాటి లా కమిషన్ చర్చల్లో అభిప్రాయం వ్యక్తమైంది. వివాహం, విడాకులు, దత్తత, వారసత్వానికి సంబంధించిన చట్టాల్లో సమానత్వం కోరుతూ సుప్రీంకోర్టు వద్ద చాలా పిటీషన్లు పెండింగ్‌లోఉన్నాయి. 1985లో షాబానో కేసులో ముస్లిం మహిళల విడాకుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు 'చట్టం ముందు అందరూ సమానమే. యూనిఫామ్ సివిల్ కోడ్ రూపురేఖలను పార్లమెంట్ వివరించాలి' అని పేర్కొంది. 2015లో ఏబీసీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఢిల్లీ కేసులో హిందూ అవివాహిత స్త్రీలు తమ బిడ్డకు 'సహజ సంరక్షకులు' అని, క్రైస్తవ చట్టాల ప్రకారం క్రైస్తవ స్త్రీలు తమ సొంత పిల్లలకు 'సహజ సంరక్షకులుగా' గుర్తించబడ్డారని సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో యూనిఫామ్ సివిల్ కోడ్ అర్థం లేని రాజ్యాంగ నిరీక్షణగా మిగిలిపోయింది' అని సుప్రీంకోర్టు పేర్కొంది. లింగ సమానత్వాన్ని నిర్ధారించడానికి 2020లో హిందూ వారసత్వ చట్టం వచ్చింది. ఇందులో స్త్రీలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు,పూర్వీకుల ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయి. దేశంలో ఏకరీతి కుటుంబ చట్టాలను అమల్లోకి తేవాలని అలహాబాద్ హైకోర్టు 2021లో పార్లమెంట్‌ను కోరింది. దేశ పౌరులకు వేర్వేరు వివాహ చట్టాలు అడ్డంకులు సృష్టించకుండా, మతమార్పిడి, మతాంతర వివాహం ద్వారా చట్టాల నుంచి తప్పించుకోకుండా యూనిఫామ్ సివిల్ కోడ్ ఉండాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఇస్లామిక్ చట్టాలు అనుమతిస్తున్న తక్షణ విడాకులు (తలాక్-ఎ-బైన్), కాంట్రాక్ట్ వివాహం (ముటా), విడాకుల విషయంలో మరో వ్యక్తితో స్వల్పకాలిక వివాహం(నికాహ్ హలాలా) వంటి వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా ముస్లిం మహిళలు ఎన్నో




పిటిషన్లు దాఖలు చేశారు.సిక్కుల వివాహ చట్టాలు1909 ఆనంద్ వివాహ చట్టం కింద కవర్ అయ్యాయి. అయితే విడాకుల కోసం వారికి నిబంధనలు లేకపోవడంతో సిక్కుల విడాకులకు హిందూ వివాహ చట్టాలనే అమలు చేస్తున్నారు. ప్రస్తుతం వివాహానికి సమానంగా కోర్టులు గుర్తిస్తున్న సహజీవనం కేసులు పెరగడంతో చట్ట విరుద్ధమైన పిల్లల వారసత్వ హక్కులను కూడా గుర్తించాలని 2008లో లా కమిషన్ సిఫారసు చేసింది. హిందువుల్లో వారసత్వ చట్టాల సంస్కరణలు చేయాలని సూచించింది. మహిళల స్వీయ ఆర్జిత ఆస్తి సమస్యను కూడా ప్రస్తావించింది. పార్సీలతో సహా వివిధ మతాలమధ్య వారసత్వ చట్టాలను క్రమబద్ధీకరించాలని చెప్పింది. అయితే మార్పుల ప్రతిపాదనలపై అప్పట్లో మత సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో చట్టానికి సవరణలు సాధ్యం కాలేదు.దత్తత చటాలు ఒక్కోమతంలో ఒక్కోలా ఉంటాయి.పార్సీలను తీసుకుంటే... వారు కుమార్తెల దత్తతను గుర్తించరు. దత్తపుత్రుడికి అంత్యక్రియలు చేసే హక్కు మాత్రమే కల్పిస్తారు. జోరాస్ట్రియన్ల పద్ధతి ప్రకారం వారసత్వం,నిర్వహణ ఇతర హక్కులు లేవు. దత్తత చట్టాన్ని మార్చాలన్న ప్రతిపాదనలకు ఆ సంఘం నుంచి వ్యతిరేకత ఎదురైంది. మైనర్ల సంరక్షకుల విషయంలోనూ వివిధ కమ్యూనిటీల్లో తేడాలు ఉన్నాయి. మరణించిన పురుషులు, మరణించిన మహిళల వారసుల మధ్య వివక్షను తొలగించడానికి హిందూ వారసత్వ చట్టాన్ని మార్చాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మహిళలకు ఆస్తి హక్కు విషయంలో వివిధ మతాల్లోని వివిధ కమ్యూనిటీల్లోనూ భారీ వ్యత్యాసాలను లా కమిషన్ గుర్తించింది. షెడ్యూల్ తెగల సంస్కృతికి పద్ధతులకు ప్రత్యేక రక్షణ కల్పించారు. ఉదాహరణకు మేఘాలయాలోని కొన్ని తెగలు మాతృసామ్యాన్ని అనుసరిస్తారు. అంటే వారు స్త్రీల వంశాన్ని అనుసరిస్తారు. చిన్న కుమార్తె ద్వారా ఆస్తి సంక్రమిస్తుంది. గారో తెగల్లో అల్లుడు తన భార్య తల్లిదండ్రులతో నివసించడానికి ఇల్లరికం వస్తాడు. నాగాల్లోని కొన్ని తెగల్లో మహిళలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు లేదు. తెగ బయటి వారిని పెళ్లి చేసుకునేందుకు అనుమతించరు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను రూపొందించేటప్పుడు సాంస్కృతిక పద్ధతుల్లోని ఈ వ్యత్యాసాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. మతంతో సంబంధం లేని పౌరసత్వ చట్టంగా పేర్కొనే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) స్పందించాలని 2022మార్చిలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. కాగా, గోవా మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయవచ్చునని, గోవా సివిల్ కోడ్‌ను ఇతర రాష్ట్రాలు అనుసరించగల నమూనాగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పేర్కొన్నారు. 1867లో పోర్చుగల్ పోర్చుగీస్ సివిల్ కోడ్‌ను అమలుల్లోకి తెచ్చింది. 1869లో పోర్చుగల్‌లోని విదేశీ ప్రావిన్సలకు(గోవాతో సహా) విస్తరించింది. సివిల్ అథారిటీ ముందు వివాహాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని చట్టం చెబుతుంది. భార్య సమాన వారసురాలు అని, విడాకుల విషయంలో ఆమె భర్తద్వారా సంక్రమించిన వాటితో సహా సాధారణ ఆస్తులలో సగానికి హక్కు ఉంటుందని పేర్కొంటుంది. గోవాలోని పోర్చుగీసు సివిల్ కోడ్ గోవా,డామన్ అండ్‌డయ్యూ అడ్మినిస్ట్రేషన్ యాక్ట్,1962లోని సెక్షన్ 5(1) ప్రకారం భారతదేశంలో కొనసాగింది. గోవా డిసెంబర్ 19,1961న విముక్తి పొందింది. గోవా,డామన్ అండ్ డయ్యూ లేదా దానిలోని ఏదైనా భాగం సమర్థ శాసనసభ లేదా ఇతర సమర్థ అధికారం ద్వారా సవరించే వరకు లేదా రద్దు చేసే వరకు అక్కడ అమలులో ఉంటుంది.దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూవివాహ, వారసత్వ చట్టాలు,షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర సంస్కృతి(యుసిసి)లో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దీంతో చాలాకాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువులు,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు.ఇప్పుడుమళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరి యా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫాం సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చేదాకా దేశంలోని లింగ సమానత్వం సాధ్యంకాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌర స్మృతివల్ల కలిగే ప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ, పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్ని మతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది. జాతీయత పట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది. ●

(రచయిత: న్యాయ కళాశాల అధిపతి, ఓయు)

# తిరోగమనంలో భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ!

డా.కోలాహలం రామ్ కిశోర్

బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రభుత్వ పాలసీల రూపకల్పనలోనూ, వాటి నిర్వహణ సామర్థ్యాల్లోనూ అనేక లోపాలు ప్రతి సంవత్సరం ఏదో రూపంలో తలెత్తుతూనే ఉన్నాయి. అయినా కేంద్రప్రభుత్వం ప్రతిసారీ తన నిర్లక్ష్యవైఖరినే ప్రదర్శిస్తుంది. ముఖ్యంగా గత కొద్ది నెలలుగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీలో అనుసరిస్తున్న ద్రవ్య విధానం ఆర్థిక వ్యవస్థకు చేటు తెచ్చేలా ఉంది. అనేక వ్యవస్థాపరమైన లోపాలను విచక్షణారహితంగా అమలు చేస్తుంది. ఇదే అభిప్రాయాన్ని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా మానటరీ పాలసీ కమిటీసభ్యుడు జయంత్ శర్మ తన ఆందోళనను వ్యక్తపరుస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నెల ఆరంభంలో జరిగిన ఎంపిసి సమావేశం మినిట్స్‌లో వడ్డీరేట్ల పెంపుపై సభ్యుల మధ్య విభేదాలు పొడచూపినట్లుగా తెలుస్తుంది. యేడాదికాలంగా జరిగిన పెంపు ప్రక్రియలో 'రేపోరేటు' నాలుగు శాతం నుండి 6.5 శాతానికి చేరింది. ద్రవ్యవిధానం వాస్తవానికి దూరం జరిగిపోతున్నదంటూ జయంత్‌వర్మ తాజా సమావేశంలో విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆర్థిక అభివృద్ధి అంచనాలకంటే తక్కువగా ఉంటుందన్నారు. ఐఐయం అహ్మదాబాద్‌లో ప్రొఫెసర్ అయిన జయంత్ వర్మ కేంద్ర ఎంపిసిలో నియమించిన ముగ్గురు నామినీ సభ్యుల్లో ఒకరు. అలాగే గడిచిన ఈ తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం 15 లక్షల కోట్ల రూపాయలను 'రైట్ అఫ్' చేసి ఎగవేతదారులకు మేలు చేసింది.అంతేకాక ఉద్దేశపూర్వకంగా రుణాలనూ, వడ్డీలను కూడా ఎగొట్టిన వారికి మళ్లీరుణాలు ఇచ్చేందుకు కూడా రిజర్వు బ్యాంకు సిద్ధపడింది. రాజీ పరిష్కారం పేరిట ఈ ప్రక్రియకు తలుపుల్ని బార్లా తెరిచింది. ఈ అనాలోచిత చర్యపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడిన వారు ఎంతమంది ఉన్నారు అన్న చర్చ పెద్దఎత్తున జరుగుతోంది. 2022 డిసెంబరు నాటికి దేశ




వ్యాప్తంగా ఉద్దేశపూర్వకంగా ఎగవేతదారుల సంఖ్య 16,044గా ఉన్నట్లు బ్యాంకు నివేదికనుబట్టి తెలుస్తుంది. రూ. 3,46,479 కోట్లరుణాలను ఎగగొట్టినట్లు సమాచారం. 85 శాతం రుణాలను (రూ.2.92 లక్షల కోట్లు) ప్రభుత్వ బ్యాంకుల నుంచి తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇంకా ఎగవేతదారుల వివరాలలోకి పోతే ఎస్‌బిఐలో ఎగవేతదారులు 1,881, ఎగవేసిన సొమ్ము (రూ. 79,227 కోట్లు) పీయన్బి2,143 (రూ.38,333కోట్లు) యూనియన్ బ్యాంకు 1,747 (రూ. 35,561 కోట్లు) బ్యాంక్ ఆఫ్ బరోడా 2,203 (రూ.23,879 కోట్లు), ఐడిబిఐ 335 (రూ. 23,601కోట్లు) అలాగే ప్రైవేట్ బ్యాంకులను కూడా పరిశీలిస్తే ఐసిఐసిఐ 59 (రూ.2,136 కోట్లు) యాక్సిస్ బ్యాంకు 607 (రూ.2,005 కోట్లు) హెచ్.డిఎఫ్‌సి 49 (రూ.505 కోట్లు) అలాగే ఆరు ప్రభుత్వరంగ బ్యాంకులకు ఛైర్మన్ల నియామకాల్లో కూడా నిర్లక్ష్యమే. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు చెందిన లక్షల కోట్ల రూపాయల రుణాలను వడ్డీలనూ కూడా రైటాఫ్ చేస్తూ బ్యాంకింగ్ వ్యవస్థను కుప్పకూలిచే దుస్థితికి తీసుకొచ్చిన కేంద్రంలోని ప్రభుత్వం అత్యున్నత పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వరంగ బ్యాంకులను నీరుగార్చేందుకు కుట్రకు ఒడిగట్టింది. దేశంలో మొత్తం 11 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఆరు బ్యాంకులకు, గత కొన్నేళ్లుగా ఛైర్‌పర్సన్లు లేనేలేరు. ఈ జాబితాలో యూకో బ్యాంకు (8 ఏళ్లుగా ఖాళీగా ఉంది) అలాగే బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (7 ఏళ్లు),బ్యాంక్ ఆఫ్ ఇండియా (3ఏళ్లు) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (3ఏళ్లు) ఇండియన్ బ్యాంకు (3ఏళ్లు) అలాగే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2ఏళ్లు) మొదలైనవి ఉన్నాయి. ఇలా ఇన్నిసంవత్సరాలుగా బ్యాంకులో ఛైర్మన్లు పోస్టులను ఖాళీగా ఉన్నా ప్రభుత్వం నింపడం లేదు. ఇప్పటికే నోట్లరద్దు ప్రక్రియతో మన ఆర్థికవ్యవస్థ సతమతమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన ఆర్థికవ్యవస్థకు గుండెకాయలాంటి బ్యాంకింగ్‌వ్యవస్థ ఇన్ని అంతర్గత వ్యవస్థాపరమైన లోపాలు, నిర్వహణలోపాలు వుంటే దేశ ద్రవ్యవ్యవస్థ భవిష్యత్తులో ఏమికానుందో ఇటీవల విదేశీ బ్యాంకులు వ్యవస్థాపర లోపాలతో దివాలా తీసిన అనుభవాల నుండి కూడా మనం గుణపాఠం నేర్చుకోకుంటే ఎలా?●

# అమెరికా నాటోని ప్రోత్సహిస్తుందా?

డాక్టర్ కె. ఆసయ్య,ఐఐఎస్

నేటి అంతర్జాతీయ వ్యవహారాల నియంత్రణ అంతా ఏకైక అగ్రరాజ్యం చుట్టు తిరుగుతున్నాయి. ప్రపంచ వ్యవహారాలను చక్కబెట్టడంలో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైంది. ఎందుకంటే ఏ విషయాన్ని అయినా పరిష్కరించాలంటే భద్రతా మండలి ముందుకు వెళ్లవలసి వస్తుంది. సెక్యూరిటీ కౌన్సెల్‌లక్ష అమెరికాకు వ్యతిరేకంగా చైనా నిలచింది. అంటే సోవియెట్ రష్యా స్థానంలో చైనా వ్యవహరించుతూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగానే వెళుతుంది. అందులన అమెరికా సమస్య పరిష్కారమైన బహుళత్వాన్ని అడ్డుగా పెట్టుకొని అమెరికా వ్యవహరిస్తుంది. కొవిడ్-19 చైనా ఆయా దేశాల మీదకు వదలి మానవాళి నష్టానికి, ప్రపంచమే అపడమిక్‌కు దాసోహం అయింది. అయినా అమెరికా ఏకైక అగ్రరాజ్యం అయిన చైనాను శిక్షించలేకపోయింది. కొవిడ్-19 వలన అమెరికాయే ఎక్కువగా నష్టపోయింది. కోట్ల మంది ప్రాణాలు నష్టపోయాయి. తనవద్దనున్న సాంకేతి పరిజ్ఞానం ప్రాణనష్టాన్ని ఆపలేకపోయింది. అదే సమయంలో ప్రపంచ వ్యవస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా కొవిడ్-19ను అదుపు చేయలేదు. ఆరోగ్య సంస్థకు సరైన నిధులు లేక పూర్తిస్థాయిలో పనిచేయలేకపోయింది. కేవలం డబ్ల్యుహెచ్ఒ ఆయా దేశాలను హెచ్చరికల ద్వారా నష్టాన్ని నియంత్రించగలిగిందేమో.కానీ పూర్తిగా మానవ ప్రాణనష్టాన్ని నివారించలేకపోయింది. చైనా,రష్యాలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి అంగాలు పూర్తిస్థాయిలో పనిచేయలేదు. ఎందుకంటే ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో ప్రతిపాదనలు ఏకగ్రీవంగా తీసుకోవాలి. కానీ ఏకగ్రీవ నిర్ణయాలకు చైనా,రష్యాలు అడ్డుపడుతూ ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా నిస్తేజంగా ఉండాల్సి వస్తుంది. దానితో ఐక్యరాజ్యసమితి మూడో ప్రపంచ యుద్ధం రాకుండా 1945 నుండి 2021 వరకు ఆపగలిగింది. ఆయా దేశాలలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రపంచ వ్యవస్థ ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైనది. కనుక ఐక్యరాజ్యసమితి స్థానంలో ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (నాటో) విస్తరణకు అమెరికా కృషి చేస్తుంది. అందుకే నాటో దేశాలను బలపరచవలెనని అమెరికా పిలుపునిచ్చింది. రష్యా కూటమి దేశాలకు కూడా నాటో సభ్యత్వాన్ని ఆఫర్ చేసింది. నాటోను ఆసియా దేశాలు కూడా చేరాలని ఇండియాకు ఇతర అరబ్ దేశాలకు బహిరంగ ఆహ్వానాన్ని,



పిలుపును ఇచ్చింది. ఇది గమనించిన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలైన సిఎఫ్‌సిని కూడా అమెరికా లాగేసుకొని రష్యాను తగ్గించాలని గ్రహించి ఎదురుచూస్తుంది. కమ్యూనిస్టు కాన్ఫడరేషన్‌లో 18 దేశాలున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వాన్ని, పెద్దన్న పాత్రను వ్యతిరేకించుతూ ఫిన్‌లాండ్, స్లావోకియా, ఉక్రెయిన్‌లు నాటో సభ్యత్వానికి దరఖాస్తు చేసుకొన్నాయి. దాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ సహించలేక ఉక్రెయిన్‌ను అదుపు చేయాలని కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలు 18లో స్లావోకియా, క్రిమియాపై యుద్ధం చేసి అదుపు చేసింది రష్యా. అదే రీతిలో ఉక్రెయిన్ కూడా నాటో దేశాల ప్రభావం కిందకుపోతే సిఎఫ్‌సి విచ్ఛిన్నమైనట్లేనని భావించి ఉక్రెయిన్‌ను వారం రోజుల్లో అదుపు చేయవచ్చునని ఫిబ్రవరి 22, 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ ఆశ్చర్యపడి రష్యా నుండి ఉక్రెయిన్‌ను రక్షించుకోవలెనని నాటోదేశాల సహాయం ఆర్జించింది. అప్పటికి నాటో దేశాలకు ఉక్రెయిన్ గోధుమలు, గ్యాస్, అణు ఇంధన విద్యుత్‌ను అధికంగా సప్లయిచేస్తూ లాభాలను ఆర్జించుతుంది. తద్వారా రష్యా ఆధిపత్యానికి తలవొగ్గక నాటో దేశాల మిలిటరీ సహాయాన్ని ముఖ్యంగా అమెరికాను ఆయుధాలను సహాయం చేయమని కోరింది. ఇదే తరుణంలో కొవిడ్-19వలన అమెరికా, నాటో దేశాలు బాగా ప్రాణనష్టాన్ని ఎదుర్కొన్నాయి. ఇదే అవకాశంగా తీసుకొని రష్యా అధ్యక్షుడు పుతిన్ నాటో దేశాలను, ఉక్రెయిన్‌ను శిక్షించాలని రష్యా ఐరోపా దేశాలకు, నాటో దేశాలకు చమురు, ఆయిల్, గోధుమలు, అణువిద్యుత్‌ను నిలిపివేసింది. రష్యాను అనుసరిస్తున్న చైనా కూడా ఐరోపా దేశాలకు వ్యాపార సరఫరాను నిలిపివేసింది. చైనా, రష్యా,ఉక్రెయిన్ నుండి నాటో సంపన్న దేశాలుచాలా ఇబ్బందులకు గురయ్యాయి.ఫ్రాన్సు, జర్మనీ, స్పెయిన్, పోలెండ్, టర్కీ తదితర దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా అమెరికా నాటో దేశాలకు సరఫరాను రెండింతలు పెంచింది. దానితో అమెరికా సహాయంతో ఐరోపా దేశాలు సమస్యలను అధిగమించినాయి.అదే సమయంలో అమెరికా ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి నిశ్చయించి విస్తరణను చేపట్టింది. నాటోలో అప్పటికే సంపన్న దేశాలైన 35 దేశాలు 1945 సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ నాటో వ్యవస్థను అమెరికా పూర్తి నియంత్రణలో కొనసాగుతుంది. కనుక నాటోను ఐక్యరాజ్యసమితి 192 దేశాల వ్యవస్థకు ప్రత్యామ్నాయంగాను సమర్థవంతమైన పశ్చిమ దేశాల వ్యవస్థను ఆసియా, ఆఫ్రికా దేశాలకు విస్తరించి, సంఖ్యను పెంచుట ద్వారా ఆధునిక వాణిజ్యం, వ్యాపార, పెట్టుబడులను పెట్టి సమర్థవంతంగా నాటో వ్యవస్థను పనిచేయించుట ద్వారా అమెరికా ఏకైక అగ్రరాజ్య హోదాను కాపాడుకొనవచ్చును. ●

# నెరవేరని మిలియనీర్ కల.. పోటీ పరీక్షలో 27వ సారి ఫెయిల్!

**బీజింగ్, జూన్26:** వ్యాపారవేత్తగా విజయవంతంగా రాణిస్తూ ఓ పరీక్షలో మాత్రం వరుస డింకీలు కొడుతున్నారో మిలియనీర్. చైనాకు చెందిన ఆయన 56 ఏళ్ల వయసులోనూ 27వ సారి పరీక్ష రాశారు. ఈ సారి కూడా ఆయన ఏళ్ల నాటి



కల నెరవేరలేదు. ఇంతకీ విషయం ఏటంటే? చైనా మిలియనీర్ పేరు లియాంగ్ షీ. చైనాలో అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్ష గావోకావోలో ఉత్తీర్ణత సాధించి, ప్రతిష్టాత్మక సిచువాన్ విశ్వవిద్యాయలంలో చేరాలనేదిఆయన కల. కానీ అందుకోసం ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. మన దగ్గర జెఇఇ మాదిరిగానే ఆ పోటీ పరీక్ష కూడా కఠినతరమైంది. ఇప్పటికీ లియాంగ్ 27 సార్లు దానికి హాజరయ్యారు. కానీ ఈ సారి కూడా ఆయన ప్రయత్నం ఫలించలేదు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత కోసం గత కొంతకాలంగా ఎన్నో త్యాగాలు చేశాను. ఒక సన్యాసిలా జీవిస్తూ నా దృష్టి అంతా పరీక్ష మీదే పెట్టాను అని ఆయన వెల్లడించారు. అయినా అర్హత మార్కులకు 34 పాయింట్లు తగ్గడంతో లియాంగ్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. ఫలితాలకు ముందే తనకు తగిన స్కోర్ రాదని లియాంగ్‌కు అనిపించిందట. తాను అనుకున్న విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు ఎన్నిసార్లైనా ప్రయత్నిస్తానని గట్టిగా చెప్పే ఆయన ఈ సారి మాత్రం నమ్మకం కోల్పోయినట్లు కనిపించారు. మెరుగవుతానని నమ్మకం లేనప్పుడు మళ్లీ మళ్లీ ప్రయత్నించడంలో అర్థం లేదు. వచ్చే ఏడాది ఈ పరీక్ష రాస్తానో లేదో చెప్పడం కష్టం. అయితే గావోకావోకు సిద్ధం కాకుండా ఉండే పరిస్థితిని నేను ఊహించలేదు. అది నాకెంతో బాధకలిగించే విషయం అని లియాంగ్ వెల్లడించారు. అయితే ఆయన ప్రయత్నాలను కొందరు పబ్లిక్ స్టంట్ అని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించిన ఆయన ప్రస్తుతం కాస్త నిరాశలోకి వెళ్లిపోయారు.

# ఆలయాల్లో భక్తులకు డ్రెస్‌కోడ్ ఇప్పటికే 130 చోట్ల అమల్లోకి



**ముంబయి, జూన్26:** మహారాష్ట్రలో పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లేవారికి సూచన! ఇక నుంచి వస్త్రధారణపై దృష్టి సారించుకోవాల్సి ఉంది. ఎందుకంటే దైవదర్శన సందర్భంగా భక్తులకు సరైన వస్త్రధారణ నిబంధనలు అమలు చేసే దిశగా ఆలయాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రార్థనా స్థలాల పవిత్రతను కాపాడుకునేందుకు మహారాష్ట్ర మందిర్ మహాసంఘ్ ఈ మేరకు విస్తృత ప్రచారం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 130కి పైగా ఆలయాలు ఈ డ్రెస్‌కోడ్‌ను అమలు చేస్తున్నాయి. దీంతోపాటు పుణ్యక్షేత్రాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల విక్రయాలపై నిషేధం విధించాలని మహాసంఘ్ కోరుతోంది. ఈ సంఘంలో ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు, పూజారులు, న్యాయవాదులు, కార్యకర్తలు ఉన్నారు. ప్రజలకు దేవుళ్లను దూరం చేయడం మా ఉద్దేశం కాదు. అయితే కొంతమంది సోషల్‌మీడియా పాపులారిటీకోసం సరైన వస్త్రధారణ లేకుండా ఆలయాలకు వచ్చి వీడియోలు చేస్తున్నారు. ఏ ప్రార్థనా స్థలం అయినా పవిత్రతను కాపాడుకోవాలి. ఈ నేపథ్యంలో ఆలయాల సందర్శన సమయంలో ఎటువంటి వస్త్రాలు ధరించకూడదనే దానిపై దృష్టి సారిస్తున్నాం. రివీలింగ్, షార్ట్ ఫిట్టింగ్ లేదా బిగుతుగా ఉండే వస్త్రాలు, చిరిగిపోయిన దుస్తులు వంటివి ఇందులో వస్తాయి. ప్యాంటు, చొక్కాల వంటివాటిపై ఎలాంటి అభ్యంతరాలు లేదు అని మహాసంఘ్ సమన్వయకర్త సునీల్ తెలిపారు. ఏడాది చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఆలయాలు దీన్ని అమలు చేస్తాయని చెప్పారు. ఆచార, సంప్రదాయాల ప్రకారం జంతుబలులు మినహాయించి, దేవాలయాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల వాణిజ్య అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

# భర్త ఆస్తిలో భార్యకూ సమాన వాక్కు మద్రాస్ హైకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** కుటుం బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే ఒత్తిడిలేకుండా భర్త బయటకు వెళ్లి పనిచేయగలడని, అంటే భర్త సంపాదనకు పరోక్షంగా భార్య సహకరిస్తుందని మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల భర్త సంపాదించిన ప్రతీ ఆస్తిలోనూ భార్యకు సమాన వాటా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు భర్త పేరుమీద ఉన్న ఆస్తుల్లో సమాన వాటా కోరుతూ కోర్టును ఆశ్రయించిన ఓ మహిళకు అనుకూలంగా జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. తీర్పులో భాగంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో కుటుంబవ్యవస్థలో భార్యల భాగస్వామ్యాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గుర్తించే చట్టం లేదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ ఆస్తులు సంపాదించడానికి భర్త పడే కష్టంలో భార్య పరోక్షంగా సహరిస్తుందని చెప్పారు. ఇంటి పనులు, ఇంట్లో వాళ్ల బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే భర్త ఒత్తిడి లేకుండా పనిచేయగలడని అన్నారు. ఇంటి బాధ్యతల ఒత్తిడిలేకుండా చేస్తూ భర్త సంపాదనలో పరోక్షంగా భార్య కూడా భాగస్వామ్యం అవుతోందని వివరించారు. ఈ విషయంలో చట్టాలు లేకున్నా భార్య కష్టాన్ని ఈ కోర్టు గుర్తిస్తోందని జస్టిస్ కృష్ణన్ రామసామి చెప్పారు. దశాబ్దాల పాటు కుటుంబాన్ని, పిలలను జాగ్రత్తగా చూసుకుంటూ గడిపినా తన సొంతమంటూ చెప్పుకోవడానికి భార్యకు ఏమీ మిగలదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమం కోసం భార్యాభర్తలు ఇద్దరూ సమానంగా కష్టపడతారని, ఆస్తుల సంపాదనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇద్దరి శ్రమా ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో మరణించిన భర్త పేరుతో ఉన్న ఆస్తుల్లో భార్యకూ సమాన వాటా ఇవ్వాలని జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. అమ్మాళ్ అనే గృహిణి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

# బిజెపి సీనియర్ నేత దూబే కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశ రాజకీయాల్లో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు హరిద్వార్ దూబే( 73) తుది శ్వాస విడిచారు. అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ ఢిల్లీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో సోమ వారం తెల్ల వారు జామున కన్ను మూశారు.



వివ రాల్లోకి వెళితే దూబే ఆరోగ్యం క్షీణించ డంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. అయితే దూబే క్షేమంగా ఉన్నారని ఆయన కుమారుడు ప్రన్సు దూబే తెలిపారు. కాగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో కొంతసేపటికి శ్వాస ఆగిపోయిందని తెలిపారు. ఆయన మృతికి బిజెపి నేతలు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఇక హారద్వారా దూబే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. దూబే 2020లో రాజ్యసభ సభ్యుడు అయ్యారు. కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. హార్ద్వార్ దూబేకి కుమారుడు ప్రన్సు దూబే, కోడలు ఊర్వశి, కుమార్తె డాక్టర్ కృత్యా దూబే ఉన్నారు. ఆయన సోదరుడు గామా దూమే కూడా బిజెపి సీనియర్ నేత కావడం విశేషం.

# హిమాచల్‌లో చిక్కుకుపోయిన పర్యాటకులు!

**సిమ్లా, జూన్ 26:** నైరుతి రుతుపవనాల విస్తరణతో ఆయా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ మండీ జిల్లాలోని బాగీపుల్ ప్రాంతంలో ఆకస్మిక వరదల్లో దాదాపు 200 మందికిపైగా పర్యాటకులు, స్థానికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు కుల్లు-మండీ జాతీయ రహదారిపై అనేక చోట్ల కొండచరియలు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామాండ్ ప్రాంతంలో 25-30 వాహనాలు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. మరో 5 రోజుల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అస్సోంలో ఇప్పటికే 15 జిల్లాల్లో 2.72 లక్షల మంది వరదల్లోనే ఉన్నారు. ముంబై సహ మహారాష్ట్ర తీర ప్రాంతంలో రాగల 48 గంటల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఒడిశా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హరియాణా, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వర్షాల సంబంధిత ఘటనల్లో నలుగురు మృతి చెందినట్లు



అధికారులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో శిథిలాల కింద చిక్కుకుని ఒకరు మృతి చెందారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్' జారీ అయింది. వాతావరణ సమాచారం తెలుసుకున్నాకే ముందుకెళ్లాలని' చార్‌ధామ్) యాత్రికులకు సిఎం పుష్కర్‌సింగ్ ధామీ సూచనలు చేశారు.

# రెండు విమానాల్లో చైనాకు న్యూజిలాండ్ ప్రధాని రిపేర్ల సమస్యరాకుండా స్టాండ్‌బై సిద్ధం



**వెల్లింగ్టన్,జూన్ 26:** న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి తన చైనా పర్యటనకోసం రెండు బోయింగ్ విమానాలు వెంట తీసుకెళ్లాడు. మొదటి విమానంలో తాను తన ప్రతినిధి బృందంతోపాటు ప్రయాణిస్తుంటే రెండోది ప్రమాదవశాత్తూ తన విమానానికి రిపేర్లువస్తే రెండో విమానంలో వెళ్లేం దుకని ముందుజాగ్రత్తగా తీసుకెళ్లాడు. న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి క్రిస్ హిప్కిన్స్ రాయల్‌న్యూజిలాండ్ ఎయిర్ ఫోర్స్ బోయింగ్ 757లో ఒక ప్రతినిధి బృందంతో చైనాకు బయలుదేరి వెళ్లాడు. చైనాతో తన వాణిజ్యమార్కెట్‌ను పటిష్టం చేసుకునేదిశగా ఒప్పందాలకోసం వెళ్లినట్లు తేలింది. అయితే వెళుతూ తనతోపాటు మరో 757 బోయింగ్‌ను కూడా తీసు కెళ్లారు. మరమ్మతుల పాలయితే ఎలాంటి బ్రేక్‌డౌన్ లేకుండా సాఫీగాసాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లింగ్టన్ లోని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. వాస్తవానికి న్యూజి లాండ్‌లోని బోయింగ్ విమానాలు 30 ఏళ్లనాటివి. వీటిని 2028 లోకానీ లేదా 2030లోకానీ రీప్లేస్‌చేయాల్సి ఉంది. గతంలో కూడా ఇలాగే ప్రధానమంత్రుల విదేశీ పర్యటనల్లో బ్రేక్‌డౌన్ వస్తే వారు కమర్షియల్ విమానాల్లో గమ్యస్థానాలకు వెళ్లాల్సి వచ్చింది. గత ఏడాది అప్పటి ప్రధానమంత్రి జెసిండా ఆర్డర్న్ కూడా ఇదే సమస్యను ఎదుర్కొన్నారు. అంటా ర్కిటికాలో ఆమెప్రయాణిస్తున్న ఎయిర్ ఫోర్స్ సి130 రవాణా విమానం బ్రేక్‌డౌన్ కావడంతో ఇటలీ విమానంలో స్వదేశానికి వెళ్లారు. అంతకుముందు 2022లో ఆర్డర్న్ అమెరికా పర్యటనలో కూడా ఇదే జరిగింది. వాషింగ్టన్‌లో ఆమెప్రయాణి స్తున్న విమానం బ్రేక్‌డౌన్ కావడంతో వాణిజ్యవిమానంలో ఆమె వెళ్లాలిస వచ్చింది. గత ఏడాది రక్షణ మంత్రి పీనీ హెనారేకు సైతం ఇదే సమస్య వచ్చింది. సోలోమన్ దీవుల్లో బ్రేక్‌డౌన్‌రావడంతో 30 మంది ప్రతినిథిబృందంతోపాటు ఆయన వాణిజ్యవిమానసర్వీసుల్లోనే వెళ్లాల్సి వచ్చింది. 2016లో అప్పటి ప్రధాని జాన్‌కీ కూడా ఆస్ట్రేలియాలోని టౌన్స్ విల్లేలో చిక్కుకుపోయారు. భారత్‌కు వస్తున్న ఆయనతో ప్రతినిధిబృందం ఉన్న విమానం మరమ్మతుల పాలయింది. దీనితో న్యూజిలాండ్ ఎయిర్‌ఫోర్స్ మరో విమానాన్ని పంపించింది. జాన్‌కీబృందం తమ పర్యటనను ఒక్కరోజుకే కుదించుకోవాల్సి వచ్చింది.

ప్రస్తుత ప్రధాని హిప్కిన్స్ ప్రతినిది మాట్లాడుతూ రెండో విమానం ఇపుడు ఆస్ట్రేలియాలోని డార్విన్‌కువెళుతుందని, తిరుగు ప్రయా ణంలో సమస్యలు రాకుండా ఉండేందుకు స్టాండ్‌బైగా పనిచేస్తుందని స్పష్టంచేసారు.

# డెలివరీ ఏజెంట్ నుంచి రెండు లక్షల సొమ్ము చోరీ
## టన్నెల్ టర్నింగ్‌పాయింట్‌లో కారు అడ్డగించి తస్కరించిన దొంగలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పాయింట్‌బ్లాంక్‌లో గన్‌పెట్టి కారులో వెళుతున్న ఒక డెలివరీ ఏజెంట్ ఆతడి సహాయకుడినుంచి దుండగులు రెండులక్షలు దోచుకునిపోయాయరు. ప్రగతిమైదాన్ టన్నెల్‌లో జరిగిన ఈసంఘటన సిసిటివి కెమేరాల్లో రికార్డయింది. ఒక బ్యాగ్‌నిండా నగదుతో ఇద్దరు వ్యక్తులు గురుగ్రామ్‌కు కారులో వెళుతున్నారని, ఇద్దరు వ్యక్తులు వీరిని గుర్తించి హెల్మెట్లు ధరించి కారును టన్నెల్‌మార్గంలోనే అడ్డగించి కారులో ఉంచిన సొమ్ములతో ఉన్న బ్యాక్‌పాక్‌ను తస్కరించుకునిపోయారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని, సిసికెమేరాలు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు దండగులు రెండు మోటారుబైక్‌లపై వచ్చారు. ఓలాక్యాబ్‌బుక్‌చేసుకున్న డెలివరీ ఏజెంట్ ఈ కారును రెండ్‌ఫోర్ట్ ప్రాంతంలో బుక్‌చేసుకుని టన్నెల్లోనుంచి రింగ్‌రోడ్డువైపునకు వచ్చింది. ఇద్దరు సాయుధ దొంగలు వెనుకభాగంనుంచి వెంటనే దిగి కారులో ఉన్న ఇద్దరివైపు పిస్టల్‌చూపించాడు. మరో వ్యక్తి వెనుకసీటులో ఉన్న క్యాష్‌బ్యాగ్‌ను తీసుకునిపోయాడు. చోరీ కేసుకింద నమోదుచేసామని, దాడికిపాల్పడినట్లు కూడా మరో అభియోగం నమోదుచేసారు. నగరం నడిబొడ్డున ఈ చోరీ జరగడంపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశరాజధానిలో శాంతిభద్రతలపరిస్థితిపై లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాను ఆయన ధనుమాడారు. ఎల్జీ వెంటనే దిగిపోవాలని, ఢిల్లీలో శాంతిభద్రతలు మెరుగుపరిచే మరొకరికి స్థానం కల్పించాలని, ఢిల్లీప్రజలను రక్షించగలిగే లెఫ్టినెంట్




గవర్నర్ కావాలని ఆయన సూచించారు. కేంద్రానికి చేతకాకపోతే తమకు అప్పగించాలని, శాంతిభద్రతలు మేంచూసుకుంటామని కేజ్రీవాల్ ఎద్దేవాచేసారు. పోలీసుల వివరాలప్రకారం 1.5 కిలోమీటర్ల పొడవున్న ఈ టన్నెల్‌లో 16 మంది సెక్యూరిటీ సిబ్బందిపనిచేస్తున్నారని, సారాయికాలే ఖాన్‌నుంచి నోయిడాను ఈ టన్నెల్ కలుపుతుందని, ప్రవేశద్వారం, బయటకువెళ్లే మార్గాల్లో సెక్యూరిటీ గార్డులు ఉంటారన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 47

**హైదరాబాద్,జూన్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన బాధితుల సంఖ్య 4,49,93,999కు చేరిం దని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 60,441 మంది కోలుకోగా 1655 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్రం ప్రకటించింది.

# పుతిన్‌తో జాగ్రత్త - తెరిచిన కిటికీల వద్ద ఉండొద్దు



## ప్రిగోజిన్‌కు సిఐఎ హెచ్చరిక

**మాస్కో,జూన్26:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు ప్రకటించిన వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌కు ముప్పు పొంచి ఉందని అమెరికా నిఘా సంస్థ సిఐఎ చీఫ్ డేవిడ్ పేట్రాయస్ హెచ్చరించారు. ముఖ్యంగా తెరిచిన కిటీకిల వద్ద ప్రిగోజిన్ చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. గతంలో పుతిన్ విరోధులు చాలా మంది ఇలా తెరిచిన కిటికీల్లో నుంచి కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాలో పరిణామాలపై డేవిడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రిగోజిన్ ఆవేశంలో రష్యా సైన్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆ తర్వాత వెనక్కి తగ్గాడు. అతడి ప్రాణాలను కాపాడుకొన్నాడు. కానీ, వాగ్నర్ గ్రూప్‌ను పోగొట్టుకొన్నాడు. అతడు ఇప్పుడు వెళుతున్న బెలారస్‌లో కొత్త పరిసరాల్లో తెరుచుకుని ఉన్న కిటికీల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. గతేడాది ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 24 నాటి నుంచి డిసెంబర్ వరకు రష్యాకు చెందని 19 మంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక వీరి మృతికి కారణాలు తెలియరాలేదు. కొందరు కుటుంబసభ్యులతో సహా మరణించారు. రష్యా అధికారులు వీటిని ఆత్మహత్యలు, ప్రమాదాలుగా చెబుతున్నారు. క్రెమ్లిన్‌కు ఎదురు నిలిచిన వారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సోవియట్, రష్యా చరిత్రలో చాలా చోటు చేసుకున్నాయి. చాలా సందర్భాల్లో కిటికీల్లోంచి దూకి చనిపోయిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని ఉద్దేశించే సిఐఎ చీఫ్ డేవిడ్ వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌ను హెచ్చరించారు. తిరుగుబాటు చేసిన నేతను పుతిన్ అంత సులభంగా వదలరని, బెలారస్‌లోనే మట్టుబెట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని రష్యా పరిణామాలను గమనిస్తున్న సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు.

# హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు.. వ్యక్తి మృతి

**లండన్, జూన్ 26:** హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు చెలరేగి అమాంతం కిందపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. బ్రిటన్‌లోని వోర్సెస్టర్‌షైర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, అధికారులు తెలిపిన ప్రకారం, ఆదివారం ఉదయం 6.20 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా ఆకాశంలో ఒక భారీ హాట్‌ఎయిర్ బెలూన్ మండుతూ వేగంగా కిందకి పడి పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు.



అయితే అప్పటికే బెలూన్‌లో ఉన్న పైలట్‌కి తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై దర్యాప్తు చేపడుతామని అధికారులు తెలిపారు. ఆదివారం ఆకాశంలో చాలా బెలూన్లు కనిపించాయని అందులో ఒకటి మంటలతో కింద పడిందని అక్కడి స్థానికులు తెలిపారు. అయితే ఈ ప్రమా దం జరిగిన ఏడు మైళ్ల దూరంలో శుక్రవారం, శనివారాల్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరిగింది. ప్రమాదానికి గురైన బెలూన్‌కి, పండగకి సంబంధం లేదని ఈవెంట్ ప్రతినిధి తెలిపారు. యుకే సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకారం, 2014-2018 మధ్య 10 హాట్ ఎయిర్ బెలూన్ ప్రమాదాలు జరిగాయి.

# మహిళా డ్రైవర్‌కు నటుడు కమల్‌హాసన్ కారు గిఫ్ట్


**చెన్నై, జూన్26:** డిఎంకె ఎంపి కనిమొళి ఇటీవల కోవైలో పర్యటించిన సందర్భంగా ఓ మహిళా డ్రైవర్ బస్‌లో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో బస్సు కండక్టర్ ఎంపికి టికెట్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఆ మహిళా డ్రైవర్‌ను సదరు ట్రావెల్స్ యాజమాన్యం విధుల నుంచి తొలగించింది. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, ఎంఎన్‌ఎం పార్టీ అధినేత కమలహాసన్ స్పందించారు. ఉద్యోగం కోల్పోయిన ఆ మహిళా డ్రైవర్‌కు ఓ కారును బహుమానంగా అందచేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకుఉద్యోగిగా ఉన్న ఆమె ఇక నుంచి ఎంతో మందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కోయంబత్తూర్ తొలి మహిళా బస్‌డ్రైవర్ షర్మిళ అంశం చర్చనీయాంశం కావడం నన్నెంతో బాధించింది.



యువతకు ఆమె ఎంతో స్ఫూర్తిగా నిలిచారు. షర్మిల కేవలం డ్రైవర్‌గానే మిలిగిపోకూడదు. ఎంతో మంది షర్మిళలను సృష్టించాలనేది నా విశ్వాసం. కమల్ కల్చరల్ సెంటర్ తరఫున షర్మిలకు కారును అందచేస్తున్నాం. కేవలం క్యాబ్ సర్వీసులకే కాకుండా మరెంతో మందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ఈ కారును వినియోగించుకోవచ్చు అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. డిఎంకె నేత ఎంపి కనిమొళి ఇటీవల కొయంబత్తూర్‌లోని గాంధీపురం నుంచి పీలమేడు వరకు ప్రైవేట్ సంస్థకు చెందిన బస్సులో ప్రయాణించారు. ఈ బస్సును నడుపుతోన్న షర్మిల అనే మహిళా డ్రైవర్ ప్రతిభను మెచ్చుకుంటూ కనిమొళి ఆమెకు చేతి గడియారాన్ని బహూకరించారు. అనంతరం తాను నడిపిన బస్సులో శిక్షణలో ఉన్న మహిళా కండక్టర్ ఎంపి కనిమొళితో అనుచితంగా ప్రవర్తించిందంటూ షర్మిల తన యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అదే సమయంలో తన పాపులారిటీ కోసం బస్సులు ప్రయాణించేందుకు తరచుగా సెలబ్రిటీలను ఆహ్వానిస్తూ, ప్రయాణికులకు అసౌక్యానికి గురిచేస్తున్నట్లు ఆ కండకర్ కూడా షర్మిలపై ఫిర్యాదు చేశారట. ఇలా ఇరువురి వాదనల నేపథ్యంలో షర్మిలను ఉద్యోగం నుంచి తొలగించినట్లు యాజమాన్యం వెల్లడించటంతో ఈ విషయం చర్చనీయాంశమయింది.

# 74 మిలియన్ డాలర్ల సాయం.. ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా కొత్త ప్యాకేజీ

**సిడ్నీ, జూన్ 26:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్ కీలక ప్రకటన చేశారు. 74 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఉక్రెయిన్‌కు అందిస్తామని సోమవారం వెల్లడించింది. ఈ కొత్త ప్యాకేజీ ద్వారా 70 సైనిక వాహనాలను



ఆస్ట్రేలియా ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా రష్యాకు వ్యతిరేకంగా పోరాడేందుకు 28 ఎం113 సాయుధ వాహనాలు, 14 ప్రత్యేక ఆపరేషన్ వాహనాలు, 28 మీడియ ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలను అందించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ‘రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్ విజయం సాధించాలని ఆస్ట్రేలియా కోరుకుంటోంది. రష్యా చర్యలను ఖండించడానికి ఉక్రెయిన్‌కు సహాయం చేయాలనే మా సంకల్పం స్థిరంగా ఉంటుంది’ అని ప్రధాన అల్బనీస్ వివరించారు.

అదేవిధంగా ఆస్ట్రేలియా ఉక్రెయిన్ నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులకు డ్యూటీ ఫ్రీ యాక్సెస్‌ను మరో 12 నెలలు పొడిగించనున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# 69 కోట్లు దాటిన ప్రపంచ కరోనా బాధితులు
## 69.94 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా,జూన్ 26: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 69.08 కోట్లకుపైగా బాధితులున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. అంతేకాకుండా చికిత్స పొం దుతూ మొత్తం 68.94 లక్షలమందిచనిపోయారు. అంటే సుమారుగా 69 లక్షలమందివరకూ చని పోయినట్లు అంచనా. మరో 37,369 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా చూస్తే 66.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.యూరోప్ దేశాల్లో మొత్తం 24.96 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.65 లక్షలమందిచనిపోయారు. మరో 5547 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 18.56 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. అమెరికాల్లో 12.69 కోట్లకుపైగా బాధితులు వారిలో 16.36 లక్షల మంది చనిపోయారు.


# మదురై ఆలయ ఉత్సవంలో ఘర్షణలు
## ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యేతోపాటు మరో ఐదుగురు అరెస్టు



**మదురై, జూన్ 26:** తమిళనాడులోని కరువానుర్ లో మదురై ఆలయం ఉత్సవం సందర్భంగా ఓ గ్రూప్ ఘర్షణకు సంబంధించి ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యే పి.పొన్నంబాలం, మరో ఐదుగురిని మదురై జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలంతోపాటు ఆయన ఇద్దరు కుమారులు తిరు చిత్రంబాలం, తిల్లయింబాలంపై దుర్భాష లాడడం, బెదరింపులకు పాల్పడడమే కాకుండా దాడి చేసారన్న అభియోగంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పొన్నంబాలం 2001లో సమయనల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన సంగతి విదితమే. పరయ్ కరుప్పు అయన్నార్ ఆలయ ఉత్సవంలో పొన్నంబాలం అల్లుడు పళనికుమార్‌కు ఆలయ మర్యాదలు జరగలేదు అదే సమయంలో తిరుపతి అనే వ్యక్తితోపాటు డిఎంకె కార్యకర్త మద్దతుదారుడైన వేల్‌మురుగన్‌కు సన్మానం జరిగిన విషయంలో జరిగిన ఘర్షణ విషయమై ఈ నెల 22న విడివిడిగా కేసులు నమోదయ్యాయి. ఈ ఘర్షణల పర్యవసానంగా రెండు రోజుల తర్వాత అంటే ఈ నెల 24వ తేదీ రాత్రి సాయుధ ముష్కరులు పొన న్నంబాలం వాహనాన్ని తగలబెట్టడమే కాకుండా ఆయన నివాసలంలోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలం కోడలు వసంత కోకిల ఫిర్యాదు మేరకు ఎం.చత్రపట్టి పోలీ సులు.. వేల్‌మురుగన్ సహా 15 మందిపై విధ్వం సం, వాహనాన్ని తగలబెట్టడం, దుర్భాష లాడుతూ బెదిరించినందుకు కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా, వేల్‌మురుగన్‌తోపాటు ఆయన ఇద్దరు బంధువులు సెంథామిలన్, రాజమోషన్‌లను కూడ పోలీసులు అరెస్టు చేశారు.

# డబ్బుల్లేవని రూ.100నోటు ఇచ్చివెళ్లిన దొంగలు సిసికెమెరాల సాయంతో పట్టుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** రోడ్డుపై నడిచివెళుతున్న ఓజంటను బెదిరించి దొంగతనంచేయబోయిన దుండగులకు వారివద్ద కేవలం 20 రూపాయలు మాత్రమే ఉందని తెలుసుకుని అసహనం ప్రదర్శించారు. అయితే వారిలో మానవత్వం వెల్లివిరిసి ఇద్దరిలో ఒకరు వారికి వందరూపాయల నోటు ఇచ్చి మరీ ఉడాయించారు. ఢిల్లీలోని షాద్రా ప్రాంతంలో ఇద్దరు దుండగులు హెల్మెట్లు ధరించి అటుగావెళుతున్న ఒక జంటను నిలిపి సొమ్ములు గుంజాలని బెదిరించారు. అయితే వారివద్ద ఏమీ లేదని తెలుసుకుని వారిలో ఒకడు ఆయువకుడికి వందరూపాయలు ఇచ్చాడు. ఈ జంట తర్వాత పోలీసులకు ఆ 100 రూపాయలనోటును ఇచ్చేసింది.



అయితేపోలీసులు మాత్రం ఈ టూవీలర్‌పై వచ్చిన ఇద్దరినీ సిసికెమేరాలసాయంతో పట్టుకున్నారు. 200కుపైగా సిసికెమేరాలను పరిశీలించారు. మొత్తం 30 సెల్‌ఫోన్లు వారినుంచి స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిలో ఒరు జిఎస్‌టి సంస్థలో పనిచేస్తున్న దేవ్ వర్మగాను, ప్రైవేటు కంపెనీలోపనిచేస్తున్న హార్ష్‌రాజ్‌పుత్‌గా గుర్తించారు. యూట్యూబ్ విడియోలను చూసి ప్రభావితులై తాము కూడా గ్యాంగ్‌స్టర్ నీరజ్ బావానా గ్యాంగ్‌లో చేరాలని ఈపనులకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# నవ సమాజ నిర్మాత మన పివి

## రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు



మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్థిక సంస్కరణలతోపాటు సామాజిక అంతరాలు, అసమానతలు లేని సమాజం కోసం ఏ పదవిలో ఉన్నా కృషి చేసిన పివి నరసింహారావు పాలనారంగాల వారికి ఆదర్శప్రాయులని తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో దశాబ్దిపూర్వ మహనీయుల యాది కార్యక్రమంలో భాగంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి.నర్సింహారావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళా విఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం దేవీప్రసాదరావు మాట్లా డుతూ పీవీ ఏ పదవిలో ఉన్నా, ఏ వ్యవహారశైలిలో ఉన్నా, ఏది మాట్లాడిన పివి ముద్ర స్పష్టంగా గోచరించే వ్యక్తిత్వం ఆయనది అన్నారు. ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణలు, మరెన్నో నిర్ణయాలు, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీవీ దేశానికి అందించిన విశిష్ట సేవలను గొప్పగా తలుచుకునే విధంగా, చరస్మరణీయంగా నిలిచే విధంగా శత జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు.

తెలంగాణ కోహినూర్ వజ్రమ్ పీవీ.నర్సింహారావు అని అన్నారు. బహుభాషావేత్తగా, రచయితగా, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జడ్జ్ కాశీవిశ్వేశ్వరరావు, ధర్మపురి సంస్కృతి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా తదితరులు పాల్గొన్నారు. పివి ప్రణాళికలే దేశంలో నేటికీ ఆదర్శంగా నిలబడడం ఆయనలోని దార్శనికతకు నిలువుటద్దం అని అన్నారు. నిబద్ధత, నిజాయితీపరుడుగా, బహుభాషాకోవిదుడుగా, సమసమాజ స్థాపకుడిగా చరిత్రపుటలలో సువర్ణ అధ్యాయాన్ని లిఃంచికున్న మహోన్నతుడు పివి అని శ్లాఘించారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### గురునానక్ వర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాం డ్ చేసింది. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడి చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని.. కేసులన బేషరతుగా ఎత్తేయా లని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చిన విద్యార్థులు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే.. పోరాటానికి సిద్ధం కావాలని నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన కలెక్టరేట్ల ముట్టడిలో హైదరాబాద్, మేడ్చల్, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, రంగారెడ్డి, నల్గొండ, భూపాలపల్లి, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో పోలీసులు అత్యుత్సాహం చూపి అక్రమంగా అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్లలో నిర్బందించడాన్ని తీవ్రంగా ఖండించారు. గురునానక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్న రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు సిబ్బందితో డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులు కూడా వున్నారు

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసులు

### డిజిపి అంజనీకుమార్ అభినందన

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** నగరంలోని గచ్చిబౌలిలో ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ర్ట పో లీసు విభాగం 11 పతకాలను కైవసం చేసుకుంది. ఇందులో నాలుగు బంగారు, ఐదు వెండి, రెండు కంచు పతకాలు వున్నాయి. రాచకొండ ఐటి, కమ్యూనికేషన్స్ విభా గం ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమార్ 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో పాటు పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కంచు పతకం అందుకున్నారు. సిటీ సిఎస్‌డబ్ల్యు ఇన్‌స్పెక్టర్ శంకర్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో పాటు 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో రజత పతకం అందుకున్నారు. జగిత్యాల్ జిల్లా సాయుధ బలగం ఆర్ఐ సైదులు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకం అందుకున్నారు. కామారెడ్డి జిల్లా సాయుధ బ లగం కానిస్టేబుల్ రాజ్‌కుమార్ 50 మీటర్ల ఓపెన్ సింగిల్ రైఫిల్ విభాగంలో బంగారు పతకం అందుకున్నారు. మంచిర్యాలలోని 13వ టిఎస్ఎస్‌పి బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ విభాగంలో రజత పతకంతో పాటు 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో కంచు పతకం అందుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా పోలీసు విభాగం మహిళా కానిస్టేబుల్ స్రవంతి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించారు. కొండాపూర్‌లోని ఎనిమిదవ టిఎస్ఎస్ పి బెటాలియన్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ 50 మీటర్ల 3పి ఈవెంట్ విభాగంలో రజత పతకం అందుకున్నారు. నిజామాబాద్ సాయుధ బలగం మహిళా కానిస్టేబుల్ మాధవి 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ విభాగంలో రజత పతకం సాధించారు. కాగా తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు సిబ్బందిని డిజిపి అంజనీ కుమార్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో పోలీసు శాఖకు మరిన్ని పతకాలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, మల్టీ జోన్ ఐజి షా నవాజ్ ఖాసీం, శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి, పర్సనల్ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి, పి అండ్ ఎల్ ఐజి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌పిలుగా పదోన్నతులు పొందిన అధికారులకు డిజిపి అభినందన

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో మూడు రోజుల క్రితం డిఎస్‌పిలుగా పదోన్నతులు పొందిన 141 మంది అధికారులను డిజిపి అంజనీ కుమార్ అభినందించారు. సోమవారం డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పదోన్నతులు అందుకున్న వారంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడిన అంజనీ కుమార్ పదోన్నతులు పోలీసు అధికారుల బాధ్యతలను పెంచుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల చివరి రోజున వీరందరికి పదో న్నతులు రావడం గురించి డిజిపి మాట్లాడుతూ పోలీసు శాఖ లో మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతులు అందుకున్న వారు కొత్త కొలువు ల్లో మరింత కష్టపడి పనిచేసి, పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, సి ఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, మల్టీ జోన్ ఐజి షా నవాజ్ ఖాసీం, శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి, పర్సనల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి, పిఅండ్ఎల్ ఐజి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు ఎంసెట్ కౌన్సెలింగ్‌కు 36,747 మంది దరఖాస్తు

### రేపటి నుంచి జూలై 8 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌ను సోమవారం నుంచి ప్రారంభమైంది. మొదటిరోజు 36,747 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. జూన్ 28 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తోపాటు.. వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్లు సాంకేతిక విద్యాశాఖ కమి షనర్, అడ్మిషన్ల కమిటీ కన్వీనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ వారం నుంచి ప్రారంభమైన ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసు కోవడాన్ని జులై 5 వరకు అవకాశం కల్పించారు. అలాగే ఈ నెల 28 నుంచి జూలై 8 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశమిచ్చారు. 12న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 28 నుంచి జూలై 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 12న మొదటివిడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నట్లు ఇప్పటికే జారీ చేసిన షెడ్యూల్‌లో జారీ చేశారు.

**125 ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపు: జెఎన్‌టియు రిజిస్ట్రార్**

రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం వరకు 125 కాలేజీలకు 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తిచేసినట్టు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ తెలిపారు. మిగిలిన కాలేజీలకు సంబంధించిన అనుబంధగుర్తింపు ప్రక్రియ కొన సాగుతోందని.. ఒకటి, రెండు రోజుల్లో మరికొన్ని కాలేజీలకు గుర్తింపు ప్రక్రియ పూర్తవు తుందని తెలిపారు. రాష్ట్రంలో 280 వరకు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. గత యేడాది సుమారు 270కిపైగా కాలేజీలకు గుర్తింపు ఉన్నది. రేపటి(జూన్ 28) నుంచి ఎంసెట్‌లో కాలేజీల్లో సీట్ల కోసం విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. కాలేజీలకు గుర్తింపు ఉండి.. వాటిలో ఏయే కోర్సులకు గుర్తింపు ఉందో చూసుకొని నచ్చిన.. ఇష్టమైన కోర్సుల్లో విద్యార్థులకు వెబ్‌ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది.

## పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే

# ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి

### ఎంపి ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ సత్యం, ఎర్ర సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జనాభా ప్రాతిదికగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాధి రాష్ట్రాలకే లబ్ది జరుగుతుందని..అప్పుడు దక్షిణాధి రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గుతుందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం అధ్యక్షతన కాచిగూడలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనపై కేంద్రప్రభుత్వం కుట్ర అనేఅంశంపై సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ బిజెపి కర్నాటకలో ఓడిపోయిన తర్వాత దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ నియోజకవర్గాల విభజన చేయాలనే కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. దేశాన్ని ప్రాంతాల వారీగా రాజకీయ విభజన చేసి వచ్చే ఎన్నికల్లో ఉత్తరాధిన విజయం సాధించే లక్ష్యంతో అడుగులు వేస్తుందన్నారు. దాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రధాని మోదీ మీడియాకు లీకుల్ని విడుదల చేసి ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. దేశానికి అధిక ఆదాయాన్ని అందిస్తున్న దక్షిణాధి రాష్ట్రాలకు చట్టసభల్లో సరైన ప్రాధాన్యత ఇవ్వకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే 524 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయని కేంద్రం పార్లమెంట్ స్థానాలు పెంచాలనుకుంటే పునర్విభజన చట్టంలో మార్పులు చేసి రాష్ట్రాలను యూనిట్‌గా తీసుకుని 20శాతంకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి తమ సీట్లు కాపాడుకోవడం కోసం, బిసిలను రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బిసిలకు అన్యాయం చేస్తే ఎవరినీ వదిలిపెట్టమని, మేమెంతో మాకంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రసత్యనారాయణ, సుధాకర్, రామకృష్ణ, సురేష్, పండరీనాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ ప్రకారమే బిసి గురుకులాల్లో సీట్ల భర్తీ

### మధ్యవర్తులను నమ్మొద్దు

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకులాల్లోని సీట్లను మెరిట్ ప్రకారమే భర్తీ చేస్తామని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లోని 5వ, 6వ, 7వ, 8వ తరగతుల్లో, ఇంటర్మీడియట్‌లో, డిగ్రీ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే ప్రవేశాలను నిర్వహిస్తున్నామని మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. మెరిట్ ప్రకారం మొదటి విడత, రెండవ విడత, మూడవ విడత ప్రవేశాలు ముగిసిన తరువాత ఇంకా ఏమైనా ఖాళీలు ఉన్నట్లయితే ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సీట్లను కేటాయించబడుతుందన్నారు. ఎంట్రన్స్ రాసి మెరిట్ రాని, ప్రవేశ పరీక్ష రాయని వారు సీట్ల కోసం ఆఫీస్ చుట్టూ, స్కూల్స్ చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. సీటు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పినా మధ్యవర్తులను నమ్మవద్దని మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. సీట్లు ఇప్పిస్తామని తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేసే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్లయ్య భట్టు హెచ్చరించారు.

# మళ్లీ బిసిలను మోసగిస్తే సహించేది లేదు

### జూలై 15న హైదరాబాద్‌లో 'బిసిల రాజకీయ ప్లీనరీ'

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానంపై చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటించడానికి జూలై 15న ఎల్బీనగర్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో పదివేలమంది బిసి ప్రతినిధులతో 'బిసిల రాజకీయ ప్లీనరీ' నిర్వహించాలని నిర్ణయించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు బైరి రవికృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, మహిళా అధ్యక్షురాలు బి.మణిమంజరిలతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు, సంక్షేమపథకాలతో ఎబిసి డిక్లరేషన్ "పేరుతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయపార్టీలు బిసిలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. బిసిలు రాయితీలతో రాజీపడకుండా ,రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సిఎం పీఠమే ఎజెండాగా రాజకీయ ఉద్యమాన్ని మొదలు పెడతామని, బిసిలను మోసం చేసే పార్టీలను ఎండగట్టి ,వచ్చే ఎన్నికల్లో వారిని ఓడించడానికి అలాగే బిసిల్లో రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈప్లీనరీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్లీనరీలో విస్తృతంగా చర్చించి అవసరమైతే బిసిలకు కూడా ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను రూపొందిస్తామన్నారు. బిసిల రాజకీయ సంఘటిత శక్తిని చాటి 2023 ఎన్నికల్లో బిసి ఎజెండాగా జరగడానికి, బిసిలు ఆశించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగడానికి ఈప్లీనరీ ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ఈప్లీనరీలో వేలాదిమంది పాల్గొని విజయంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సింగం నగేష్‌గౌడ్, పానుగంటి విజయ్‌కుమార్‌గౌడ్, ఎన్నాం ప్రకాశ్,మాదేశీ రాజేందర్, సిద్ధాంతం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు యువత దూరంగా వుండాలని హోం మం త్రి మహమూద్ అలీ కోరారు. దేశాన్ని పీడిస్తున్న అనేక సమస్యల్లో మాదకద్రవ్యాలు కూడా ఒకటని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు సర్కారీ విభాగాలు చేస్తున్న కృషి అభినందనీయంగా వున్నాయని, ఇదే సమయ ంలో అన్ని వర్గాల వారు ఈ విషయంలో సహకరిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. యూసుఫ్‌గూడలోని టిఎస్ఎస్‌పి ఒకటవ బెటాలియన్ శౌర్య భవనంలో సోమవారం సాయంత్రం మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాంటి నార్కోటిక్ బ్యూరో నిర్వహించిన ముగింపు సదస్సులో హోం మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాంటి నార్కోటిక్ బ్యూరో మూడు రోజులుగా నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిం చడం తెలిసిందే. ముగింపు కార్యక్రమం జోర్‌దార్‌గా జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన విద్యార్థులను, యువతను ఉద్దేశించి హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ పోలీసు దేశంలోనే మొదటి స్థానంలో వుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు లేకుండా చూడడంలో పోలీసులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో దీనిపై యువతలో, విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యాంటి నార్కోటిక్ బ్యూరో చేబట్టిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు వుందని ఆయన అన్నారు. యువత చిత్తశుద్ధితో సంకల్ప బలంతో మంచి ఆశయాలతో ముందుకు సాగాలని, అప్పుడే దేనినైనా సాధించ గలరని హోం మంత్రి అన్నారు.

కాలేజిలతో విద్యార్థులకు కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు మత్తు పదార్థాలను అలవాటు చేస్తూ వారిని కూడా స్మగ్లర్లుగా మారుస్తున్నారని, ఈ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు వారి కుటుంబాల్లోనూ విషాదం నింపుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం గొప్ప స్థానాల్లో వున్న వారంతా ఒకప్పుడు కష్టపడ్డారని, ఈ విషయాన్ని యువత గుర్తుంచుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండి తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని హోం మంత్రి కోరారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగానే వున్నా వీటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం వుందని ఆయ న చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ప్రతీ రంగంలో ఎంతో మంది అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. కేవలం కొందరు మాత్రమే చెడు మార్గంలో వెళుతున్నారని ఆయన తెలిపారు. వీరు కూడా ఈ మార్గాన్ని విడనాడితే మరింత మెరుగైన పరి స్థితులు వుంటాయని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా 11 కోట్ల మంది వరకు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు నివేదికలు చెబుతున్నాయని, ఇది నిజంగా తీవ్ర మైన విషయమని ఆయన అన్నారు. చెడు స్నేహాలు చేసి ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని యువతకు డిజిపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో యిన్ కృతి శెట్టితో పాటు యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్, సిటీ కొత్వాల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో స్వచ్ఛంద సంస్థల ప్రమేయం సరికాదు: ఎస్‌టియు టిఎస్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు తనిఖీల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనమని ఎస్టీయూ టీఎస్ మండిపడింది. ఏ ప్రభుత్వ శాఖలోలేని నూతన ఒరవడిని విద్యాశాఖలో ప్రవేశపెట్టడం అత్యుత్సాహం చూపడమే అవుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి విమర్శించారు. స్వచ్ఛంద సంస్థల సేవలను పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు, విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సమకూర్చడంలో వినియోగించుకోవాలే తప్ప.. ఇలా అకడమిక్ వ్యవహారాల్లో వారిపెత్తనం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

## మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా

### నల్గొండ, కామారెడ్డి, నర్సంపేటలోని ప్రభుత్వ కాలేజీలకు అటానమస్ హోదా

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మరో మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా వచ్చింది. మూడు కాలేజీలకు అటానమస్ హోదాను ఇస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిర్ణయం తీసుకుంది. అటానమస్ హోదా పొందిన కాలేజీల్లో నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. గతేడాది వరకు రాష్ట్రంలో 11 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా ఉండగా.. ఈ ఏడాది మరో 3 కాలేజీలకు ఆ హోదా రావడంతో మొత్తం 14 కాలేజీలకు అటానమస్ హోదా వచ్చినట్టు అయింది. అటానమస్ హోదా విషయంలో యూజీసీ కొంతకాలం క్రితం పలు మార్పులు చేసింది. యూనివర్సిటీలతో సంబంధం లేకుండా నేరుగా యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకవచ్చింది. కాలేజీని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయి, న్యాక్ ఏ గ్రేడ్ పొంది ఉంటే ఆయా కాలేజీకి అటానమస్ హోదాను కల్పించనున్నది తొలుత 10 ఏళ్ల పాటు అటానమస్ హోదా ఇవ్వనుంది. ఏదైనా కాలేజీకి 15 ఏళ్లపాటు అటానమస్ హోదా కలిగి ఉంటే శాశ్వత అటానమస్ హోదాను ఇవ్వనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### సంఘం అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల, డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సుల్తాన్‌బజార్ బడిచౌడిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 85శాతం పెన్షనర్లు సభ్యత్వం కలిగిన ఉన్నందున తమ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు నివ్వాలన్నారు. అలాగే పెన్షన్ నుంచి 1శాతం మినహాయించి పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పిం చాలన్నారు. అలాగే రెండవ పేరిజన్ కమిషన్ కమిటీని నియమించి అమలు చేయాలని .. పెండిగ్‌లో ఉన్న డిఆర్‌లు విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర సమస్యలపై సంఘం ప్రతినిధులతో ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సంఘం ఏజేఏసీలో సభ్యత్వం లేదని జేఏసీలపేరిట వచ్చే ప్రకటనలతో తమకు సంబంధం లేదన్నారు. నెలరోజుల్లో ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే వేలాదిమంది పెన్షనర్లతో రాష్ట్రరాజధానిలో ఆందోళన చేస్తామని ప్రకటించారు.

## ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన ఆర్టీసి యూనియన్‌లు



ప్రసంగిస్తున్న టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి యూనియన్‌లు ఏకమై జేఏసీ నిర్మాణం చేయడానికి ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించింది. సోమవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టిఎంయు గౌరవ అధ్యక్షుడు అశ్వధామరెడ్డి, ఎన్‌ఎంయు అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి, బిడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేశ్, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి అబ్రహాం, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి, పున్న హారికిషన్, యూనియన్ నేతలు పాల్గొన్నారు. పూర్తిస్థాయిలో జేఏసీ ఏర్పాటు చేయడానికిగాను తిరిగి 29న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించింది. కాగా ఈ సమావేశానికి గైర్హాజరు అయిన ఎంప్లాయిస్ యూనియన్(ఇయు), ఎస్‌డబ్ల్యుఎఫ్, బికెయు, టిఎంయు(థామస్‌రెడ్డి వర్గం), యూనియన్‌లు సమావేశానికి రావడానికి చివరి అవకాశం ఇవ్వాలని సమావేశం మరో అవకాశాన్ని వారికి ఇచ్చింది. ఒకవేళ ఆ యూనియన్‌లు హాజరు కాకపోయినా జేఏసీ కమిటీ వేయాలని తీర్మానించింది. కార్మిక సమస్యలు పరిష్కరించాలంటే తప్పకుండా ఆర్టీసిలోని అన్ని యూనియన్‌లు కలిసి రావాలని, ఇన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నా జేఏసీ ఏర్పాటు చేయడానికి ఇబ్బంది ఏమిటో తెలియజేయాలని నిర్ణయించింది.

## ఎపిలో వైద్య విద్యార్థి బలవన్మరణం?


### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

### హాస్టల్ గదిలో ఉరి వేసుకున్నాడంటున్న కళాశాల యాజమాన్యం

**కర్నూలు, జూన్ 26, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ఒక వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తన గదిలో ఉరివేసుకున్నాడని కళాశాల యాజమాన్యం చెబుతోంది. అయితే ఆత్మహత్య చేసుకోదగ్గ కారణాలు లేవని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గూడూరుమండలం పెంచికలపాడు గ్రామంలో విశ్వభారతి మెడికల్ కళాశాల ఉంది. ఆ కళాశాలలో లోకేష్ అనే విద్యార్థి ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున అతని గదిలో ఫ్యానుకు ఉరి వేసుకున్నారని తోటి విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి సమాచారం అందించింది. కళాశాల నిర్వాహకులు అక్కడికి చేరుకొని పరిస్థితి పర్య వేక్షించారు. తర్వాత సంబంధిత నాగలాపురం పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. ఎస్సై నాయక్ ఆధ్వర్యంలో మృతుడి గదిలో ఆధారాల కోసం వెతికారు. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఇక మృతుడి గురించి తోటి విద్యార్థులను అడగగా అతను తన చదువు తను చదువుకుంటూ చాలా మితభాషిగా ఉం డేవాడని ఎవరితోఎలాంటి వివాదాలు లేవని తేల్చి చెప్పారు. ఏటువంటి చెడు వ్యసనలు లేవు, కాలేజీలో ర్యాగింగ్ జరగలేదు, ప్రేమ వ్యవహారంలేదు, కాలేజీలో ఘర్షణలు లేవు అని తోటి స్నేహితులు చెబు తున్నారు. అలాగేఏటువంటి సూసైడ్ నోట్ కూడా గుర్తించబడలేదు. కళాశాలలో కూడా సదరు విద్యార్థికి సంబంధించి ఎలాంటి సమస్యలులేవని పోలీసులకు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ప్రేమ వ్యవ హారం కారణం అయిఉండవచ్చని అనుమానాలున్నాయి. కాగా అతని ప్రేమ కూడా కళాశాల పరిధిలో కాదని స్వంతఊర్లో అయిఉండవచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. మృతుడు నెల్లూరుజిల్లా కావలికి చెం దిన వ్యక్తి.దీంతో కావలిలోఉన్న లోకేష్ తండ్రి బ్రహ్మానందరావుకు పోలీసులకు సమాచారం అందిం చారు. అయితే సోమవారంరాత్రి వరకు వారు కర్నూలు చేరుకోలేదు. ఇదిలా ఉండగా లోకేష్ మృతికి కళాశాలలో ఎలాంటి కారణం లేవనడంపై పలు అనుమానాలు వస్తున్నాయి, ఏ కారణం లేకుండా ఎవ రూ ఆత్మహత్య చేసుకోరు. కావున ఇందులో ఎదో మర్మం ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. అదే క్రమంలో పోలీసులు కూడా అనుమానాస్పద మృతి కింది కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలు మెడికల్ కాలేజికి తరలించారు. అతని తల్లిదండ్రులు రాకపోవడంతో సోమ వారం శవపరీక్ష జరగలేదు. మంగళవారం లోకేష్ తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేశాక పోస్టుమార్టం చేయిస్తామని పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా ఈ కేసులో కీలకమైన విషయం బయటకు రాకుండా చేశారన్న అభియోగం ఉంది. అది కళాశాల యాజమాన్యం చేసిందా లేక తోటి విద్యార్థులు చేశారా.. అదీకాక మరెవరైనా చేశారా అన్న కోణంలో అనుమానాలున్నాయి.

## బాధ్యతలు చేపట్టిన రైల్వే నూతన సీనియర్ డిసిఎం

**గుంతకల్లు రైల్వే, జూన్ 26 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా నియమితులైన ఎస్.మనోజ్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, రైల్ల ట్రాన్స్ పోరేషన్, వాణిజ్య విభాగాలలో పని చేస్తున్న సంబంధిత ఉన్న తాధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఈ నెల 12న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గుంత కల్లులో సీనియర్ డిసిఎంగా పనిచే స్తున్న ప్రశాంత్‌కుమార్‌ను జోనల్ రైల్ల నిర్వహణ విభాగం ఉన్నతాధికారిగా న ఇయమించి, ఆయన స్థానంలో సికింద్రా బాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న 2012వ బ్యాచ్‌కి చెందిన డైరెక్టర్ ఐఆర్‌టిఎస్ మనోజ్‌ను బదిలీ చేశారు.



సమావేశంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసియుల్లాఖాన్ మాట్లాడుతున్న దృశ్యం

## మీరాలం ఈద్గాలో బక్రీద్ ప్రార్థనలకు ఏర్పాట్లు

### వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసియుల్లాఖాన్

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 26, ప్రభాతవార్త :** పాతబస్తీలోని చారిత్రక మీరాలం ఈద్గాలో జరగనున్న బక్రీద్ ప్రత్యేక ప్రార్ధనలకు ప్రభుత్వం అని ్న ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసియుల్లా ఖాన్ అన్నారు. సోమవారం ఆయన బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ మోజంఖాన్,ఫలక్‌నుమా ఎసిపి షేక్ జహంగీర్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులతో కలిసి చారిత్రక మీరాలం ఈద్గాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా మీరాలం ఈద్గాలో జరగనున్న ప్రత్యేక ప్రార్ధనలలో వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొననున్నారని,ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ మోజంఖాన్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తామని ప్రకటించటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్,ఫలక్‌నుమా ఎసిపి షేక్ జహంగీర్,ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్,కార్పొరేటర్ ఖాదర్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌తో పెట్టుకున్న ఏ ఒక్కరూ బాగుపడలేదు

- బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ వాఖ్యలు
- ఉప్పల్ చౌరస్తాలో రూ. 35 కోట్ల వ్యయంతో స్కైవాక్, శిల్పారామంలో కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 26, ప్రభాతవార్త:** బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఉప్పల్ చౌరస్తాలో రూ. 30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన స్కైవాక్ టవర్‌ను, శిల్పారామంలో కన్వెన్షన్ హాల్‌ను మంత్రి సోమవారం మంత్రి మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. స్కైవే ప్రారంభంతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణం పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే నాలుగేళ్లుగా రహదారి పూర్తికాలేదని ఆరోపించారు. నాగర్ కర్నూల్ సభలో నడ్డా ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని సీఎం కేసీఆర్‌ను జైల్లో ఎందుకు పెడుతారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ అందిస్తున్నందుకా, కేసీఆర్ కిట్లు, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తున్నందుకా అన్నారు. మాట్లాడటానికి ఓ హద్దు అదుపు ఉండాలని ఈ 23 ఏళ్లలో కేసీఆర్‌తో పెట్టుకున్న ఏ ఒక్కరు బాగుపడలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కష్టాలు ఉండేవని నేడు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

**అవినీతిపై రేవంత్‌రెడ్డి మాట్లాడటమా?: మంత్రి కెటిఆర్**

అవినీతిపరుడైన రేవంత్‌రెడ్డి అవినీతి గురించి మాట్లాడితే పులి శాఖహారం గురించి మాట్లాడినట్లు ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జాప్యంతో ఎంతో మంది అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సోనియాగాంధీ కారణం కాదా అని ప్రశ్నించారు. రూ.50లక్షల నోట్ల కట్టలతో దొరికి జైలు కెళ్లొచ్చిన రేవంత్ రెడ్డి నీతి మాటలు మాట్లాడితే మనం వినాలా అన్నారు. 9 ఏళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఒక్కొక్క పనిని చేసుకుంటు వెళ్లుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, ఫిర్జాదిగూడ్ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్, బన్నాల గీత ప్రవీన్ ముదిరాజ్, పన్నాల దేవేందర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఉప్పల్లో మంత్రి కెటిఆర్‌కు నిరసన సెగ**

ఉప్పల్ రింగ్ రోడ్డులో బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. ప్రారంబోత్సవాలకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను గో బ్యాక్ అని నినాదాలు చేశారు. నిరసనకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్‌తో పాటు పలువురురి బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కేటీఆర్ అబివృద్ధి పనులను ప్రారంభం చేయడానికి రాలేదని వ్యాపారం చేసేందుకు వచ్చారని ఆరోపించారు. రామంతాపూర్‌ను మంత్రి కేటీఆర్ దత్తతకు తీసుకుంటామని చెప్పి ఒక్కసారి కూడా రాలేదన్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. దళితబంధు ఇవ్వాలంటే లంచం అడుగుతున్నారని ఆరోపించారు. ఎన్వీఎస్‌ఎస్ వెంట బీజేపీ కార్పోరేటర్లు,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖయ్యలో పాల్గొని కేటీఆర్ రాకను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఉప్పల్ పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చేతన,బండారు శ్రీవాణి, దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్, శిల్పారెడ్డి, గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, గోనే అంజయ్య, గోనే శ్రీకాంత్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, హరీష్, బండారి వెంకట్ రావు, ఆనంద్ గౌడ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఉప్పల్‌కు మణిహారం**

ఉప్పల్ స్కైవాక్‌ను మంత్రి కేటీఆర్ సుమారు రూ.30 కోట్లతో ప్రారంభించారు.



స్కైవాక్ నమూనాను పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్ తదితరులు

ఈ స్కైవాక్ నిర్మాణం ఉప్పల్ కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద పాదాచారుల కోసం ప్రభుత్వం నిర్మించిన ఈ స్కైవాక్ లో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ట్రాఫిక్ కష్టాలు చెక్‌పెట్టడమే కాకుండా చక్కటి నిర్మాణంతో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇదే దేశంలో అత్యంత పొడవైన స్కైవాక్ కావటం మరో విశేషం..1000 టన్నుల స్టీల్‌ను ఉపయోగించి నిర్మించిన ఈ స్కైవాక్‌లో 8లిఫ్టులున్నాయి.

6స్టేర్ కేసులు, 4ఎస్కలేటర్లతో పాటు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.ఉప్పల్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ కష్టాలు మాములుగా ఉండవు, పాదాచారులు రోడ్డు దాటేందుకు ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. పాదాచారులు రోడ్డు దాటే క్రమంలో చాలా సార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. నడిచేవారు అడ్డుగా వస్తుండటంతో వాహనాలు కూడా నెమ్మదిగా కదులుతుంటాయి. ఫలితంగా ట్రాఫిక్ స్తంబిస్తుంటుంది. ఈ ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి నిర్మించిన ఈ స్కైవాక్ అందుబాటులోకి వచ్చింది. మెట్రో రైల్ ట్రాక్ నిర్మాణానికి ఇంచుమించు ఇదే ఎత్తులో సరికొత్తగా రూపుదిద్దుకుంది ఈ స్కైవాక్ బ్రిడ్జి.

# అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలి

## నరసాపురం సభలో పవన్‌కళ్యాణ్



**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలని జగన్ పోవాలని ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపురంలో సోమ వారంరాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పలు విధాలుగా యోచి స్తున్నామని బటన్ నొక్కినంత మాత్రాన రాష్ట్రం అభివృద్ధి జరగదని మిగతా 60,70శాతం మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ రోజులు మారాయని గుర్తించాలని ఇది తిరగబడే కాలమన్నారు. రాజకీయ అవినీతి పెచ్చుపెరుగుతోందని అధికారుల లంచగొండి తనాన్ని వెంటాడే ప్రభుత్వం పాలకుల అవినీతిని ఏమి పట్టించుకుంటుందని ప్రశ్నించారు. ఓటుకు రెండువేలు పడేసామని ఏదైనా చేస్తామనుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిదికాదన్నారు.

ముఖ్యమంత్రి ఆయన మంత్రులు రాష్ట్రాన్ని లూటి చేస్తున్నారన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందంటే పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమని జగన్ ఏత్యాగాలు చేయలేదని రాష్ట్రాన్ని మాత్రం దివాళా తీయిస్తున్నారన్నారు. ఎవరో ఒకరు మొదలుపెట్టాలి కాబట్టి ప్రశ్నించడం జన సేన ద్వారా ప్రారంభించామన్నారు. వై.వి.సు బ్బారెడ్డి కూడా తెల్లగెడ్డంతోనే పుట్టరుకదాని వ్య గ్యబాణం విసిరారు. ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ఓ మాస్ట ర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని కేరళ తరహాగా నరసాపురంలో షిప్‌యార్డ్ ఎందుకు అభివృద్ధి జరగదని ప్రశ్నించారు. 28 క్షేత్రాలను గోదావరి జిల్లాల్లో అనుసంధానిస్తూ అన్నవరం అంతర్వేది మద్ది ఆంజనేయస్వామి వంటి ఆలయాలను కలుపుతూ ఓ ఆధ్యాత్మిక కేంద్రాన్ని అభివృద్ధిచేయ తలపెట్టామన్నారు. ఏది చేయాలన్నా అధికారం ముఖ్యమని అది ప్రజల చేతుల్లోనేవుందన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడితే అది ఒక్కడి గొంతుమాత్రమే కాదని లక్షలాది మంది గొంతులన్నారు. ముఖ్యమంత్రి సిపిఎస్ విషయంలోనూ మత్స్యకారులకు, దళితులకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతోందన్నారు.నేను నా కోసం ఏనాడు గొంతు ఎత్తనని నన్ను బూతులు తిట్టినా భరిస్తానన్నారు. కానీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేదిలేదన్నారు. పులివెందుల తరహా రౌడీయుజాన్ని సహించేది లేదన్నారు.నరసాపురం మున్సిపల్ చైర్మన్ అవినీతి వ్యవహారాన్ని ఎండగట్టారు. పట్టణంలోని చెత్తను గోదావరిలో వేస్తున్నారని సముద్రం నుండి ఏదో ఒకరోజు చెత్త ఎగదన్ని నరసాపురాన్ని ముంచెత్తుందని హెచ్చరించారు. తొలుత ఆయన నరసాపురంతో తన చిన్ననాటి అనుభవాలను జనంతో పంచుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఒక్కసీటు కూడా జనసేన వదులుకోదని ఇందుకు ప్రజలు అండగా నిలిచి 34 స్తానాలు జనసేనకు ఇచ్చేలా కృషిచేయాలన్నారు. స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మాణి బాబ్జి గృహంలో బసచేసారు. అక్కడే ఆయన జనసేన సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లతో చర్చించారు. పార్టీ నాయకులు నాదెండ్ల మనోహార్, బొమ్మిడి నాయకర్,చాగంటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఎసి సిలిండర్ పేలి ఇద్దరు మృతి

### ప్రమాదంలో చెల్లాచెదురుగా పడిన శరీరభాగాలు





కలీం (ఫైల్ ) , కంపెనీ డ్రైవర్ సాజిద్ (ఫైల్)

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని బర్కత్‌పుర కాలనిలో ఏసీ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని న్యూస్టాక్ ఫ్రూట్ కంపెనీ స్టోరేజ్‌లో ఏసి గ్యాస్ సిలిండర్ మారుస్తుండగా ప్రమాదవ శాత్తు సిలిండర్ పేలింది. స్టోరేజి కంపెని నిర్వాహకుడు షేక్ కలీం (42), కంపెనిలో పని చేస్తున్న డ్రైవర్ సాజిద్ (35) నైట్రోజన్ గ్యాస్ సిలిండర్ మారుస్తున్న క్రమంలో పేలడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి శరీరభాగాలు చెల్లాచెరుగా పడిపోయాయి. ఖలీం, సాజిద్‌లు ఫ్రూట్స్‌ను మగ్గపెట్టేందుకు ఏర్పాటు చేసిన రూమ్‌లో సిలిండర్ మారుస్తుండగా ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి నల్లగొండ ఏఆర్ అడిషనల్ ఎస్పి హనుమంతరావు, డిఎస్‌పి నర్సింహ్మారెడ్డి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు. స్థానికులతో చెల్లాచెదురుగా పడిపోయిన మృతుల శరీర భాగాలు ఒకచోటుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ప్రమాదం చుట్టు పక్కల వారిని భయాందోళనలకు గురి చేసింది. ప్రమాద స్థలానికి ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియోద్దిన్, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ నేత పిల్లి రామరాజుయాదవ్‌లు చేరుకుని ప్రమాద తీరును తెలుసుకున్నారు.

**ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిగ్భ్రాంతి**

నల్లగొండ జిల్లా కేంద్రంలో న్యూ ఫ్రూట్స్ కంపెని కోల్డ్ స్టోరేఇలో ఏసి గ్యాస్ సిలిండర్ పేలి నిర్వాహకుడు షేక్ కలీం, పని చేస్తున్న డ్రైవర్ సాజిద్‌లు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందజేస్తామని తెలిపారు.

## రియల్టర్ హత్య కేసులో ఆరుగురు అరెస్టు

### హత్యకు ఉపయోగించిన ఆయుధాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ అన్బురాజన్

**కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** కడప నగరం వన్‌టౌన్ పరిధిలోని సంధ్యా సర్కిల్ వద్ద ఈనెల 23వ తేదీన జరిగిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి హత్య కేసులో ఆరు మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన లావా దేవీల కారణంగానే వీరి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ హత్యకు దారితీసినట్లు ఎస్పీ పేర్కొ న్నారు. స్థానిక జిల్లా పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో సోమవారం విలేకరుల సమా వేశంలో ఈ వివరాలు వెల్లడించారు. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన శ్రీనివా సులురెడ్డి కడప నగరంలోని మారుతీనగర్‌లో నివాసం ఉండేవాడు. ఇతనికి ఎపెండ్లిమర్రి మం డలం కొండూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న మోపూరి ప్రతాప్‌రెడ్డి, కడప సాయిపేటకు చెందిన ల్యాబ్‌టెక్నీషియన్ శ్రీనివాసులుతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. అయితే ప్రతాప్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి ఇరువురు బంధువులు. మృతుడు శ్రీనివాసులురెడ్డి ప్రతాప్‌రెడ్డి హత్య చేయడానికి 2 ప్రధాన కారణాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతాప్‌ను బినామీగా ఏర్పాటు చేసు కొని శ్రీనివాసులురెడ్డి 3 ప్రాపర్టీలను అతని పేర రాసిచ్చాడు. అంతే కాకుండా శ్రీనివాసులురెడ్డి ఏ-1 ప్రతాప్‌రెడ్డి రూ.80లక్షలు, ఏ2- శ్రీనివా సులురెడ్డి రూ.60లక్షలు బాకీ ఉన్నాడు. ఈ లావాదేవీల కారణంగానే శ్రీనివాసులురెడ్డిని హత్య చేయాలని వారు హత్యకు పథకం రూపొందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల ప్రాం తంలో శ్రీనివాసులురెడ్డి హత్యకు ప్లాన్ చేశార న్నారు. ప్రతాప్‌రెడ్డి, 3వ నిందితుడు సురేష్ అలియాస్ ప్రాన్సిస్ ముందుగా హత్యా స్థలానికి స్కూటీలో వచ్చి మృతుడు శ్రీనివాసులురెడ్డి వెళ్లే జిమ్ ముందు నిలబడడం జరిగిందన్నారు. కోనేరు వెంకట సుబ్బయ్య అనే వ్యక్తు మృతుడు శ్రీనివాసులురెడ్డి కింది దిగి రాయల్ ఎన్‌పీల్డ్‌కు స్కూటీ అడ్డు పెట్టగా ప్రతాప్, ప్రాన్సీస్‌లు కత్తులతో దాడి చేసి పొడవడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఛాతికి, గుండెకు బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడని తెలిపారు. అక్కడి నుంచి ఏ-2 శ్రీనివాసులు హత్య జరిగిన స్థలంలోనే ఉండి ఏ-4 హారిబాబుతో స్కూటీలో ప్రతప్, ప్రాన్సీస్ పారిపోయారని ఆయుధాలు వారు ధరించిన మురకాలు అక్కడే పడేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఒక మహిళ కూడా ఉందని కల్లూరు సురేష్ అలియాస్ ప్రాన్సీస్‌ను ఓ మహిళ హత్యకు ప్రేరించి ప్రతాప్‌తోఓ హత్య చేయిం చిందని దీంతో ఆమెను కూడా అరెస్టు చేశా మన్నారు. వన్‌టౌన్ సీఐ ఎన్వీ నాగరాజు, ఎస్సై మదుసూదన్‌రెడ్డి, సైబర్ క్రైం ఎస్సై మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పుల్లయ్య, వారి సిబ్బంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరి గిందన్నారు.

## గోవిందరాజస్వామికి పుష్పయాగం

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యం లోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అత్యంత వేడుకగా జరిపించారు. ఆలయంలో గతనెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత బ్రహ్మోత్సవాల్లోగానీ, నిత్యకైంకర్యాల్లోగానీ అర్చకుల పరిచారకుల వల్ల,అధికారులు, భక్తుల వల్ల తెలిసీతెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సోమవారం మధ్యా హ్నం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో గోవిందరాజస్వామి,శ్రీదేవిభూదేవి సమేతులైన ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి,రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్ర దాయ పుష్పాలు,తులసి, మరువం,దవనం ,బిల్వం, పన్నీరాకు పత్రాలు మొత్తం కలిపి 3టన్నులతో స్వామిఅమ్మవార్ల పాదాలు స్పృశిస్తూ గోవిందా..గోవిందా అం దరినీ చల్లగా చూడవయ్యా అంటూచఅర్చకులు వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పాలను విరాళంగా అందించారు.అంతకుముందు ఉదయం ఉత్సవమూర్తులకు విశేషంగా స్నపనతిరు మంజనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఉద్యానవనం విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్‌రావు, అర్చకులు పాల్గొన్నారు.

# కిడ్నాప్‌యత్నం కేసులో నలుగురు నిందితుల రిమాండ్

### పాతనేరస్తుడు చక్రధర్‌గౌడ్‌పై 9 కేసులు

### అవినాష్‌రెడ్డికి డబ్బులు ఇవ్వకుండా కిడ్నాప్‌కు యత్నం

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో జరిగిన వ్యక్తి కిడ్నాప్‌యత్నం కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డితో కలిసి కిడ్నాప్‌యత్నం కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఈకేసులో అరెస్ట్ చేసిన నలుగురు నిందితులు సిద్దిపేట్ బిజెపి నేత బాచుపల్లి ప్రగతినగర్‌లో ఉంటున్న గధగోని చక్రధర్‌గౌడ్ (35), రాంనగర్ అడిక్‌మెట్‌కు చెందిన మామిళ్ల గౌతమ్‌రాజు (33), మేడ్చల్ ఇందిరానగర్‌కు చెందిన అలిగేటి నర్సింగ్‌రావు అలియాస్ జానీ (35), సికింద్రాబాద్ పార్సిగుట్టకు చెందిన బౌత్ వినోద్ (37)లను మీడియాకు చూపించి వివరాలను తెలిపారు. కిడ్నాప్‌యత్నంకు వినియోగించిన చక్రధర్‌గౌడ్‌కు చెందిన ఎంజీ హెక్టార్ కారు (టిఎస్09ఎఫ్‌జె-6062), వినోద్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, నిందితులకు చెందిన నాలుగు సెల్‌ఫోన్లు, ఫిర్యాదు దారుడు అవినాష్‌రెడ్డికి చెందిన వివో స్మార్ట్ ఫోన్‌ను స్వాధీన పరచుకున్నామని తెలిపారు. ఈనెల 25న మేడిపల్లి బుద్ధనగర్‌కు చెందిన కీసర అవినాష్‌రెడ్డి (29) సాయంత్రం 5:10 గంటలకు తనను కిడ్నాప్ చేయడానికి చక్రధర్‌రెడ్డి అతని అనుచరులు ప్రయత్నించగా వారి నుంచి తప్పించుకొని వచ్చినట్లు ఫిర్యాదు చేశారు. తన స్నేహితురాలు ఆరోశికరెడ్డి 2015 లో చేతిబదలుగా తన వద్ద నుంచి రూ.30 లక్షలు తీసుకుందని తిరిగి డబ్బులు ఇవ్వమని అడిగితే తనను వివాహం చేసుకుంటానని చెప్పి కుటుంబసభ్యులతో చర్చించిందని తెలిపారు. కొంతకాలంగా ఆరోశికారెడ్డి అవినాష్‌రెడ్డిని ఫోన్‌లో మాట్లాడకుండా దూరం పెట్టడంతో అతను తనకు ఇవ్వాల్సి డబ్బులు ఇవ్వమని ఒత్తిడి తీసుకువచ్చాడు. కాగా గత రెండు వారాలుగా సిద్దిపేట్‌కు చెందిన చక్రధర్‌రెడ్డి అవినాష్‌రెడ్డికి వాట్సప్‌లో మెసేజ్‌లు పెడుతూ అరోశికరెడ్డి ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తానంటూ చెప్పాడు. ఈనెల 25న ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన ఉన్న వందన హోటల్ వద్దకు వస్తే సెటిల్‌చేసుకొని డబ్బులు ఇస్తామని చెప్పడంతో అవినాష్‌రెడ్డి ఆదివారం ఉదయం 9 గంటలకు హోటల్ వద్దకు వచ్చాడు. కారులో ఇద్దరు కుర్చొని చర్చిస్తుండగా కొద్ది సేపటికి మరో ముగ్గురు వ్యక్తులు వచ్చి తనపై దాడి చేసి సెల్‌ఫోన్ లాక్కున్నారని తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించగా హోటల్ వద్ద స్థానికులు గమనించి రావడంతో కిడ్నాపర్లు అక్కడి నుంచి పారిపోయారని వారి నుంచి తప్పించుకొని అవినాష్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని డీసీపీ పేర్కొన్నారు. చక్రధర్‌రెడ్డి వివరాలు సేకరించగా ఆరోశికరెడ్డిని అతను 2018లో వివాహం చేసుకున్నాడని తెలిపారు. వివాహానికి కంటే ముందు ఆరోశికరెడ్డి అవినాష్‌రెడ్డి వద్ద తీసుకున్న రూ.25 లక్షలకు గత జనవరిలో రూ.9 లక్షలు తిరిగి అవినాష్‌కు ఇచ్చిదని తెలిపారు. గత 20 రోజులుగా అవినాష్‌రెడ్డి తిరిగి మిగతా డబ్బులు ఇవ్వాలని అడగం ప్రారంభించాడని, తన భార్య పోటోలు తన సెల్‌ఫోన్‌లో ఉన్నాయని చెప్పడంతో అతన్ని చక్రధర్‌రెడ్డి అతన్ని కిడ్నాప్ చేయాలని పథకం వేసుకున్నారు. ఈనెల 25న వందన హోటల్ వద్దకు చ క్రధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, వినోద్‌తో కలిసి ఎంజీ హెక్టార్ కారులో రాగా కొద్దిసేపటికి గౌతమ్‌రాజు రాయల్‌ఎన్‌పీల్డ్‌బైక్‌పై వచ్చారు. నలుగురు కలిసి అవినాష్‌రెడ్డిపై దాడి చేసి కిడ్నాప్ చేయడానికి విఫలయత్నం చేయగా బాధితుడు తపించుకొని పోలీసులను ఆశ్రయించాడని తెలిపారు. ఘటనా జరిగిన కొన్ని గంటల్లోనే నిందితులను ఘట్‌కేసర్ పోలీసలు పట్టుకొని కేసును చేదించారని డీసీపీ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సుధాకర్, అశోక్, శ్రీకాంత్, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చక్రధర్‌గౌడ్ (ఏ1)పై వివిధ పోలీస్‌స్టేషన్లలో 9 కేసులు ఉన్నాయని, అతనికి సహకరించిన అలిగేటి నరి ్సంగ్‌రావు(ఏ3)పై మేడ్చల్ పీఎస్‌లో హత్యాకేసు ఉందని ఇద్దరు చర్లపల్లి జైలులో కలుసుకొని మిత్రులుగా మారారని తెలిపారు.



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కిడ్నాప్‌యత్నం కేసు నిందితులను మీడియాకు చూపి వివరాలు వెల్లడిస్తున్న మల్కాజ్‌గిరి డిసిపి జానకి

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' 50శాతం షూటింగ్ కంప్లీట్

'ఆస్కార్' విజేత ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని నిర్మించిన డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతులు, దర్శకుడు సుజీత్‌తో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జతకట్టారు. దేశంలోని ప్రముఖ నటీనటులతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈచిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.. హైదరాబాద్‌తా తాజా షెడ్యూల్ పూర్తికావటంతో ఈచిత్రం 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది. యాక్షన్, ఎపిక్‌నెస్, డ్రామా మూడు అద్భుతమైన షెడ్యూల్స్ పూర్తయ్యాయి.. దుమ్మురేపాయి. రాబోతయే షెడ్యూల్స్ ఆసక్తికరంగా ఉండనున్నాయని ఈ



విషయాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ సోమవారం సోషల్‌మీడియా ద్వారా తెలిపింది.. తాజాగా పూర్తయిన షెడ్యూల్ పట్ల యూనిట్ ఎంతో ఆనందంగా ఉంది.. చిత్రీకరణ సమయంలో సుజీత్ అద్భుతమైన ప్రణాళిక, సమన్వయంతో పాన్‌ఇండియా తారాగణం నటిస్తున్న సంక్లిష్టమైన సన్నివేశాలను కూడ సులభంగా చిత్రీకరిస్తూ ఉత్తమమైన అవుట్‌పుట్ రాబడుతుండటం పట్ల మేకర్స్ సంతోషంగా ఉన్నారు. జూలై, ఆగస్టులో జరగనున్న షెడ్యూల్స్‌తో, మొత్తం షూటింగ్ త్వరగా ముగించాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన అవుట్‌పుట్ పట్ల టీం చాలాసంతోషంగా ఉంది. ఈసినిమా థియేటర్లలో ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందని యూనిట్‌నమ్మకగా ఉంది. ఇటీవల ఓజీ కిచెందిన కొన్ని రషలను చూసిన అర్జున్‌దాస్, విజువల్స్ మరియు పవన్‌కళ్యాణ్ స్క్రీన్ ప్రెజెన్స్ చూసి తాను ఫిదా అయ్యానని, ఇది నిజమైన అగ్నితుఫాన్ అని పేర్కొన్నారు. అలాగే శ్రియారెడ్డి, ఇమ్రాన్ హష్మీ ఇద్దరూ కూడ తాము ఓజీ కథను ఎంతలా ఇష్టపడ్డారో ఇప్పటికే చెప్పారు. పవన్‌కళ్యాణ్, ప్రియాంక మోహన్ జోడీని తెరపై చూడాలని సినీప్రియులు ఎంతోఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు సుజీత్ అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించాలని ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కిస్తున్నారు. అత్యంత భారీస్థాయిలోరూపొందుతున్న ఈచిత్రానికి రవికె.చంద్రన్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రుద్రంగి'

జగపతిబాబు, మమతా మోహన్ దాస్, విమలా రామన్, ఆశిష్ గాంధీ, గానవి లక్ష్మణ్, కాలకేయ ప్రభాకర్, ఆర్ఎస్ నంద ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రుద్రంగి.. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిం చారు. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు.. జూలై 7న ఈచిత్రం రిలీజ్ కానుంది. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో రుద్రంగి అనే ఊరిలో రావ్‌దొర అణిచివేతకు ప్రజా తిరుగు బాటు ఎలా



సమాధానం చెప్పింది.. అనేది కన్పించింది.. దొరల పెత్తనంలో ఒకప్పటి తెలంగాణ సామాజిక పరిస్థితులను చూపించారు.. నాటి తెలంగాణలో దొరల ఆగడాలు ఎలా ఉన్నాయి.. వాటిని ఎదిరించిన ప్రజలు ప్రాణాలకు తెగించి ఎలాంటి సాహసోపేత పోరాటం చేశారు. అనేది సినిమాలో ప్రధానాంశంగా ఉండబోతోందని తెలుస్తోంది. భీమ్‌రావ్ దొరగా జగపతిబాబు, జ్వాలాభాయ్‌గా మమతా మోహన్ దాస్, మల్లేష్‌గా ఆశిష్ గాంధీ పాత్రలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ట్రైలర్‌ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. తెలంగాణ చారిత్రక నేపథ్య కథతో ఇలాంటి పీరియాడిక్‌యాక్షన్ చిత్రాన్ని నిర్మించటం ఒక సాహసమే అనిచెప్పాలి.. అలాంటి ప్రయత్నం చేశారు నిర్మాత డాక్టర్ రసమయి బాలకిషన్.

# 'ఓ సాథియా' ట్రైలర్ రిలీజ్

ప్రేమకథలో కొత్త కోణం తీసుకుని నేటితరం ఆడియెన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్త ప్రేమకథగా రూపొందిన చిత్రం ఓ సాథియా.. ఆర్యన్‌గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించారు. ఈచిత్రానిన తన్వికా-జశ్వికా క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కించారు. ఈమూవీతో దివ్య భావన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. చందన కట్టా, సుభాష్ కొట్టా, నిర్మాతలుగా వ్యవహరించారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకునన ఈచిత్రం జూలై7న పాన్‌ఇండియా స్థాయిలోభారీగా విడుదల కాబో తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ఆర్కే సినీ ప్లెక్స్‌లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు , ధమాకా చిత్రం దర్శకుడు త్రినాధరావునక్కిన



పాల్గొన్నారు. కెఎస్ రామారావు చేతులమీదుగా ట్రైలర్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఒక చిన్న సినిమా తీసి, రిలీజ్ అవ్వటం మామూలు విషయం కాదన్నారు. కష్టపడాలి అపుడే పైకివస్తామన్నారు. ప్రేక్షకులకు నేచ్చేలా సినిమాలు తీయాలని అన్నారు. ఈచిత్రాన్ని ఇంటర్నేషనల్ సంస్థ యుఎఫ్ఓ రిలీజ్ చేయటం చాలా మంచివిషయం అన్నారు. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కి, హీరో ఆర్యన్, హీరోయిన్ మిస్టీ చక్రవర్తి, నిర్మాత సుభాష్, దివ్య భావన, యుఎఫ్ఓ లక్ష్మణ్, సంగీత దర్శకుడు విన్ను, ఎడిటర్ కార్తీక్, లిరిక్ రైటర్ రాంబాబు గోశాల, లైన్ ప్రొడ్యూసర్ వంశీకృష్ణ, ఎగ్జికూ ్యటివ్ ప్రొడ్యూసర్ చంద్రతివారి ప్రసంగించారు.




# శ్రీకాంత్‌చే 'మిస్టేక్' ట్రైలర్ రిలీజ్

పలు సినిమాల్లో నటుడిగా మెప్పించి ఇటీవలే రామ్ అమర్ సినిమాతో హీరోగా కూడ మెప్పించిన అభినవ్ సర్దార్ ఇపుడు మిస్టేక్ సినిమాతోరాబోతున్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ భరత్ కొమ్మాలపాటి దర్శకత్వంలో అభినవ్ సర్దార్ హీరోగా ఆయన సొంత నిర్మాణంలో ఎఎస్‌పి బ్యానర్‌పై ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఇప్పటికే సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. తాజాగా ఈచిత్రంట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా విడుదల చేశారు. ప్రముఖ హీరో శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రైలర్‌ను లాంచ్ చేశారు. బిగ్‌బాస్ ప్రముఖులు విజె సన్నీ,మానస్, సోహైల్, సింగర్ రేవంత్, నటుడు బెనర్జీ, లోహిత్‌కుమార్, విక్రమాదిత్య, ఇన్‌కం



ట్యాక్స్ కమిషనర్ జీవన్, లగడపాటి శ్రీధర్,చైతన్య కృష్ణ, పలువురు సినీ, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు. యాక్షన్, కామెడీ, సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలతో మిస్టేక్ ట్రైలర్‌అందరినీ మెప్పించింది.. అభినవ్ సర్దార్ సిక్స్‌ప్యాక్‌తో చేసిన యాక్షన్‌సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాంత్ మాట్లాడుతూ, చాలా రంగాల్లో సర్దార్ విజయం సాధించాడని, సినిమాల్లో నిర్మాతగాఉండాలంటే కష్టం కానీ కథనునమ్మి సర్దార్ నిర్మాతగా వచ్చాడన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అభినవ్ సర్దార్ మాట్లాడుతూ, ఇది ఒక చిన్న సినిమా అని, మనందరికీ మెగాస్టార్ అంటే చాలా ఇష్టమని అన్నారు. నేనెప్పుడే కాంప్రమైజ్ అవ్వలేదని, పర్ఫెక్షన్‌తో అన్నీ చేస్తానని అన్నారు. దర్శకుడు కథ చెప్పగానే ఓకే చెప్పానని అనానరు. కార్యక్రమంలో దర్శకుడు సన్నీ అలియాస్ భరత్‌కొమ్మాలపాటి, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నటుడు లోహిత్, నటుడు విక్రమాదిత్య, బిగ్‌బాస్ ఆర్జే సూర్య, సింగర్ అరుణ్, లిరిసిస్ట్ శ్రీరామ్ మనస్వి, లిరిసిస్ట్ విరించి తదితరులు మాట్లాడారు.

# తొలి వానచినుకు మట్టి పరిమళం 'భీమదేవరపల్లి బ్రాంచి'

**ఆసక్తికరమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించేందుకు ఇటీవల విడుదలైన చిత్రం 'భీమదేవరపల్లి బ్రాంచి'. ఈచిత్రానికి రమేష్ చెప్పాల దర్శకత్వం వహించారు. గతంలో బేవర్స్ వంటి మూవీతో ప్రేక్షకులను అలరించారాయన..ఇపుడు తెలంగాణ నేపథ్యంలో వచ్చిన ఈచిత్రంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్నారు. స్వయాన కథకుడు, మాటల రచయిత అయిన రమేష్ చెప్పాల ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**

ఈ చిత్రం భీమదేవరపల్లి అనే ఒకగ్రామానికి చెందిన బ్యాంక్ బ్రాంచ్ నేపథ్యంగా జరిగే కథ.. నాయకుల హామీల వల్ల ఒక ఊరు మొత్తం అతలాకుతలం అవుతుంది.. దానే ్న కథాంశంగా తీసుకుని సినిమాను తెరకెక్కించాను. మంత్రి కెటిఆర్ గారు చాలా బిజీ షెడ్యూల్‌లోకూడ టైమ్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. టీజర్‌ను చూసి ఇంట్రెస్టింగ్‌గా ఉందని , ఫుల్ మూవీ చూస్తానని చెప్పారు. త్వరలోనే ఆయనకోసం ప్రదర్శిస్తాం. ఈచిత్రంలోస్పెషల్‌గా కొటేషన్స్ చెప్పటం, క్లాసులు పీకటం అంటూ ఏమీ లేదు. ఒక ఊళ్లోకొన్ని జీవితాలు, వాళ్ల జీవన విధానం అత్యంత సహజంగా చూపించే ప్రయత్నంచేశాం.. ఇతివృత్తం కొత్తది. ఈచిత్రంలోని అన్ని పాత్రలతలతో మీకు కనెక్టివిటీ దొరుకుతుంది. ప్రేక్షకులు



ఒక మంచి ఎక్స్‌పీరియన్స్ పొందుతున్నారు. సినిమా చూస్తున్న ప్రేక్షకుడికి వాళ్ల సొంతూరు వెళ్లి వాళ్ల వాళ్లనుకలిసి మాట్లాడిన అనుభూతి కలుగుతుంది.. సినిమాలోని ప్రతీసీన్‌లో ఉండే నియోరియలిజం చిట్ చేస్తారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ వారి డిస్ట్రిబ్యూషన్‌ద్వారా జూన్ 23న రిలీజ్ అయ్యింది. ఆర్గానిక్‌గా హిట్ టాక్ సంపాదించుకుంది.. ఎక్కడా కూడ డివైడ్ టాక్ రాలేదు. అనేక మంది సినిమా, రాజకీయ ప్రముఖులు సినిమాచూసి మనస్ఫూర్తిగా అభినందించారు. వ్యక్తిగతంగా చెప్పాలంటే నేను మూడు పుస్తకాలు రాశాను.. మా కనపర్తి ముషాయిరా, బాంబే డాల్ శ్రీ రాజరాజేశ్వరి యాత్ర స్పెషల్. మా కనపర్తి .. పుస్తకం చదివిన అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రామోజీరావు, యండమూరి వీరంద్రనాథ్‌వంటి ప్రముఖులు నన్ను అభినందిస్తూ ఉత్తరాలు రాయటం ఎప్పటికీ చెదిరిపోని అరుదైన గుర్తింపు. నాకు ఎక్స్‌పీరియన్స్ ఉండటం వల్ల కొత్త నిర్మాతలు నా కథను నమ్మారు. ఆ నమ్మకం నిలబెట్ట గలిగాను. కీర్తి లత, నరేంద్ర, రచయితగా దర్శకుడిగా నా పని మీద నమ్మకం ఉంచి నన్ను ఫాలో అయ్యారు.. అందుకే అనుకున్న టైంకి అనుకున్న దానికన్నా మంచి అవుట్‌పుట్ తీసుకు రాగలిగాం..మనం బలంగా నమ్మి మనసా వాచా.. కర్మణా హార్ట్‌ఫుల్‌గా ఫీలై పనిచేస్తే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని నేను నమ్ముతాను. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ నేను ఏది కోరుకుంటే అది ఇచ్చాడు.. నాతోపనిచేసిన అందరు టెక్నీషియన్లు సహకరించారు. తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే ఇద్దరు, ముగ్గురు నిర్మాతలు చేయమని అడుగుతున్నారు. ఏదీ అఫిషియల్‌గా కమిట్ అవ్వలేదు..

# వరుణ్‌తేజ్ మూవీ టైటిల్ త్వరలో



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా శక్తి ప్రతాప్‌సింగ్ వాడా దర్శకత్వంలో రూపొందుతున్న విటి13 ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్‌తోకలిసి ఈచిత్రాన్ని నిర్మి స్తోంది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఇండియన్ బిగ్గెస్ట్ ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ చిత్రంగా తెలుగు, హిందీ భాషల్లో రూపొందు తోంది. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ అధికారిగా కన్పిస్తారు. ప్రేక్షకులకు లార్జర్ దేన్‌లైఫ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించటానికి మేకర్స్ అత్యు న్నత నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. అందుకు భారీ సెట్‌ను కూడ రూపొందిం చారు. మునుపెన్నడూ చూడని ఈ యాక్షన్ కోసం వరుణ్ ఇప్పటికే షూటింగ్ ప్రారంభించారు. మేకర్స్ నుంచి మరో బిగ్‌అప్‌డేట్ వచ్చింది.. దేశం ఇప్పటి వరకు చూడని అతిపెద్ద , భయంకరమైన వైమానిక దాడుల్లో పోరాడిన మన హీరోల పోరాట స్ఫూర్తితో తగిన పవర్‌ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు .దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్‌ది సీట్ ఎంటర్‌టైనర్‌తో కూడిన ఈచిత్రం టైటిల్‌ను త్వరలో అనౌన్స్ చేయను న్నారు.. మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లార్ ఈచిత్రంలో రాడార్ ఆఫీసర్‌గా నటిస్తోంది.

# 'బాగ్ సాలే' ట్రైలర్ రిలీజ్ వేడుక

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా భాగ్‌సాలే.. నేహాసోలంకి నాయికగా కన్పించనుంది.. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈసినిమా తెరకెక్కింది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తోఅరుజన్ దాస్యన్, యష్ రంగినేని,కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న భాగ్‌సాలే విడుదలకు సిద్ధమైంది. తాజాగా ఈచిత్రం ట్రైలర్ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో కార్తికేయ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ హీరో కార్తికేయ మాట్లాడుతూ, భాగ్‌సాలే ట్రైలర్ చూశానని, టైటిల్‌బాగా సెట్టయిందన్నారు.చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉందన్నారు.సినిమాలోని అన్ని కార్యరెక్టర్లు ఎనర్జీతో ఉన్నాయన్నారు. ఇప్పటిదాకా భాగ్‌సాలే అంటే మహేష్ పాట గుర్తుకొచ్చేదని, ఇపుడీ సినిమాగుర్తు




కొస్తుందన్నారు. నిర్మాత అర్జున్ దాస్యన్ మాట్లాడుతూ, క్రైమ్ కామెడీ అనేది తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన జానర్ అన్నారు. పాండమిక్ తర్వాత ఓ కొత్త జాన్‌లోసినిమా చేయాలని అనుకుంటూ ఈ చిత్రాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు కామెడీ సినిమాలు వస్తున్నాయిగానీ, మంచి క్రైమ్ కామెడీ లు రావటం లేదని, శ్రీసింహాకు పేరు తెచ్చే సినిమా అవుతుందన్నారు. సురేష్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా తెలుగు రాష్ట్రాలతోపాటు వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ, టైటిల్‌లోనే ఫన్ క్రియేట్ అవుతుందన్నారు. ఈమధ్య విడుదల చేసిన వరల్డ్ ఆఫ్ భాగ్‌సాలేకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. దీంతో మరింత నమ్మకం పెరిగిందన్నారు. ఇది పూర్తిగా హైదరాబాద్ బేస్డ్ మూవీ అన్నారు. కార్యక్రమంలో నటుడు శ్రీసింహా, హీరోయిన్ నందినీరాయ్, సంగీత దర్శకుడు కాలభైరవ, నటుడు ప్రియదర్శి మాట్లాడారు.

# 'అలా ఇలా ఎలా' గీతాలు విడుదల

కాకా మూవీ మేకర్స్ పతాకంపై కొల్లకుంట నాగరాజు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు పి.వాసు తనయుడు శక్తి వాసుదేవన్ హీరోగా రాజ్ శంకర్, పూర్ణ, నాగబాబు, బ్రహ్మానందం, ఆలీ, సీత, సితార, నిషా కొఠారి ప్రధాన పాత్రల్లో రాఘవ దర్శకత్వం వహించిన చిత్రం అలా ఇలా ఎలా...



మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన బాణీలను హిందూపూర్‌లో జనసం దోహం మధ్య అంగరంగ వైభవంగా విడుదల చేశారు. జూలై 21న దేశవ్యాప్తంగా ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా విడుదల కాబోతోంది. ఆడియో రిలీజ్ వేడుకకు ఎమ్మెల్సీ షేక్ మహ మ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. అనంతరం ట్రైలర్, ఆడియోను విడుదలచేశారు. ఏపి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రేవతి, హీరోయిన్ నిషా కొఠారి, ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ అధినేత ఆదినారాయణ, నిర్మాతకొల్లకుంట నాగరాజు, యువ నటుడు అశోక్, హీరో వక్తి వాసుదేవన్ తదితరులు మాట్లాడారు.



# అవీ అలసట సూచనలే !



ఆరోగ్యం బాగానే ఉంటుంది. కానీ ఎక్కడలేని నిస్సత్తువ. అన్నింటిపై అనాసక్తి. అదే చెబితే.. చాలాసార్లు ,నీ భ్రమ' అని కొట్టిపడేస్తారు. కానీ.. నిజంగానే మీలో సమస్య ఉండుండొచ్చు అంటున్నారు నిపుణులు. అయితే అది శారీరకం కాదు మానసికం. దాన్ని గుర్తించే చిహ్నాలివీ.

- తరచూ తలనొప్పా? అన్ని సార్లూ ఆనారోగ్యమే కారణం కాదు. కాబట్టి ట్యాబ్లెట్ వేసుకొని ఊరుకోవద్దు. ఒత్తిడి పెరిగిపోయినా మెడ, తలంతా లాగినట్లు అవుతుందట. కొన్నిసార్లు డిప్రెషన్‌గానూ పరిగణిస్తారు. చిన్నవాటికే తికమకకు గురవడం, మర్చిపోవడం, దేనిపైనా మనసు లగ్నం చేయకపోవడం వంటివీ మానసిక అలసటకు చిహ్నాలే.
- ఊపిరి ఆగుతున్నట్లు గుండె బరువు ఎక్కినట్లు అనిపించినా అన్ని సార్లూ శారీరక సమస్య కాదు మెదడులో అడ్రినలిన్, కార్టిసాల్ హార్మోన్లు పెరిగినా ఛాతీనొప్పి, విపరీతమైన చెమటకు కారణమవుతాయి.
- ఇల్లు , ఆఫీసులోనూ కుర్చీలో కూర్చొని చేసే పనులేగా.. ఏదో బరువు పనులు చేసినట్లు ఒళ్లు నొప్పులేంటి అంటే నిజమే అని సరిపెట్టుకుంటున్నారా? మరి ఒళ్లంతా ఎవరో కొట్టినట్టు ఆ నొప్పి సంగతేంది.. ఆలోచించారా? భావోద్వేగ ఒత్తిడి కూడా కీళ్లు, కండరాలతోపాటు కొన్ని సార్లు గుండెల్లోనూ పొడుస్తున్నట్లు నొప్పికి దారితీస్తుందట.
- . సినిమా, సీరియల్ చూస్తూ కూడా కన్నీరు కార్చేస్తారు మన ఆడాళ్లు. విపరీతమైన కామెడీ, బాధకీ స్పందించలేకపోవడం. కారణం లేకపోయినా ఏడవడం. మానసిక అలసటకు చిహ్నామే. నిద్ర పట్టకపోవడం, ఆకలి మందగించడం, ఊపిరి భారమవడం, నేనెందుకూ పనికిరాను. నా వల్ల ఏదీ కావడం లేదు లాంటి భావనలు కలుగుతున్నాయంటే మనసు విశ్రాంతి కోరుకుంటోందనడానికి చిహ్నాలే. ఇలా తరచూ జరుగుతోంటే ఒత్తిడి కారణాలను గమనించుకోండి. దాన్నుంచి బయటపడే మార్గాలనూ ఆలోచించుకోవాలి. ముందు మానసిక స్థాయిని గ్రహించడానికి నిపుణుల దగ్గరకు వెళ్లండి. ఆపై వాళ్ల సూచనలు ప్రకారం నిర్ణయం తీసుకుంటే వీటి నుంచి బయటపడటం సులువే! ❑

# పిల్లలను ఆకర్షించే పోషకాహారం..

ప్రసవమయ్యాక రెండువారాలు స్పృహలేదు. కొవిడ్ బారిన పడ్డప్పుడూ అదే పరిస్థితి. చావు అంచుల వరకూ వెళ్లిన అనుభవాలివి.. రెండు సందర్భాల్లోనూ తనని బతికించింది. తృణధాన్యాలిచ్చిన శక్తే అంటారామె. అందుకే వాటిని అందరికీ పరిచయం చేసి, ఆరోగ్యప్రదమైన జీవనశైలిని అందించాలని తపన పడుతున్నారు దేవరగట్ల లక్ష్మీహరితా భవాని. నిల్వకారకాలు వాడకుండా తృణ ధాన్యాల ఉత్పత్తులతో వ్యాపారవేత్తగా రాణిస్తోన్న ఆమె గూర్చి తెలుసుకుందాం.

మా సొంతూరు సూర్యాపేట అమ్మానాన్న ప్రభుత్వోద్యోగులు అమ్మ ఉమామహేశ్వరి వ్యవసాయాధికారిగా పనిచేసి రిటైర్ అయ్యింది. నాన్నకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో అమ్మ చూసుకోవాల్సి వచ్చింది. దాంతో చదువు కోసం తమ్ముళ్లిద్దరినీ తీసుకుని, హైదరాబాద్ వచ్చేశా. వాళ్లను చూసుకుంటూనే ఈఈఈ, ఎంటెక్ చదివి ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశా. తర్వాత సౌర ఉత్పత్తుల తయారీ సంస్థలో రెండేళ్లే చేసి, సొంతంగా కన్సల్టెన్సీ ప్రారంభించా. కానీ సరైన సిబ్బంది దొరక్క, ఇబ్బందులు పడి ఆ పని ఆపేశాను. ఈలోపు అమ్మ హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ కాలేజీలో జొన్న, రాగి బిస్కెట్ల తయారీని చూసింది. ఆరోగ్యప్రదమైన ఆ చిరుతిళ్లను తెచ్చి ఇంటి దగ్గర అమ్మితే ఎలా ఉంటుందనే ఆలోచన చేసింది. నాకూ నచ్చింది. కొన్నాళ్లు ఆ వ్యాపారం చేశాం కానీ అదే సమయంలో నాన్న చనిపోవడం, నా పెళ్లి కావడంతో ఆ పనికి బ్రేక్ పడింది. మావారు ఎల్ అండ్ టీలతో మేనేజర్. పెళ్లి తర్వాతా ఏదైనా చేయాలన్న తపన పోలేదు. నా మనసంతా.. 'జంక్ ఫుడ్ వాడకం పెరుగుతోంది. పిల్లలను ఆకర్షించే మంచి పోషకాహారం దొరకడం లేదు'.. వీటి చుట్టే తిరిగుతోంది. ఆలోచన చిరుధాన్యాల వైపే మళ్లింది. అదే వ్యాపారం ప్రారంభించాలనుకున్నా. అమ్మ సలహాతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ అండ్ రిసెర్చ్‌లో..

2019లో శిక్షణ తీసుకున్నా. కానీ పెట్టుబడి కావాలిగా? మావారు కొంత సాయం చేశారు. నా నగలు, అమ్మి ఎల్ఐసి డబ్బులు డ్రా చేసి ఏడు లక్షలతో యంత్రాలు కొన్నా. 'ఏన్షియెంట్ ఫుడ్స్' పేరుతో యూనిట్ ప్రారంభించా. అమ్మ, మా ఆడపడుచు సరోజ సాయంతో లడ్డూలు, బిస్కెట్లు, బూందీ తయారీ చేసేవాళ్లం. వాటిని షాపులకి, గేటెడ్ కమ్యూనిటీలకు నేనే తీసుకెళ్లి అమ్మే దాన్ని. ఇంతలో అమ్మా, నేను కొవిడ్ బారిన పడ్డాం. వ్యాపారం కూడా నెమ్మదించింది. వచ్చిన డబ్బులు వచ్చినట్లే అయిపోయేవి. అప్పుడు బ్యాంక్ రుణం కోసం ప్రయత్నించా. 'తృణధాన్యాల వ్యాపారం అంటున్నారు. నిలబడగలరా?' అంటూ బ్యాంకులు తిరస్కరించాయి. ఒక బ్యాంకు మాత్రం రుణమిచ్చి ఆదుకుంది. అలా 2022 చెంగిచెర్లలో యూనిట్‌ప్రారంభించా. కొన్ని రోజులు సమయానికి అర్డర్లు అందివ్వడానికి రాత్రుళ్లు యూనిట్‌లోనే పడుకునేదాన్ని. ప్రస్తుతం తృణధాన్యాలతో 70 రకాల ఉత్పత్తుల్ని అందిస్తున్నాం. మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా రవ్వలు, దోసె, పొంగల్ మిక్స్, సూప్ మిక్స్ మురుకులు, లడ్డూలు, చెక్కలు, గవ్వలు, బూందీతోపాటు నెయ్యి, బెల్లంతో స్వీట్స్, రకరకాల పొడులు, నూనెతో పచ్చళ్లు చేస్తున్నాం. పిల్లఉ జంక్ ఫుడ్






తినకుండా స్కూళ్లను కూడా 'స్నాక్స్‌కిట్స్' అందిస్తున్నాం దాంతో పాటు ఎంతో మందికి ఉపాధి కల్పించ గలుగుతున్నానన్నది ఒక సంతోషం.

**రైతుల నుంచే...** స్టాల్స్ పెట్టిన కొత్తలో రుచి చూపించడానికే కేజీల కొద్దీ ఉత్పత్తులు అయిపోతుండేవి. అయినా బాధపడలేదు. రుచి చూసినవాళ్లంతా బాగున్నాయి అంటూ ఆర్డర్లు ఇవ్వడం ప్రారంభించారు. నిల్వకారకాలు లేని ఉత్పత్తులు కావడంతో క్రమంగా నమ్మకం, అమ్మకాలు పెరిగాయి. ఢిల్లీలో గ్లోబల్ ఆర్గానిక్ ఎక్స్‌పోలో పాల్గొన్నాక పేరు, ఆత్మవిశ్వాసం వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం వారి 'వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ పథకం కింద హైదరాబాద్ నగరంలోనే మొదటిసారిగా హాఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో స్టాల్ పెట్టే అవకాశం దక్కింది. ఈ మధ్యే నాంపల్లి రైల్వేస్టేషన్‌లో వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ కింద మరో స్టాల్‌నీ ఏర్పాటు చేశాం. రాగులు, కొర్రలు, పెసలు, జొన్నలు సజ్జలు ఇలా తృణధాన్యాల్ని రైతుల నుంచే నేరుగా కొంటాం ప్రసవం అయ్యాక ఒకసారి కొవిడ్ సమయంలో మరోసారి తీవ్ర అనారోగ్యం పాలయ్యా నాలో రోగనిరోధకశక్తి వల్లే బయటపడ్డానని. అందుకు చిన్నప్పుడు అమ్మ పెట్టిన రాగిజావ, జొన్న సంకటే కారణం అని నా నమ్మకం.విలువ అందరికీ తెలియాలనే ఈ తాపత్రయం. ❑

# శుభ్రతకి నిమ్మ ఉందిగా..

**ఇల్లు, దుస్తులు, వంట పాత్రలు.. ఒక్కోదాని శుభ్రతకు ఒక్కోటి వాడుతుంటాం. క్లీనర్లు వగైరా ఒక్కో సారి అయిపోతుంటాయి. అప్పుడు నిమ్మ ప్రయత్నించి చూడండి. పైగా రసాయనాల బెడదా ఉండదు.**

- కిటికీలు, గాజు ఉపరితలాలు మిలమిలా మెరవాలని స్ప్రేలు వాడుతుంటాం కదా? కప్పు గోరువెచ్చని నీటికి వైట్ వెనిగర్ ఒక స్పూను, అర చెక్క నిమ్మరసం కలిపి దాంతో తుడిచి చూడండి. సులువుగా శుభ్రపడతాయి. సూక్ష్మజీవులూ పోతాయి.



- కడగాల్సిన వంటపాత్రలు సింకులో ఎక్కువ సేపు ఉంచితే.. దుర్వాసన ప్రారంభమవుతుంది. పాత్రలు కడిగేసినా ఆ వాసన మాత్రం కొద్దిసేపు అలానే ఉంటుంది. అలాంటప్పుడు రసం తీసిన నిమ్మ చెక్కలు ముక్కలుగా కోయాలి. వాటిలో కద్దిగా వంటసోడా కలిపి సింకులో వేయండి తర్వాత కొద్దిసేపు నీటిని తిప్పితే సరి వాసనత్వరగా వదులుతుంది. తర్వాత ఆ ముక్కల్ని తీసేస్తే చాలు.
- దిండు కవర్లు తలలోని నూనెలు, క్రీములు పీల్చుకొని మాసినట్లుగా కనిపిస్తుంటాయి. వదలగొట్టడం ఇబ్బందిగా ఉందా? నిమ్మ చెక్కతో ఆ ప్రాంతంలో రుద్దండి. తర్వాత గోరువెచ్చని నీటిలో వెనిగర్ వేసి, కాసేపు నానబెట్టి, ఆపై ఉతికేయండి. మరీ మొండివైతే మరోసారి ప్రయత్నించండి. మరకలు వదలడమే కాదు.. మెరుపూ వస్తుంది.
- . ట్యాపులు నీళ్లు, సబ్బు మరకలత నిర్జీవంగా కనిపిస్తున్నాయా? నిమ్మ చెక్కతో రుద్ది కాసేపు వదిలేయండి. తర్వాత నీటితోకడిగేస్తే శుభ్రంగా కనిపిస్తాయి. మరీ మొండిగా తయారైతే కాస్త బేకింగ్ సోడాలో అద్ది రుద్ది చూడండి. కాపర్, ఇత్తడి పాత్రలు త్వరగా నలుపెక్కుతుంటాయి కదా! నిమ్మచెక్కకు కళ్లుప్పు అద్ది రుద్దితే తళతళ మెరుస్తాయి. ❑

## చెలి చిట్కా



ట్యాప్‌లు తళతళలాడా లంటే... కాస్తంత టూత్‌పేస్ట్‌ను బ్రష్‌కి పెట్టి రుద్దితే సరి. ❑

# జుట్టు సహజంగా ఆరేందుకు..



జుట్టు త్వరగా అరబెట్టుకునేందుకు ఎక్కువ సేపు హెయిర్ డ్రైయ్యర్ ఉపయెగిస్తాం. దాంతో వేడికి కురులు దెబ్బతినే అవకావముంది. అందుచేతి సహజంగానే వెంట్రుకలు ఆరేందుకు ఏం చేయాలంటే..

- ఒళ్లు తుడుచుకునే తువ్వాలుతోనే జుట్టు తుడుచుకోవద్దు. ఎందుకంటే ఆటల్ వెంట్రుకలు క్యుటికిల్‌ను దెబ్బతీసి గరుకుగా మారుస్తుంది. అందుకే జట్టు ఆరబెట్టుకునేందుకు మెత్తని పోగులున్న తువ్వాలు వాడాలి. అది నీటిని ఎక్కువగా పీల్చుకొంటుంది. కురులు త్వరగా ఆరతాయి.
- తలస్నానం చేసిన తరువాత జుట్టు ఆరబెట్టుకోవడమే పనిగా పెట్టుకోవద్దు. దుస్తులు సిద్ధంగా ఉంచుకోవడం, మేకప్ వేసుకోవడం వంటి పనులు చేసుకోవాలి. ఆ లోపు జుట్టు కొద్దిగా ఆరుతుంది. అప్పటికీ తడిగా ఉంటే మైక్రోఫైబర్ టవల్‌తో తుడుచుకుంటే సరి.
- ఎక్కువ సమయం టవల్ చుట్టి ఉంచవద్దు. టవల్ తీసేటప్పుడు జుట్లు రాలిపోయే వీలుంది. కాబట్టి కండిషనింగ్ చేసుకుంటే ఏ సమస్యా ఉండదు. కురులూ దెబ్బతినవు. 
- వెంట్రుకలు త్వరగా ఆరేందుకు చన్నీళ్లు పనికొస్తాయి. వేడినీళ్లతో స్నానం చేయడం వల్ల వెంట్రెకల కుదుళ్లు తెరచుకుంటాయి. కండిషనింగ్ చేసుకునే ముందు చల్లనీళ్లతో జుట్టు శుభ్రం చేసుకుంటే కుదుళ్లు మూతపడి కురులు తొందరగా ఆరతాయి. ❑

# ఎగ్ చపాతీ

**కావలిసినవి :** గోధుమ పిండి-ఒకటిన్నర కప్పులు ( ఓ అరగంట ముందు గోరువెచ్చటి నీరుళ్లు, ఉప్పు వేసుకుని బాగా కలిపిపెట్టుకోవాలి) గుడ్డు- 4 లేదా 5, ఉల్లిపాయ ముక్కలు-1 టేబుల్ (చిన్నగా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి ముక్కలు-అర టీ స్పూన్ (చిన్నగా కట్ చేసుకోవాలి), ఉప్పు తగినంత, పసుపు చిటికెడు, కారం 1 టీ స్పేన్, చిక్కటి పాలు 1 టేబుల్ స్పూన్

**తయారీ విధానం :**

- ముందుగా గుడ్లు, ఉల్లి పాయ ముక్కలు, పచ్చి మిర్చి ముక్కలు, కారం, ఉప్పు, పసుపు, పాలు పోసుకుని బాగా కలిపి పెట్టుకోవాలి.



- తర్వాత చపాతీలు చేసి పెట్టుకోవాలి. అనంతరం రెండు స్టవ్‌లు ఆన్ చేసుకుని రెండిండిపైన రెండు పెనాలు పెట్టుకుని, ఒకవైపు చపాతీ కాలుస్తూ.. మరోవైపు అమ్లెట్ వేసుకోవాలి.
- ఇరువైపుల దోరగా కాలిన చపాతిని ఒకవైపు కాలని ఆమ్లెట్‌పై వేసుకుని రెండు అతుక్కున్నాక అటు, ఇటు తిప్పి సర్వ్ చేసుకోవాలి.
- ఇరువైపులా దోరగా కాలిన చపాతిని ఒకవైపు కాలని ఆమ్లెట్‌పై వేసుకుని రెండు అతుక్కున్నాక అటు, ఇటు తిప్పి సర్వ్ చేసుకోవాలి. ❑


# మెడ వద్ద చర్మం బిగుతుగా..

వయసు పెరుగుతున్న కొద్దీ మెడ వద్ద చర్మం వదులుగా మారి ముడతలు పడడం, సన్నని గీతలు రావడం.. వంటి వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టి యవ్వనంగా కనిపించాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.

**మర్దన మృదువుగా...** ముందుగా గోరువెచ్చని నీళ్లతో, ఆపై నూనె రహిత క్లెన్సర్‌తో ముఖం, మెడ భాగాలను శుభ్రం చేసుకోవాలి. ఆపై కొద్దిగా ఆలివ్ నూనె తీసుకొని చేతి మునివేళ్ల సహాయంతో ఈ నూనెను మెడ వద్ద అప్లై చేస్తూ గుండ్రంగా రుద్దుతూ రెండు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేయాలి. ఇలా మెడ చుట్టూ ఆలివ్ నూనెతో మర్దన చేసుకోవడం వల్ల అక్కడి చర్మకణాలకు సహజ తేమ అందడమే కాకుండా వదులైన చర్మం తిరిగి బిగుతుగానూ మారుతుంది.

**వ్యాయామం..** మెడ భాగానికి సంబంధించిన వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయడం ద్వారా అక్కడ ఉన్న చర్మకణాలు పునరుత్తేజితమవుతాయి. ఫలితంగా కొలాజెన్ ఉత్పత్తై అక్కడ చర్మం బిగుతుగా మారుతుంది. తద్వారా మెడ భాగం వద్ద చర్మంపై ఉండే ముడతలు తగ్గుముఖం పట్టడమే కాదు. వదులుగా మారిన చర్మం తిరిగి బిగుతుగా మారుతుంది.

**తెల్లసొన, తేనెతో...** కోడిగుడ్డులోని తెల్లసొనలో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు ప్యాక్‌లా వేసుకోవాలి. 15 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికోసారి క్రమం తప్పకుండా ఈ ప్యాక్ అప్లై చేసుకోవడం వల్ల త్వరితగతిన ఫలితం ఉంటుంది.



**పెరుగు, నిమ్మరసంతో...** రెండు చెంచాల పెరుగులో రెండు చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ వద్ద ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. తర్వాత చేతి వేళ్ల సహాయంతో పది నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా వారినికి రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది. కలబందతో... కలబంద గుజ్జు, మయానైజ్, తేనె.. ఈ మూడూ చెంచా చొప్పున ఒక బౌల్‌లోకి తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ వద్ద ప్యాక్‌లా వేసి 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే చాలా తక్కువ సమయంలోనే మెడపై ఉన్న ముడతలు తగ్గుతాయి. ❑

# కిస్‌మిస్‌తో ఆరోగ్యం..



- కిస్‌మిస్ పండ్లను తరచుగా తినటం వలన శరీరులోని పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానంచేసి జ్వరము రానీయకుండా కాపాడుతుంది.
- 200 మిల్లిగ్రాముల పాలతోపాటు 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినటం వలన నరాల నిసత్తువ, రక్తపోటు దీర్ఘకాలవ్యాధులు నయమ వుతాయ.
- రక్తం శుభ్రపడటానికి నరాలకు బలము చేకూరటానికి పదికిస్‌మిస్ పండ్లను నీళ్లలోవేసి బాగా వుడకబెట్టి గుజ్జుగాచేసి త్రాగండి
- సంతానంలేని స్త్రీలు కిస్‌మిస్‌పండ్లు తింటే అండాశయములోని లోపాలు తొలగి సంతానము కలుగు తుంది. పురుషులకు వీర్యశక్తి వృద్ధి అవుతుంది.
- ప్రతిరోజూ కిస్‌మిస్ పండ్లు తినుటవలన యూరినల్ లో ఆమోనియా పెరగకుండా రాళ్లచేం`కుండా కాపాడుతుంది. ❑

# యద్భావం - తద్భవతి



ఇంటికి రాగానే నోటి వద్ద వాసన చూస్తుంటారు. అయితే ఇంటి పెద్దలకి ఉండె దుర్వ్యసనాలు పిల్లలకు ఉంటాయనుకోవటం పొరపాటు. ఇంటి పెద్దలు వ్యసన పరులైనప్పటికి ఏ దురలవాట్లులేని బుద్ధిమంతులైన పిల్లలు చాలా మంది ఉంటారు. అయినా తమకున్న వ్యసనాలు పిల్లలకు కూడా ఉంటాయనుకుంటుంటారు. తములాగే తమ పిల్లలు కూడా అలాగే అనుకుంటారు. మహాభారతంలో ఇందుకు సంబంధించిన ఒక ఘటన ఉంది. ఒకసారి శ్రీకృష్ణుడు లోకంలో ఎంతమంది మంచి వారు ఎంతమంది చెడ్డవారు ఉన్నారో చూసిరమ్మని ధర్మరాజుని, ధుర్యోధనుడిని పంపుతాడు. వారు అలానే వెళ్ళి కొంత కాలం తరువాత తిరిగివస్తారు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజు వంక చూస్తు లోకంలో ఎంతమంది మంచివారు ఎంతమంది చెడ్డవారు కనిపించారు నీకు అని అడుగుతాడు. అప్పుడు ధర్మరాజు శ్రీకృష్ణుడితో వాసుదేవా ఎంత తిరిగినా ఎంత వెతికినా నాకు ఒక్క చెడ్డవారు కనబడలేదు. లోకంలో ఉన్న వారందరు నాకు మంచివారిలానే కనబడ్డారు అంటాడు. ధుర్యోధనుడిని అడిగితే నేను వెళ్ళిన ప్రతిచోటా నాకు చెడ్డవారే తారసపడ్డారు లోకమంతా చెడ్డవారితోనే నిండిపోయి ఉన్నది అని అంటారు. పచ్చకామెర్లు వ్యాధి సోకిన వారికిలోకమంతా పచ్చగానే కనబడుతుంది. మంచివారికి అందరూ మంచివాళ్లలాగను చెడ్డవారికి అందరు చెడ్డవారిలాగాను అలాగే తాగుబోతుల కళ్లకి అందరు తాగుబోతుల్లాగాను అందరు తతూలుతు నడుస్తున్నట్టుగానే కనబడతారు.

మద్యపానం, ధూమపానం అలవాట్లున్న కొందరు తండ్రులు తమ పిల్లలకు కూడా అలవాట్లు ఉన్నాయనుకుంటారు. వారిని అనుమానిస్తుంటారు. వారి మీద నిఘా పెడతారు. వారు బయట నుంచి

**- మిథునం.**

ఆధ్యాత్మికం

# సైక్లింగ్ ఎంతో మంచిది

**అందంగా, ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండాలని ఎవరికుండదు చెప్పండి? అయితే ఇలా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడూ ముఖ్యమే! ఈ విషయానికొస్తే.. సైక్లింగ్ చక్కటి వ్యాయామం అంటున్నారు నిపుణులు.**

రోజూ సైకిల్ తొక్కడం ద్వారా అన్ని శరీర భాగాలకు వ్యాయామం అంది త్వరగా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యపరంగా మరెన్నో ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం' సందర్భంగా సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

- సైక్లింగ్ ద్వారా హృదయ సంబంధిత కండరాలకు చక్కటి వ్యాయామం అందుతుంది. వేగంగా సైకిల్ తొక్కేటప్పుడు కాళ్లకు అవసరమయ్యే శక్తిని అందించడానికి గుండె మరింత వేగంగా సైకిల్ తొక్కేటప్పుడు కాళ్లకు అవసరమయ్యే శక్తిని అందించడానికి గుండె మరింత వేగంగా కొట్టుకుంటుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో క్యాలరీలు ఖర్చవుతాయి. రోజూ 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం వల్ల దాదాపు 75 నుంచి 670 అదనపు క్యాలరీలు ఖర్చవుతాయట. సైకిల్ తొక్కడం వల్ల శరీర భాగాలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. అలాగే రక్తంలో ఉండే కొవ్వు శాతాన్ని తగ్గించేందుకు కూడా ఇది సహకరిస్తుంది. ఫలితంగా రక్తపోటు అదుపులో ఉంటుంది.
- రెగ్యులర్‌గా సైకిల్ తొక్కే వారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని పలు అధ్యయనాల్లో రుజువైంది.



- సైకిల్ తొక్కేటప్పుడు శరీరంలోని ప్రధాన కండరాలన్నీ కలిసి పని చేస్తాయి కాబట్టి కుండరాల సామర్థ్యాన్ని పెంచడానికి ఇదొక చక్కని వ్యాయామంగా ఉపకరిస్తుంది.
- రోజూ సైకిల్ తొక్కడం వల్ల కీళ్ల కదలికల్లో ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. అందుకే ఆస్టియోపొరోసిస్, కీళ్ల సంబంధిత సమస్యలతో బాధపడే వారిని సైకిల్ తక్కమని వైద్యులు సూచిస్తారు.
- ఒత్తిడి స్థాయిలు తగ్గడం, ఎముకలు మరింత బలంగా మారడం, శరీరంలోని కొవ్వు స్థాయులు తగ్గడం, డిప్రెషన్ వంటి మానసిక సమస్యల నుంచి బయటపడడం. ఈ ప్రయోజనాలన్నీ చేకూరాలంటే రోజూ అరగంట సైకిల్ తొక్కాల్సిందే! ❑

# యుఎస్‌పై జింబాబ్వే చరిత్రాత్మక విజయం



## 304 పరుగుల తేడాతో యుఎస్ ఓటమి

**హరారే:** ఐసిసి క్రికెట్‌ప్రపంచకప్ క్వాలిఫయర్స్ 2023లో జింబాబ్వే భారీ విజయం నమోదు చేసింది. హరారే వేదికగా సోమవారం మ్యాచ్‌లో యుఎస్‌ఎను ఏకంగా 304 పరుగుల తేడాతో మట్టికరిపించింది. తద్వారా వన్డేల్లో అత్యధిక తేడాతో ప్రత్యర్థిని ఓడించిన జట్టుగా టీమిండియా తర్వాతస్థానంలో నిలిచింది. సొంతగడ్డపై వన్డే వరల్డ్ కప్ 2023 క్వాలిఫయర్స్‌లో ఇప్పటికే సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించిన జింబాబ్వే యుఎస్‌ఎతో నామమాత్రపు మ్యాచ్‌తో తలపడింది. టాస్‌గెలిచిన యుఎస్ ఆహ్వానంమేరకు తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లనష్టానికి ఏకంగా 408 పరుగులు స్కోరు చేసింది. వన్డేల్లో అత్యధిక స్కోరునమోదుచేసి చరిత్ర సృష్టించింది. కెప్టెన్ సీన్ విలియమ్స్ 101 బంతుల్లో ఏకంగా 21 ఫోర్లు, ఐదు సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించాడు. 174 పరుగులు సాధించాడు. ఓపెనర్ గుంబీ 78 పరుగులుచేస్తే సికందర్‌రజా 48, రియాన్‌బర్ల్ 47 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన యుఎస్‌ఎ 104 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బౌలర్ల సమిష్టిప్రదర్శన కారణంగా 25.1 ఓవర్లకే చాపచుట్టేసింది. ఈ మ్యాచ్‌లోయుఎస్‌ఎ బ్యాటర్లనమోదుచేసిన స్కోర్లు అత్యంత తక్కువగా ఉన్నాయి. బ్యాటర్లు సమిష్టిగా విఫలం కావడం, టాపార్డర్ దారుణ వైఫల్యంతోయుఎస్‌ఎకు 304 పరుగుల భారీ తేడాతో ఓటమి తప్పలేదు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన జింబాబ్వే సారథి సీన్ విలియమ్స్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2023లో తిరువనంతపురంలో శ్రీలంకపై భారత్ 317 పరుగులు తేడాతో గెలిస్తే 2023 హరారేలో యుఎస్‌ఎపై జింబాబ్వే 304 పరుగులుతో గెలిచింది. అబెర్డీన్‌లో 2008లో ఐర్లాండ్‌పై న్యూజిలాండ్ 290 పరుగులు, 2015లో పెర్త్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఆస్ట్రేలియా 275 పరుగులుచేసింది. ఇక అలాగే 2010లో బెనోనిలో జింబాబ్వేమీద సౌతాఫ్రికా 272 పరుగుల తేడాతో విజయం సాధించాయి.



## ఆసీస్ మహిళలదే యాషెస్ ఛాంపియన్‌షిప్!

**నాటింగ్‌హామ్:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను బ్రేక్‌చేసి ఆస్ట్రేలియా పురుషులజట్టు బోణీచేస్తే మహిళా జట్టుకూడా అసాధారణ ఆటతో ఏకంగా ఛాంపియన్‌గా నిలిచారు. ఇంగ్లండ్ మహిళల జట్టుతో సోమవారం ముగిసిన ఏకైక యాషెస్ టెస్ట్‌మ్యాచ్‌లో 89 పరుగులతో ఆసీస్ మహిళల టీమ్ గెలుపొందింది. 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మహిళల టీమ్ 178 రుగులకే కుప్పకూలింది. ఆసీస్ బౌలర్ ఆష్లే గార్డెనర్ (8/66) ఎనిమిది వికెట్లతో ఇంగ్లండ్ పతనం శాసించింది. కిమ్‌గార్త్, తమిళా మెక్‌గ్రాత్ తలో వికెట్‌తీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో డేనియల్ వాట్ 88 బంతుల్లో ఐదుఫోర్లతో 54 అర్ధసెంచరీతో రాణిస్తే మిగిలిన బ్యాటర్లు ఘోరంగా విఫలం అయ్యారు. ముందు బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 124.2 ఓవర్లలో 473 పరుగులు చేసింది. అన్నబెల్ నెదర్లాండ్ 184 బంతుల్లో 16 ఫోర్లుసిక్స్‌తో 137పరుగులుచేసి సెంచరీ బాదేసింది. రెల్లిస్‌పెర్రీ 153 బంతుల్లో 15ఫోర్లతో 99 పరుగులుచేసి శతకం చేజార్చుకుంది. తహిలా మెక్‌గ్రాత్ 83బంతుల్లో 8 ఫోర్లతో 61 పరుగులతో అర్ధసెంచరీతో మెరిపించింది. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లిస్టోన్ ఐదు వికెట్లు తీయగా లారెన్‌బెల్ లారెన్ ఫిలర్‌రెండేసి వికెట్లు తీసారు. తర్వాత ఇంగ్లండ్ మహిళలు తొలి ఇన్నింగ్స్‌లో 121.2 ఓవర్లలో 46.3 పరుగులుచేసింది. టమ్మీ బీమౌంట్ 331 బంతుల్లో 27 ఫోర్లతో 208 డబుల్‌సెంచరీ బాదగా నాట్‌సివర్‌బ్రంట్ 111 బంతుల్లో 12 ఫోర్లతో 78 పరుగులుచేసింది. హీథర్‌నైట్ 91 బంతుల్లో 9 ఫోర్లతో 57 పరుగులు అర్ధసెంచరీలతో రాణించారు.

ఆసీస్ బైలర్లలో ఆష్లీ గార్టనర్ నాలుగు వికెట్లు తీస్తే తహిలా మెక్‌గ్రాత్‌మూడు వికెట్లు తీసింది. రెండో ఇన్నింగ్స్‌లోకి దిగిన ఆసీస్ 257 పరుగులకు కుప్పకూలింది. బెత్‌మూనీ 1689 బంతుల్లో 10 ఫోర్లు 85 పరుగులుచేసింది. ఆలీసా హీలీ 62 బంతుల్లో ఆరుఫోర్లతో 50 పరుగులుచేసి రాణించారు. ఈమ్యాచ్‌లో ఆష్లే గార్టనర్ పదివికెట్ల రికార్డు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన ఆమె రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్లుతీసి మొత్తం 12 వికెట్లతో మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అందుకుంది.

## ముంబయిజట్టులో ఎంట్రీకి రవి బిష్ణోయ్ పైరవీలు!



**ముంబయి:** టీమిండియా లెగ్‌స్పిన్నర్ రవిబిష్ణోయ్ కీలకనిర్ణయం తీసుకున్నాడు. ఐపిఎల్‌లో తానుప్రాతినిధ్యం వహిస్తున్న లక్నోజట్టుకు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నాడు. ఎల్‌ఎస్‌జికి ఆడటం వల్ల తనకు గుర్తింపరాలేదని భారత జట్టులోకి వచ్చే ఆస్కారమే లేకపోయిందనే అసంతృప్తితో బిష్ణోయ్ ఉన్నట్లు తెలుస్తోంది. లక్నో జట్టుకు గుడ్‌బై చెప్పి ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలుచేస్తున్నాడు. ట్రేడింగ్ విండోద్వారా ముంబయి జట్టులోకి పోవాలని లేకుంటే వేలంలోకి రావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం ముంబయి మేనేజ్‌మెంట్‌కు కూడా చెప్పాడనిసమాచారం. ముంబయి ఇండియన్స్‌కూడా పియూష్ చావ్లా తప్పితే మరోమేటి స్పిననర్ లేక ఇబ్బందిపడుతోంది. రవిబిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకుంటే టీమ్ బౌలింగ్ బలపడుతుందని, ఆజట్టు భావిస్తోంది. ముంబయి ఇండియన్స్ కాకుంటే ఆర్సీబీ జట్టు లోకి వెళ్లాలనికూడా రవిబిష్ణోయ్ అనుకుంటున్నాడు. దేశవాళీ జట్టులోమారేందుకు రవి నిర్ణయించుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడిం చారు. గత రంజీవరకూ రాజస్థాన్‌కు ఆడిన రవిబిష్ణోయ్ ఇక గుజరాత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాజస్థాన్ తరపున వీలైనన్ని అవకాశాలు రాకపోవడం బెంచ్‌కే పరిమితం అవుతుండటంతో బిష్ణోయ్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఏ రింకూ బచ్చానహీ బాప్‌హై ఫ్యాన్స్‌కు షారూక్ దిమ్మతిరిగే రిప్లై

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 16వ సీజన్‌వరకూ రింకూసింగ్ పేరు అంటే ఎవ్వరికీ తెలియదు. ఈ సారిఐపిఎల్‌లో ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో ఆతడిపేరు ప్రపంచంలో మారుమోగింది. గుజరాత్ టైటాన్స్‌పై మ్యాచ్ చివరి ఓవర్‌లో వరుసగా ఐదు సిక్సర్లు బాది జట్టును గెలిపించడమే కాకుండా కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టులో స్టార్ ఆటగాడిగా మారిపోయాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ రింకూసింగ్ అసాధారణ ఇన్నింగ్స్‌ను చూసి దిగ్గజ క్రికెటర్లుసైతం ఫిదా అయ్యారు. ఇదేజోరు కొనసాగిస్తే ఆతడిని త్వరలో టీమిండియాకు ఎంపికచేయడం ఖాయమని పలువురు మాజీలు విశ్లేషించారు. భాలివుడ్ స్టార్ హీరో కెకెఆర్ సహాయజమాని షారూక్‌ఖాన్ కూడా రింకూసింగ్‌నుప్రశంసించాడు.

## ఎస్కేవై, అర్ష్‌దీప్‌లను ఎందుకు ఎంపికచేయరు?

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత టీమిండియాకు సుమారు నెలరోజులు విరామం లభించింది. ఇపుడు విండీస్ పర్యటనతో మళ్లీక్రీజులోకి వస్తోంది. వెస్టిండీస్‌తో భారత రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లూడుతున్నది. టెస్టులువన్డేలకు సెలక్షన్‌కమిటీ జట్లను ప్రకటించింది. నిలకడగా రాణించలేకపోతున్న చతేశ్వర్‌పై వేటువేసిన సెలక్టర్లు యువ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, యశస్వీజైస్వాల్‌లకు జట్టులో చోటు కల్పించారు. 30 ఏళ్ల ముకేష్‌కుమార్‌ను వన్డేలు టెస్టులకు ఎంపికచేసారు. అయితే జట్టు ఎంపిక చేసిన తీరుపై సెలక్షన్ కమిటీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో అరంగేట్రం చేసి డబ్ల్యుటిసి ఫైనల్‌కు స్టాండ్‌బైగా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌ను సెలెక్టర్లు ఎంపికచేయలేదు. యువపేసర్ అర్ష్‌దీప్‌సింగ్‌ను కూడా వన్డేజట్టులోకి తీసుకోలేదు. సూర్యకుమార్‌ను టెస్టులకు అడపాదడపా మాత్రమే ఎంపికచేస్తున్నారని, ఇదే విధానం అంటూ ఆకాశ్‌చోప్రా మండిపడ్డాడు. ఒకసారి ఎంపికచేస్తారు. మరోసారి తప్పిస్తారు. ఆతడు టెస్టుజట్టుపరిశీలనలో ఉన్నాడా లేదా అర్ష్‌దీప్‌ను వన్డేలకు ఎందుకు ఎంపికచేయలేదు. ఆతడు ఫిట్‌కాదా అని చోప్రా ప్రశ్నించాడు.

## క్యాండీక్రష్‌తో కెప్టెన్‌కూల్ బిజీ



**చెన్నై:** మిస్టర్‌కూల్ ధోనీకి ఖాళీసమయంలో గేమ్స్ ఆడటం అంటే ఎంతో ఇష్టం. తన ఇష్టాలన్నింటినీ జర్నీల్లోనే తీర్చుకుంటుంటాడు. దోని ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో ఎయిర్ హోస్టెస్ చాక్లెట్లు, స్వీట్స్ తీసుకుని ఆతడివద్దకు వెళ్లింది. అప్పటివరకూ ధోనీ తన ట్యాబ్‌లో క్యాండీ క్రష్ ఆడుకుంటూ ఉన్నాడు. ఎయిర్‌హోస్టెస్ రాకను గమనించి ట్యాబ్‌ను పక్కనపెట్టాడు. చాక్లెట్లు తీసుకోవాలని ఆమె కోరగా ధోనీ నవ్వి ఒకటి తీసుకు న్నాడు. దోనీ పక్కన ఆయన సతీమణి సాక్షికూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ విడియో నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. అయితే ఈసంఘటన తర్వాత క్యాండీక్రష్ గేమ్స్ డౌన్‌లోడ్స్ ఒక్కసారిగాపెరిగాయని వార్తలొచ్చాయి. విమానంలో ధోనీఎక్కడినుంచి ఎక్కడకు వెళుతున్నాడనే దానిపై స్పష్టతలేదు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 16 సీజన్‌లో మోకాలి గాయంతో బాధపడిన మాజీ సారధి కొన్నివారాలక్రితం ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రిలో సర్జరీచేయించుకున్నాడు. 2023లో సిఎస్కే ధోనీ కెప్టెన్సీలోనే ఐపిఎల్ ఛాంపియన్‌షిప్ గెలిచింది.

# వాణిజ్యం

## మార్కెట్లకు ఒకేసారి ఏడు ఐపిఒలు


**ముంబై, జూన్ 26:** ఈ నెల రెండవ అర్ధ భాగంలో మార్కెట్లోకి ఐపిఒలు వరుసగా క్యూ కట్టాయి. దీంతో ఇన్వెస్టర్లలో కూడా కోలాహలం నెలకొంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఏడు ఐపిఒలు ఈ వారం మార్కెట్లోకి వస్తున్నాయి. మొత్తం ఏడు ఐపిఒలలో మూడు మెయిన్ బోర్డ్ ఐపిఒలు ఉండగా, మరో నాలుగు ఎస్‌ఎంఇ కేటగిరీకి చెందిన కంపెనీలున్నాయి. 7 ఐపిఒలు మొత్తంగా మార్కెట్ల నుంచి రూ.1,600 కోట్లను సమీకరిస్తున్నాయి. ఇందులో ముందుగా డ్రోన్ తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ మార్కెట్ల నుంచి రూ.567 కోట్లను సమీకరిస్తోంది. ఇందుకోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.638-672గా నిర్ణయించింది. ఈ ఐపిఒ సోమవారం నుంచి సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఇక ఐటి సేవల సంస్థ సైయంట్ డిఎల్‌ఎం ఐపిఒ నేడు రిటైల్ ఇన్వెస్టర్లకు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానుంది. కంపెనీ ఈ ఐపిఒ ద్వారా రూ.592 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం



షేర్ల ఇష్యూ ధరను రూ.250-365గా నిర్ణయించింది. ఇదే క్రమంలో పికెహెచ్ వెంచర్స్ ఐపిఒ జూన్ 30న ప్రారంభం అవుతోంది. కంపెనీ దీని ప్రైస్ బ్యాంక్ ఇంకా ప్రకటించలేదు. అయితే కంపెనీ మాత్రం రూ.380 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. షేర్ల లిస్టింగ్ జులై 12న జరగనుంది. ఇదే క్రమంలో ఎస్‌ఎంఇ కేటగిరీ నుంచి మార్కెట్లోకి వస్తున్న నాలుగు ఐపిఒల వివరాలను పరిశీలిస్తే, ముందుగా కన్వేయర్ బెల్ట్ తయారీ సంస్థ పెంటగాన్ రబ్బర్ అడుగుపెడుతోంది. ఇది 100శాతం తాజా ఇష్యూ ద్వారా రూ.16.17 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ప్లాస్టిక్ బాటిల్ తయారీ మెషిన్స్ ఉత్పత్తిదారు గ్లోబల్ పెట్ ఇండస్ట్రీస్ కూడా ఎస్‌ఎంఇ కేటగిరీలో మార్కెట్లోకి వస్తోంది. జూన్ 29న తెరవబడే ఈ ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.13.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగాపెట్టుకుంది. దీని కోసం షేర్ ధరను రూ.49గా నిర్ణయించింది.

## డెన్మార్క్ బ్యాంకుతో ఇన్ఫోసిస్ డీల్

**ముంబై, జూన్ 26:** ఇండియన్ టాప్ ఐటి కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ గ్లోబల్ పరిస్థితులతో తనకేమీ సంబంధం లేదన్నట్లు కొత్త డీల్స్ కుదుర్చుకుంటూ ముందుకు సాగుతోంది. ఆదాయాల మందగమనం నడుస్తున్న వేళ ఇన్ఫోసిస్ 454 మిలియన్ డాలర్ల విలువైన మెగా డీల్ కుదుర్చుకుంది. డెన్మార్క్ దేశానికి చెందిన



డాన్స్‌కే బ్యాంకు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఈ డీల్ కుదుర్చుకోబడింది. ఇది 5యేళ్ల పాటు కొనసాగుతుందని కంపెనీ వెల్లడించింది. భవిష్యత్తులో ఈ డీల్ 900 మిలియన్ డాలర్లకు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అలాగే గడువు ముగిసిన తర్వాత మరో మూడేళ్ల కాలానికి డీల్ పొడిగించుకునే సౌలభ్యం ఉన్నట్లు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. గ్రేటర్ డిజిటల్, క్లౌడ్ అండ్ డేటా సామర్థ్యాలతో తమ కోర్ వ్యాపారాన్ని బలోపేతం చేసేందుకు ఇన్ఫోసిస్ డాన్స్‌కే బ్యాంకుతో సహకరిస్తుందని సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. యుకే ఎన్ఇఎస్‌టి నుంచి ఐటి దిగ్గజం టిసిఎస్ 1.1బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని సొంతం చేసుకున్న వారం రోజుల తర్వాత ఇన్ఫోసిస్ తాజా డీల్ వివరాలను వెల్లడించింది. పైగా డాన్స్‌కే డీల్‌ను గెలవడానికి ఇన్ఫోసిస్ యాక్సెంచర్‌పై విజయం సాధించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని డాన్స్‌కే బ్యాంకు ఐటి కేంద్రాన్ని కూడా కొనుగోలు చేస్తుంది. ఇందులో దాదాపు 1400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇన్ఫోసిస్‌తో సహకారం కస్టమర్ అనుభవం, ఆపరేషనల్ ఎక్సలెన్స్ పెంచుకునేందుకు సహాయపడుతుందని డాన్స్‌కే బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. సాంకేతిక పరివర్తనకు సహాయం చేయడానికి, సామర్థ్యాలను పెంచేందుకు దోహదపడుతుందని తెలిపింది. ఇన్ఫోసిస్ టోపాజ్ పేరుతో కంపెనీ ఇటీవల ప్రకటించిన ఏఐ ఫస్ట్ ఆఫర్ డాన్స్‌కే బ్యాంకు కార్యకలాపాలను, సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలుస్తోంది.

## మేకిన్ ఇండియాకు బోయింగ్ మద్దతు



**ముంబై, జూన్ 26:** ప్రధానినరేంద్ర మోడీ చేపట్టిన 'మేకిన్‌ఇండియా' కార్యక్రమానికి తమ కంపెనీ మద్దతు ఇస్తుందని బోయింగ్ సిఇఒ డేవిడ్ ఎల్ కల్హౌన్ పేర్కొన్నారు. భారత్‌లో వాణిజ్య వైమానిక రంగం విస్తరణలో కీలక పాత్ర పోషిస్తామని వెల్లడించారు. 'వేగంగా విస్తరిస్తున్న భారత వైమానిక వాణిజ్య మార్కెట్, వాయుసేన యుద్ధ సన్నద్ధత, ఆధునికీకరణలో కీలక పాత్ర పోషించడాన్ని బోయింగ్ గర్వకారణంగా భావిస్తోంది. భారత్‌లో 5వేల మంది నిపుణులతో బోయింగ్ బృందం సృజనాత్మకంగా పనిచేస్తూ, ప్రధాని మోడీ చేపట్టిన మేకిన్ ఇండియాకు మద్దతు ఇస్తోంది' అని సోమవారం బోయింగ్ వెల్లడించింది. భారత్‌లో బోయింగ్ పెట్టుబడులపై కల్హౌన్ స్పందించారు. అవి తమన కంపెనీకి భారత్‌తో ఉన్న భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు అమెరికా-ఇండియా ద్వైపాక్షిక సంబంధాలను సానుకూల దిశలో తీసుకెళుతున్నాయన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాలో పర్యటించిన సమయంలో బోయింగ్ సిఇఒ కల్హౌన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్‌తో 80యేళ్లుగా ఉన్న బంధం ప్రాధాన్యతపై చర్చించారు. గత వారం పారిస్ ఎయిర్ షో సందర్భంగా భారత్‌తో కొత్త సర్వీస్ కాంట్రాక్టులను బోయింగ్ ప్రకటించింది. దీంతోపాటు ఎయిర్‌ఇండియా నుంచి 290విమానాలను ఆర్డర్‌పొందినట్లు తెలిపింది.

## 30% పెరిగిన క్రెడిట్ కార్డు చెల్లింపులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకప్పుడు సంపన్న వర్గాలకే పరిమితమైన క్రెడిట్ కార్డులు, ఇప్పుడు అన్ని ఆదాయ వర్గాల వారికీ చేరాయి. ఒకప్పటితో పోలిస్తే వీటి వినియోగం గణనీయంగా పెరిగింది. దీంతో బకాయిలు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో ఈ మొత్తం కొత్త రికార్డును నెలకొల్పింది. బ్యాంకులకు వినియోగదారులు చేయాల్సిన చెల్లింపుల మొత్తం తొలిసారి రూ.2 లక్షల కోట్లు దాటింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఏకంగా 30 శాతం మేర వృద్ధి చెందింది. ఓ వైపు అన్ సెక్యూర్డ్ లోన్స్ (ఎలాంటి హామీ లేకుండా ఇచ్చే రుణాలు) పెరుగుతుండడంపై ఆర్‌బిఐ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు బకాయిలు ఈ స్థాయిలో పెరగడం విశేషం. అయితే బ్యాంకులు మాత్రం అదేమంత పెద్ద విషయం కాదని చెబుతున్నాయి. క్రెడిట్ కార్డు జారీ చేసేటప్పుడు వినియోగదారుడి క్రెడిట్ హిస్టరీతో పాటు, ఆ వ్యక్తి ఫైనాన్షియల్ హెల్త్‌ను చూసే



కార్డును జారీచేస్తామని బ్యాంకులు చెబుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డు వినియోగం పెరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువేనని నిపుణులు చెబుతున్నారు. దేశంలో కేవలం 5శాతం మంది దగ్గరే క్రెడిట్ కార్డులు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇక బ్యాంకులు ఇచ్చిన మొత్తం రుణాల్లో క్రెడిట్‌కార్డు రుణాల వాటా కేవలం 1.4శాతం మాత్రమేనని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. సింహభాగం హౌసింగ్ రుణాలు 14.1శాతం ఆక్రమించగా, 3.7 శాతం వాటాతో తర్వాతి స్థానంలో వాహన రుణాలు ఉన్నాయి. ఇక ఈ యేడాది ఏప్రిల్‌లో క్రెడిట్ కార్డులను ఉపయోగించి 1.3 లక్షల కోట్ల రూపాయల విలువైన చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.

## వొడాఫోన్ ఐడియా 5జి సేవలు!

**న్యూఢిల్లీ, జూన్ 26:** ఆర్థిక కష్టాల్లో ఉన్న టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా త్వరలో తన 5జి నెట్‌వర్క్ సేవలను ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రత్యర్థి కంపెనీలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ దేశ వ్యాప్తంగా 5జి సేవలను వేగంగా విస్తరించే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలు ప్రారంభించేందుకు ఒఇఎంతో కలిసి కొన్ని డివైజ్‌లలో పరీక్షలు పూర్తి చేసినట్లు తన వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా మాట్లాడిన వొడాఫోన్ ఐడియా చైర్మన్ రవీందర్ టక్కర్, 4జి కవరేజీ పెరగడంతో పాటు 5జి సేవలను తీసుకొస్తామన్నారు. అందుకు అవసరమైన పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నామని, ముఖ్యంగా కంపెనీకి చెందిన 17 ప్రధాన సర్కిళ్లలో నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే 5జి సేవలు అందించనున్నట్లు వెల్లడించారు.





యుకే ఆధారిత వొడాఫోన్, భారత్‌కు చెందిన ఆదిత్య బిర్లా గ్రూప్ జాయింట్ వెంచర్ అయిన వొడాఫోన్ ఐడియా నిధులు సేకరించేందుకు పెట్టుబడిదారులతో చర్చిస్తోంది. కాగా జియో, ఎయిర్‌టెల్ ఇప్పటికే 5జి సేవలను అందిస్తున్నాయి. డిసెంబర్ నాటికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండేలా కంపెనీలు లక్ష్యాన్ని నిర్దేశించాయి. వొడాఫోన్ మాత్రం నిధుల సేకరణ ఆలస్యం కారణంగా 5జిని లాంచ్‌చేయలేదు. ప్రస్తుతం కంపెనీ రూ.20వేల కోట్ల వరకు సమీకరించాలని భావిస్తోంది. ఈ యేడాది మార్చి నాటికి కంపెనీ మొత్తం అప్పులు రూ.2.09లక్షలు ఉండగా, కంపెనీ వద్ద నగదు నిల్వలు రూ.230కోట్లున్నాయి.

## రూ.10వేల కోట్లతో లులు గ్రూప్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** యుఎఇకి చెందిన రిటైల్ సంస్థ లులు గ్రూప్ భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఇటీవలే తమిళనాడులో తన షాపింగ్ మాల్ ప్రారంభించిన సంస్థ వచ్చే మూడేళ్లలో దేశంలో వివిధ ప్రాజెక్టుల నిమిత్తం రూ.10వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే లులు గ్రూప్ భారత్‌లో షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సహా వివిధ విభాగాల్లో రూ.20వేల కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. అదనంగా మరిన్ని పెట్టుబడులుపెట్టి దేశంలో 5వేల మందికి ఉపాధి కల్పించడం తమ లక్ష్యమని, ఇప్పటి వరకు వివిధ విభాగాల్లో 22 వేల ఉద్యోగాలు కల్పించినట్లు లులుగ్రూప్ చైర్మన్ ఎంఎయూసఫ్ అలీ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాబోయే ఐదేళ్లకు తెలంగాణలో రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు కట్టుబడి ఉంది. రానున్న రోజుల్లో నోయిడాలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్, తెలంగాణలో మరొకటి ఏర్పాటు చేసేందుకు మూడేళ్లలో రూ.10వేల కోట్లు పెట్టనున్నామని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన కొత్త లులు మాల్‌ను ఈ ఆగస్టులో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సెన్సెక్స్ నష్టాలు, నిఫ్టీ లాభాలు

**ముంబై, జూన్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలను చవిచూసిన సూచీలు సోమవారం ట్రేడింగ్‌లో ఒడుదుడుకులకు లోనై ఫ్లాట్‌గా ముగిసాయి. బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ వడ్డీరేట్లు పెంచడం, మున్ముందు వడ్డీ రేట్లు పెంచుతామంటూ అమెరికా ఫెడరల్ రిజర్వ్ సంకేతాలు ఇవ్వడానికి తోడు రష్యాలో చోటు చేసుకుంటున్న పరిణామాలపట్ల ఇన్వెస్టర్లు ఒకింత ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 9.37 పాయింట్ల నష్టంతో 62,970 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 25.70 పాయింట్లు లాభపడి 18,691.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.82.04గా ఉంది. మారుతి సుజుకి, టాటా మోటార్స్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.